5-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 156 పేజీలు: 10+4 వెల: 6.50

హైదరాబాద్

: fb.com/vaartha
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam



# ముంబయి తీరంలో.. జనసముద్రం

## టీమిండియాకు స్వాగతం పలకడానికి వెల్లువెత్తిన అభిమానులు

**ముంబయి,జూలై 4:** టి20 ప్రపంచకప్‌ను సాధించి భారత్‌కు చేరుకున్న టీమిండియాకు ముంబయి వాసులు ఘనస్వాగతం పలికారు. ఒవక్క అరేబియా సముద్రం మరోపక్క >>2

# భళా! టి 20 టీమ్

## వాంఖడేలో రోహిత్ సేనకు ఘన సత్కారం

### రూ. 125 కోట్ల నజరానా అందించిన బిసిసిఐ చీఫ్ రోజర్ బిన్నీ

**ముంబయి, జులై 4:** ప్రపంచకప్ విజేతగా భారత్‌కు చేరుకున్న టీమిండియాకు అడుగడుగునా భారత్ అభిమానులు నీరాజనం పలికారు. ముంబయిలో కిలోమీటరు మేర ప్రత్యేకంగా రూపొందించిన బస్సులో జైత్రయాత్ర కొనసాగింది. విక్టరీపేరేడ్‌గా నామకరణంచేసిన ఈపెరేడ్ ఆద్యంత ఇతర వాహనాలు కాదుకదా చిన్న సైకిలు కూడా దూరలేనంతగా క్రిక్కిరిసిన అభిమాన జనం ఈ యాత్రకు హాజరయి >>7



ముంబయిలో గురువారం విక్టరీ పెరేడ్‌లో టి 20 కప్పుతో రోహిత్ శర్మ

# సింగరేణిని ఆదుకోండి

## బొగ్గు గనులను వేలం నుంచి తొలగించి సింగరేణికి ఇవ్వండి

### హైదరాబాద్‌కు ఐటిఐఆర్‌ను పునరుద్ధరించాలి

### తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

### రక్షణ శాఖ భూముల్లో 2,450 ఎకరాలు కేటాయించండి

### విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను నెరవేర్చాలి

### ప్రధానమంత్రి నరేంద్రమోడీతో సిఎం రేవంత్ భేటీ



గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న సిఎం రేవంత్, డి సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై4:** సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని,ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ(ఎస్‌సిసీఎల్)లో తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 41శాతం వాటాలున్నట్లు ప్రధానమంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. గనులు,ఖనిజాభివృద్ధి నియంత్రణ చట్టంలోని(ఎంఎండీఆర్) సెక్షన్ 11ఎ/17 (ఎ)(2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి గనిని తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం,సత్తుపల్లి బ్లాక్ 3 గనులనూ సింగరేణికి కేటాయించాలని ప్రధానమంత్రి మోడీని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటాయింపు కీలకమైనందున, సింగరేణికే వాటిని కేటాయించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆయన నివాసంలో గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిశారు. బొగ్గు గనుల కేటాయింపు, ఐటిఐఆర్ పునరుద్ధరణ,రక్షణ భూముల కేటాయింపు,రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. ప్రధాన మంత్రి నివాసానికి మధ్యాహ్నం 12-30 గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి సుమారు గంటసేపు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాన మంత్రితో చర్చించారు. ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి భేటీలో డిప్యూటీ సిఎం మల్లుభట్టి విక్రమార్క >>2



## విస్తరణ, పిసిసిపై నిర్ణయం

# అధిష్ఠానానిదే

## చంద్రబాబుతో భేటీ విషయం అమిత్‌షాతో చెప్పా

### కెకెకు త్వరలో కీలక పదవి.. ఇవిఎంల ట్యాంపరింగ్‌కు అవకాశం ఉంది

### ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై4:** మంత్రివర్గ విస్తరణ,పీసీసీ నియామకంపై మరోసారి ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి,అధిష్టానం ఇంకా ఏమీ ఖరారు చేయలేదు. ఈ క్రమంలో ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నియామకంపై ఎఐసిసి అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. బాల్ ఎఐసిసి కోర్టులో ఉంది. ఎందుకు ఆలస్యం అవుతుందనేది ఎఐసిసి అధిష్ఠానం చెప్పాలన్నారు. కేబినెట్ విస్తరణ, నూతన పీసీసి నియామకం జరగాలని ఎఐసిసి అధ్యక్షున్ని కోరాం. ఎఐసిసి హైకమాండ్ పరిశీలనలో ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. మరోవైపు బిఆర్ఎస్,బిజెపిపై సిఎం విమర్శలు గుప్పించారు. సింగిల్ సీటు పార్లమెంట్‌లో లేదని, బిఆర్ఎస్‌ను టార్చ్‌లైట్ వేసుకొని కెసిఆర్ వెతుక్కోవాలని విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలు విసిగి చెంది ఇండియా కూటమికి ఎక్కువ సీట్లు కట్టబెట్టారని పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రితో ఈనెల 6న సమావేశమవుతున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు చెప్పానని, ఇద్దరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంపై చర్చించుకుంటున్నామని చెప్పామని, కేంద్రం సహకరించాలని చెప్పామని తెలిపారు. రాముడి గుడితో పాటు దేవుడి మాన్యాలు ఇలా ఎన్నో అంశాలు పరిష్కారం కావాల్సి ఉందన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య పరిష్కారం జరిగేటివి జరుగుతాయి. లేదంటే కేంద్రం ఎలాగు ఉందని, ఇంకా సమస్య ఉంటే చట్టం ఉందని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏపీలో అయిదేళ్లకోసారి... తెలంగాణలో పదేళ్లకోసారి అధికారం మారే ట్రెండ్ ఉందని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో 2029 వరకు కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంటుందని ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యబద్ధమైన పాలన అందుతోందని, గతంలో అధికారంలో ఉన్నవారు ఫ్యామిలీ పబ్లిసిటీ చేశారని, కానీ తాము అలా చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ నేత కేశవరావు సేవలను వినియోగించుకుంటామన్నారు. ఆయనకు కీలక పదవి ఇవ్వనున్నట్లు సమాచారం. ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుగా నియమించే అవకాశం ఉంది. కాగా, ఈవీఎంలను >>2



గురువారం రాంచిలో జార్ఖండ్ సిఎంగా ప్రమాణం చేస్తున్న హేమంత్ సోరెన్

## జార్ఖండ్ సిఎంగా మళ్లీ హేమంత్‌సోరెన్

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ రాధాకృష్ణన్

**రాంచి, జులై 4:** జార్ఖండ్ రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా హేమంత్‌సోరెన్ ప్రమాణస్వీకారం చేసారు. ఐదునెలలు ముఖ్యమంత్రిగా కొనసాగిన చంపైసోరెన్ ముందురోజు తన రాజీనామాను గవర్నర్‌కు అందచేయడంతో గవర్నర్ రాధాకృష్ణన్ హేమంత్ సోరెన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. దీనితో రాజ్‌భవన్‌లో >>2

## ఆరుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లోకి

### అర్ధరాత్రి చేరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై4:** బిఆర్ఎస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు గురువారం అర్ధరాత్రి కాంగ్రెస్‌లో చేరారు. వారిని పార్టీలోకి చేర్చుకునేందుకు ఢిల్లీ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్ధరాత్రి హైదరాబాద్‌కు చేరుకున్నారు. సిఎం వచ్చే సమాయానికి ఎమ్మెల్సీలు ఆయన నివాసానికి చేరుకున్నారు. సిఎంతో పాటు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో వారు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బవసరాజు సారయ్య, ఎగ్గె మల్లేశం, దండె విఠల్, బుగ్గారపు దయానంద్, భానుప్రసాద్‌రావు, ప్రభాకర్‌రావు తదితరులు ఉన్నారు. ప్రస్తుతం శాసన మండలిలో 40 ఎమ్మెల్సీ >>2

# రాధాకిషన్‌రావు మరో కేసులో అరెస్టు



### కొత్తమలుపు తిరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసు

### చంచల్‌గూడా జైల్లో ఉన్న మాజీ డిసిపిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

### మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లపైనా కేసు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై4:** తెలంగాణ సంచలనం సృష్టించిన ఫోన్‌ట్యాపింగ్ నిందితుడు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. చంచల్‌గూడా జైల్‌లో ఉన్న రాధాకృష్ణ రావును పిటీ వారెంట్‌పై పోలీసులు అదుపులోకి తీసుకుని నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఓ ల్యాండ్ వ్యవహారంలో వ్యాపారవేత్తను బెదిరించినందుకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో రాధాకిషన్‌రావుపై కేసు నమోదైంది. అంతేకాకుండా కంపెనీ వ్యవహారంలో రాధాకిషన్‌రావు జోక్యం చేసుకొని సెటిల్మెంట్ చేశారని ఆరోపణలు వచ్చాయి. రూ.150 కోట్ల కంపెనీని తక్కువ ధరకు మరొకరికి ఇప్పిచ్చారని రాధాకిషన్‌రావుపై ఫిర్యాదు నమోదైంది. దీంతో ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రాధాకిషన్‌రావుతో పాటు మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు సహా చంద్రశేఖర్,కృష్ణ, గోపాల్, రాజ్,రవి,బాలాజీలపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో పరారీలో ఉన్న నిందుతుల కోసం జూబ్లీహిల్స్ పోలీసులు లుక్‌అవుట్ నోటీస్ జారీ చేశారు. హైదరాబాద్‌కు చెందిన చెన్నుపాటి వేణుమాధవ్ 2011లో క్రియా హెల్త్ కేర్ సంస్థను ప్రారంబించారు. ఏపీలో పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఖమ్మంలో టెలీ మెడిసన్,జాతీయ రహదారి అత్యవసర వాహనాల సేవలు అందించే ఈసంస్థ దాదాపు రూ.250 కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టింది. ఈ సంస్థలో ఇద్దరు శాశ్వత డైరెక్టర్లు వేణు,బాలాజీ,నలుగురు తాత్కాలిక డైరెక్టర్లుగా గోపాల్,రాజ్,నవీన్,రవి ఉన్నారు. 2018లో నలుగురు తాత్కాలిక డైరెక్టర్లు కలిసి వేణు మాధవ్ పేరిట ఉన్న 60శాతం షేర్లను తక్కువ ధరకు విక్రయించాలని సంస్థను పూర్తిగా తామే నడిపించుకుంటామని ఒత్తిడి చేశారు. ఇదే సమయంలో గోల్‌షేఫ్ అబోడే ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సీఈవో చంద్రశేఖర్ పరిచయమవ్వగా,తాత్కాలిక డైరెక్టర్లు షేర్లు విక్రయించాలంటూ ఒత్తిడి తెస్తున్న విషయాన్ని వేణుమాధవ్ అతనితో >>2

# నకిలీ ఔషధాలు గుట్టలు గుట్టలు



### తయారీ ముఠాను అరెస్టు చేసిన పోలీసులు

**కొంపల్లి, జులై 4, ప్రభాతవార్త:** మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం ములుగు జిల్లా వెంటాపురం మండంలోని పరకలపల్లి గ్రామానికి చెందిన గిర్నేని గోపాల్ (42) గత కొన్నేండ్ల కిందట నగరానికి వచ్చి నిజాంపేట్‌లోని మధురానగర్ సాయిబాలాజీ హైట్స్‌లో ఉంటున్నాడు. వృత్తిరీత్యా 2001లో కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో హారిణి ఇండస్ట్రీస్ పేరుతో ప్లాస్టిక్ మోల్డింగ్ కంపెనీ స్థాపించాడు. కోవిడ్‌లో తీవ్రంగా నష్టం వాటిల్లింది. దీంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే మార్గాన్ని అన్వేషిస్తున్న తరుణంలో ఢిల్లీకి చెందిన నిహాల్ పరిచయమయ్యాడు. ఢిల్లీ నుండి గ్రాన్యులేటెడ్ ట్యాబ్లెట్, ప్యాకింగ్ మెటీరియల్స్, లేబుల్స్, అల్యూమినియం స్ట్రిప్ ఫాయిల్స్ తదితర వస్తువులను పంపిస్తానని తనకు ప్యాకింగ్ చేసి ఇవ్వాలని అందుకు పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించేందుకు ఆస్కారం ఉంటుందని సలహా ఇచ్చాడు. దీంతో గోపాల్‌తో పాటు జగద్గిరిగుట్టలో ఉంటున్న తన పరిచయస్తుడు ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లా అబ్బాజీపేట్ పుల్లేటికూర ప్రాంతానికి చెందిన బొక్కా రామకృష్ణ (40)ను బిజినెస్ పార్ట్‌నర్‌గా చేర్చుకొని దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఉన్న నిర్మానుష్యమైన గోదాంల సమీపంలో ఓ గదిని కిరాయికి తీసుకున్నాడు. అందులో ఢిల్లీ నుండి నిహాల్ పెద్దపెద్ద మల్టిలెవల్ బ్రాండనగల >>7

## టి. టిడిపి బలోపేతానికి

# చంద్రబాబు టానిక్!


### 7న ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు రాక

### తెలంగాణ నేతలకు ఎపిలో నామినేటెడ్ పోస్టులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై4:** టిడిపి అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 7న ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు రానున్నారు. ఉదయం 11 గంటలకు పార్టీ ముఖ్యనేతలతో కీలక సమావేశం ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. తెలంగాణలో తిరిగి టిడిపి బలోపేతానికి ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం. పార్టీ సభ్యత్వ నమోదు పునరుద్ధరణపైనా నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాజీనామా చేయడంతో తాత్కాలిక అధ్యక్షుడిగా బక్కని నర్సింహులును నియమించారు. మాజీ హోం మంత్రి దేవేందర్‌గౌడ్ మేనల్లుడైన అరవింద్‌కుమార్ గౌడ్ టిడిపి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఇలా పలువురు నేతలు ఇప్పటికీ టిడిపిలోనే కొనసాగుతున్నారు. వీళ్లంతా ఆదివారం రోజున జరిగే కీలక సమావేశానికి హాజరవుతారని సమాచారం. ఈ సమావేశంలో పార్టీకి నూతన అధ్యక్షుడిని ఎంపిక చేసే అంశంపై కీలకంగా చర్చిస్తారని సమాచారం. దీంతో పాటు జిల్లాల వారీగా ఇన్‌చార్జీలు ఎవరనే అంశంపైనా ప్రాథమికంగా చర్చించడంతో పాటు పార్టీ సభ్యత్వ నమోదుపైనా డిస్కస్ చేస్తారని టిడిపి వర్గాలు తెలిపాయి. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ అంశంపైనా చర్చ జరుగుతుందని చెబుతున్నారు. గతంలో >>7

## స్కూళ్లలో అత్యధికంగా వసూలు చేస్తున్న ఫీజులతో లబోదిబో

# చదువులపై ఫీజుల వాత



### సాధారణ స్కూళ్లలో యేడాదికి రూ. 30 వేల నుంచి లక్ష

### కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూళ్లలో రూ. 3 లక్షలు పైనే

### ఫీజు నియంత్రణ చట్టం తేవాలంటున్న తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైంది. విద్యార్థులు స్కూల్స్, కాలేజీలకి వెళుతున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్‌లో ఈ నెల 12 నుంచి పాఠశాలలు ప్రారంభమయ్యాయి. విద్యా సంస్థలు ప్రారంభం కాగానే .. విద్యా సంస్థల యాజమాన్యాలు మొదట అడిగేది ఫీజులు. ఫీజులు చెల్లిస్తేనే కాలేజీలు, స్కూల్స్‌కి రావాలంటున్నారు. కొన్ని ప్రైవేటు స్కూల్స్ అయితే ఈ ఏడాది ఫీజు చెల్లించకపోతే విద్యార్థులు బుక్స్, నోట్‌బుక్స్ కూడా ఇవ్వకుండా ఆపేస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్ ఫీజుల రూపంలో విపరీతంగా దోపిడీ చేస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ అసోసియేషన్లు మండిపడుతున్నాయి. పాఠశాల స్థాయిలోనే ఫీజులు లక్షల్లో వసూలు చేస్తున్నాయి. పాఠశాలల్లో సరిగా సౌకర్యాలు కల్పించకపోయినా ఫీజుల వసూలులో మాత్రం ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. పాఠశాల స్థాయిలో విద్యార్థి 10సంవత్సరాలపాటు ఉంటాడు. కాబట్టి స్కూల్ ఫీజులపై బాగా ఇబ్బందులు పడుతున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు. ఇంట్లో ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు ఉంటే వారి సంపాదనలో 90 శాతం పిల్లల ఫీజుకే చెల్లించాల్సి వస్తుంది. హైదరాబాద్‌లోని ప్రైవేటుపాఠశాలల్లో ఫీజులు దేశ రాజధాని ఢిల్లీలోని ప్రైవేటు స్కూల్స్ తరువాత హైదరాబాద్‌లోని ఫీజులు ఎక్కువగా ఉన్నాయని ఒక నివేదికలో బహిర్గతం అయింది. అంత భారీగా రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు ఉన్నాయి. సాధారణ పాఠశాలల్లో రూ. 30వేల నుంచి రూ. లక్ష వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇవి కాకుండా పుస్తకాలు కొనడానికి, నోట్‌బుక్స్‌కి, యూనిఫామ్స్‌కి, అలాగే షూస్ తదితర వాటికి అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. పాఠ్యపుస్తకాల దగ్గర నుంచి షూస్ వరకు వేరే >>2



గురువారం న్యూఢిల్లీలో మేస్త్రీలతో కలిసి తాపీ పని చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# చదువులపై ఫీజుల వాత

>> దగ్గర కొంటామని చెప్పినప్పటికీ స్కూల్ యాజమాన్యాలు ఒప్పుకోవు.. తమ దగ్గరే కొనాలని షరతు విధిస్తాయి. బయటి తక్కువ ధరలకు దొరుకుతున్నప్పటికీ యాజమాన్యాలు చెప్పిన రేటుకే ఆయా స్కూల్స్‌లోనే కొనాల్సిన పరిస్థితులను కల్పిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజులు ఇలా ఉంటే.. ఇక కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూల్స్‌లో ఫీజులు మరీ దారుణంగా ఉంటున్నాయి. వాటిలో 1వ తరగతి నుంచే లక్షల్లో ఫీజులను వసూలు చేస్తారు. ఇక 5వ తరగత నుంచే ఐఐటీ ఫౌండేషన్, నీట్ ఫౌండేషన్ అంటూ వాటికి అదనంగా ఫీజులను వసూలు చేస్తున్నారు. సాధారణ స్కూల్స్‌లో ఏడాదికి రూ. లక్ష నుంచి రూ. 1.30 లక్షల వరకు ఖర్చు అవుతుంటే.. కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూల్స్‌లో రూ. 2 లక్షల నుంచి 3.5 లక్షల వరకు ఖర్చు అవుతోంది. రాష్ట్రంలోని పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఫీజులు చెల్లించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో.. 2017లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఫీజులను నియమంత్రించడం కోసం కమిటీని నియమించింది. రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం కోసం ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని 2017లో నియమించింది. కమిటీ తన నివేదికను రెండు సంవత్సరాల తరువాత అంటే 2019 తన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అయితే కమిటీ ప్రతిపాదనలు ప్రైవేటు స్కూల్స్ యాజామాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్స్, విద్యార్థి సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. స్కూల్ యాజమాన్యాలు 15 శాతం కంటే ఎక్కువగా ఫీజును పెంచాలనుకుంటేనే ప్రభుత్వం నియమించిన జిల్లా పీజుల నియంత్రణ కమిటీ అనుమతులు తీసుకోవాలని సూచించింది. అంటే 15 శాతం లోపు ఫీజులను పెంచుకోవాలనుకుంటే యాజమాన్యాలు తమ ఇష్టం ప్రకారం పెంచుకోవచ్చనేది ప్రతిపాదనగా ఉంది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో కమిటీ నివేదికను సమర్పించడానికి కాలపరిమితిని రెండు, మూడుసార్లు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండు మూడు సార్లు కాలపరిమితి పెంచిన తరువాత కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని ప్రతిపాదనలపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో తిరుపతి రావు కమిటీ ఏర్పాటు అయిన దగ్గర నుంచి కూడా ప్రైవేటు స్కూల్స్ ప్రతిఏడాది కనీసం 10శాతంకు తగ్గకుండా ఫీజులను పెంచుతూనేఉన్నారు. గతఏడాది 2023-24లోనూ.. ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో కూడా ఫీజులను ఇప్పటికే పెంచేశారు. పెంచిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూ స్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్ఎంఎస్‌లను పంపిస్తున్నాయి. ఫీజులను ప్రైవేటు స్కూల్స్ తమ ఇష్టానుసారం వసూలు చేస్తున్నప్పటికీ వాటిలో కల్పిస్తున్న సౌకర్యాలు మాత్రం అరకొరగానే ఉంటున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సరైన మార్గదర్శకాలను జారీ చేసి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సంవత్సరాలు, సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం ఫీజు నియంత్రణ కోసం చట్టం తీసుకురాకుండా పేదలపై భారం మోపుతోందని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. కనీసం ఇప్పుడు మారిన కాంగ్రెస్ ప్రభుత్వం అయిన ఫీజు నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలని కోరుతున్నాయి.

# ముంబయి తీరంలో జనసముద్రం

>> జనసముద్రంగా ఆ కిలోమీటరు పొడవున రోడ్డు నడిచింది. ఒక్క ఇంచ్ కూడా వాహనాలు ముందుకు కదలలేనంతగా జాంపాక్డ్ అయిపోయింది. బార్బొడోస్‌నుంచి ఎయిర్ఇండియా ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకున్న రోహిత్‌సేన అక్కడినుంచి ప్రధానినివాసానికివెళ్లి కప్పుతో ఆయన్ను కలిసింది. ప్రధానిమోడీ మొత్తం టీమ్ సభ్యులందరినీ పేరుపేరునా పలకరించి కరచాలనంచేసి అందరినీ అభినందించారు. ప్రధానిమోడీతో అల్పాహారం పూర్తిచేసుకున్న టీమిండియా తిరిగి ముంబయికి ప్రత్యేక విమానంలో చేరుకుంది. విస్తారా ప్రత్యేక విమానం ముంబయి ఛత్రపతిశివాజీ ఎయిర్‌పోర్టుకు కొద్ది ఆలశ్యంగా చేరుకుంది. ఎయిర్‌పోర్టులోనే విమానం ల్యాండ్ అయిన వెంటనే టీమిండియాకు వాటర్‌క్యానన్‌తో గౌరవ వందనం జరిగింది. మరోపక్క పైనుంచి ఒకమోస్తరు వర్షం కూడా పడుతున్నది. అయినా కూడా ఎయిర్‌పోర్టులో టీమ్‌భారత్‌కు స్వాగతం పలికేందుకు వేలాదిగా అభిమానులు ఎయిర్‌పోర్టువద్దకు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టువద్ద సిద్ధంచేసిన ప్రత్యేక బస్సులో కిలోమీటరు పొడవునా జరిగిన ర్యాలీలో ఓపెన్‌టాప్ బస్సులో ప్రపంచకప్పుతో అభిమానులందరికీ అభివాదంచేస్తూ రోహిత్‌సేన వాంఖడే స్టేడియంకు వెళ్లింది. కేవలం టీమిండియా విక్టరీపేరేడ్‌కోసమే ప్రత్యేక బస్సును తయారుచేసారు. బస్సు చుట్టూ టి20 ప్రపంచకప్‌తో ఉన్న భారత్‌టీమ్ స్టిక్కర్లతో నింపివేసారు. అదే బస్సు పైభాగంలో టీమిండియా సభ్యులు మొత్తం కప్పుతో నిలుచుని ఉండేవిధంగా ఏర్పాట్లుచేసారు. ఓపక్క వర్షం కురుస్తున్నా కూడా అభిమానులు క్రికెట్‌టీమ్‌ను చూసేందుకు ఎగబడి మరీ వచ్చారు. మెరైన్‌డ్రైవ్ నుంచి వాంఖడే స్టేడియం వరకూ కిలోమీటరు పొడవునా రోడ్డుమొత్తం జనంతో నిండిపోయింది. రోడ్డుపై ఉన్న కార్లు ఒక్క అంగుళం కూడా ముందుకు కదిలేపరిస్థితి లేకుండా అభిమానులతో నిండిపోయింది. నారిమన్ పాయింట్‌నుంచి చర్చిగేట్ వరకూ మొత్తం ఈ రోడ్డు అభిమానులతోనే నిండిపోయింది ఇక వాంఖడే స్టేడియం మొత్తం టీమిండియా బృందానికి పెద్ద పెట్టున నినాదాలతో స్వాగతం పలికింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:04/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NB 676625
2nd Prize Rs.1000000/- 699651
3rd Prize Rs.7000/- 50619
4th Prize Rs.3500/-
02365 03981 06267 07217 11085
17674 37503 48818 49917 79068
5th Prize Rs.200/-
0454 1883 3860 4004 4896
5418 6487 7073 7909 8510
6th Prize Rs.100/-
0466 0608 1205 1686 2578
4123 5204 8843 9639 9881
7th Prize Rs.50/-
061 192 281 304 499
582 632 735 880 928
8st Prize Rs.100000/- 676625
9st Prize Rs. 50000/- 76625
10st Prize Rs. 30000/- 6625
11st Prize Rs. 1000/- 625
12st Prize Rs. 100/- 25
13st Prize Rs. 10/- 5

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SC 869765
2nd Prize Rs.1000000/- 229504
3rd Prize Rs.7000/- 41102
4th Prize Rs.3500/-
04472 11576 13085 21124 39692
41527 44485 60844 77521 80262
5th Prize Rs.200/-
2888 3620 4847 4899 5166
5979 7304 8385 8816 9113
6th Prize Rs.100/-
0741 0755 3432 4197 4298
4787 5152 5472 7536 8183
7th Prize Rs.50/-
069 199 297 326 408
580 627 736 873 937
8st Prize Rs.100000/- 869765
9st Prize Rs. 50000/- 69765
10st Prize Rs. 30000/- 9765
11st Prize Rs. 1000/- 765
12st Prize Rs. 100/- 65
13st Prize Rs. 10/- 5

DrawDate on:04/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- LE 189343
2nd Prize Rs.1000000/- 857922
3rd Prize Rs.7000/- 72033
4th Prize Rs.3500/-
00704 11811 30468 32667 36145
50405 58576 60451 66260 75231
5th Prize Rs.200/-
0041 0325 0695 1602 2571
2879 6635 9040 9151 9192
6th Prize Rs.100/-
0113 1172 1823 4211 4694
4933 5014 7360 9210 9218
7th Prize Rs.50/-
001 140 224 364 494
596 662 724 825 901
8st Prize Rs.100000/- 189343
9st Prize Rs. 50000/- 89343
10st Prize Rs. 30000/- 9343
11st Prize Rs. 1000/- 343
12st Prize Rs. 100/- 43
13st Prize Rs. 10/- 3

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- RD 458525
2nd Prize Rs.1000000/- 739793
3rd Prize Rs.7000/- 10103
4th Prize Rs.3500/-
08507 28421 31151 48166 51078
74987 78002 82009 94732 97678
5th Prize Rs.200/-
0235 1756 3486 5931 6440
6556 8423 8566 8693 9555
6th Prize Rs.100/-
0088 0766 2771 2912 3272
4671 4722 5161 6221 9250
7th Prize Rs.50/-
014 173 282 330 451
508 600 788 822 948
8st Prize Rs.100000/- 458525
9st Prize Rs. 50000/- 58525
10st Prize Rs. 30000/- 8525
11st Prize Rs. 1000/- 525
12st Prize Rs. 100/- 25
13st Prize Rs. 10/- 5

DrawDate on:04/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- EB 157693
2nd Prize Rs.1000000/- 816804
3rd Prize Rs.7000/- 53337
4th Prize Rs.3500/-
02991 06161 13509 18348 41778
51640 51877 52648 55330 78560
5th Prize Rs.200/-
1280 1371 3162 3326 4190
5906 6213 6219 7425 8592
6th Prize Rs.100/-
2465 3443 3459 4246 4363
4727 6736 8896 9365 9813
7th Prize Rs.50/-
044 169 299 372 430
527 680 772 882 951
8st Prize Rs.100000/- 157693
9st Prize Rs. 50000/- 57693
10st Prize Rs. 30000/- 7693
11st Prize Rs. 1000/- 693
12st Prize Rs. 100/- 93
13st Prize Rs. 10/- 3

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- JL 560834
2nd Prize Rs.1000000/- 359555
3rd Prize Rs.7000/- 59354
4th Prize Rs.3500/-
08804 50714 53144 68502 70906
73953 80035 81356 85723 98434
5th Prize Rs.200/-
0747 2353 4105 4366 4466
4559 4855 6030 7415 8094
6th Prize Rs.100/-
0067 0851 3794 3905 6301
7521 7529 7728 8484 9741
7th Prize Rs.50/-
011 154 242 396 454
571 611 748 828 965
8st Prize Rs.100000/- 560834
9st Prize Rs. 50000/- 60834
10st Prize Rs. 30000/- 0834
11st Prize Rs. 1000/- 834
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:04/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 813721
2nd Prize Rs.7000/- 15050
3rd Prize Rs.3500/-
19479 31072 32221 58768 60695
63204 67514 93842 94632 98020
4th Prize Rs.200/-
1121 1856 4070 4927 7975
7978 8040 8555 8842 9911
5th Prize Rs.100/-
0509 0799 0848 1016 2025
3739 4645 5226 8351 9568
6th Prize Rs.50/-
058 105 295 356 478
586 619 733 817 961

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 147625
2nd Prize Rs.7000/- 48601
3rd Prize Rs.3500/-
01227 03095 15413 15782 16645
20625 64260 82571 96449 98321
4th Prize Rs.200/-
0733 2319 3234 3331 3516
6183 7277 8693 9381 9524
5th Prize Rs.100/-
1520 2721 3992 4096 6238
6791 7034 7661 8199 9554
6th Prize Rs.50/-
050 139 297 377 444
544 653 778 887 908

DrawDate on:04/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 737646
2nd Prize Rs.7000/- 26137
3rd Prize Rs.3500/-
28156 29915 48874 50118 52095
65728 77518 82691 97679 98237
4th Prize Rs.200/-
0052 1445 1740 3106 5551
5723 6911 7123 7437 9384
5th Prize Rs.100/-
2287 2696 3586 3651 5636
5938 6003 6401 7812 9233
6th Prize Rs.50/-
058 198 257 307 485
596 685 711 850 979

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 185359
2nd Prize Rs.7000/- 68737
3rd Prize Rs.3500/-
16193 26036 44104 54425 59218
59864 62299 76530 80024 87555
4th Prize Rs.200/-
1273 2133 4053 4925 6987
7182 7509 7811 8410 8963
5th Prize Rs.100/-
1363 1888 2122 3280 4196
5746 6437 8669 9768 9906
6th Prize Rs.50/-
060 139 209 355 426
570 635 780 823 930

DrawDate on:04/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 436887
2nd Prize Rs.7000/- 82610
3rd Prize Rs.3500/-
14327 14849 25418 25755 36319
47781 58521 69564 71974 93243
4th Prize Rs.200/-
2520 2600 3539 5117 5168
6367 7325 7338 7757 9156
5th Prize Rs.100/-
0433 1647 2802 2901 3124
3308 6326 7331 8159 8932
6th Prize Rs.50/-
007 183 257 324 438
549 638 793 877 948

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 135193
2nd Prize Rs.7000/- 46733
3rd Prize Rs.3500/-
13182 24208 35806 46319 57951
68374 79131 79325 81252 92462
4th Prize Rs.200/-
0434 0737 1067 1885 3398
4823 6601 7637 8095 9574
5th Prize Rs.100/-
0004 0669 1102 1486 1755
2294 5485 8639 9194 9876
6th Prize Rs.50/-
051 129 297 385 426
568 688 706 890 973

# సిఎంగా మళ్లీ హేమంత్‌సోరెన్

>> గురువారం సాయంత్రం ఐదుగంటలకు హేమంత్‌సోరెన్‌చేత గవర్నర్‌ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారంచేసిన వెంటనే తన తండ్రి జార్కండ్‌ముక్తిమోర్చా వ్యవస్థాపకులు మాజీ సీఎం శిబుసోరెన్‌వద్దకు వెళ్లి ఆశీస్సులు అందుకుని భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు బాబా ఆశీస్సులు అందుకున్నట్లు ప్రకటించారు. ఐదునెలల క్రితమే హేమంత్‌సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్టుచేస్తారని తెలియగానే ముందుగా రాజీనామాచేసారు. జార్ఖండ్‌లోని సంకీర్ణ కూటమి నేతల అభిప్రాయాలతో జెఎంఎం కీలకనేత చంపైసోరెన్‌ను శాసనసభా పక్ష నేతగా ఎంపికచేయడం ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేయడంజరిగాయి. ఆతర్వాత ఏర్పడిన రాజకీయ పరిణామాల్లో గండీ శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో సోరెన్ సతీమణి కల్పనాసోరెన్ విజయం సాధించారు. ఒకదశలో కల్పనాసోరెన్ జార్ఖండ్‌ముఖ్యమంత్రి అవుతారని ప్రచారం జోరుగా సాగింది. ఈలోపు ఈడీదాఖలుచేసిన భూకుంభకోణంకేసులో మనీలాండరింగ్ జరిగిందనే అభియోగాల్లో హేమంత్ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు ఎక్కడా లేవని చెపుతూ బెయిల్‌మంజూరుచేయడంతో కార్యకర్తల ఆనందోత్సాహాలమధ్య హేమంత్‌సోరెన్ మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసారు. ప్రమాణస్వీకారానికి ముందుహేమంత్ తన సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేస్తూ అధికారఅహంకారంతో తనను అణిచివేసే కుట్రలు చేసారని, ఇపుడు జార్ఖండ్‌ప్రజల అభిమతం తెలిసిందని జైజార్ఖండ్, జైహింద్ అంటూ పోస్టు పెట్టారు. జెఎంఎం లెజిస్లేచర్‌పార్టీ సమావేశంలోనే చంపైసోరెన్‌ను ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడిగా ప్రకటించారు. అయినా కూడా చంపై తనను అవమానించారని వ్యాఖ్యలుచేయడం గమనార్హం. జెంఎం హేమంత్ సోరెన్ మళ్లీ సీఎం అయ్యేందుకు పూర్తి ఆమోదం తెలిపింది.

# రాధాకిషన్‌రావు మరో కేసులో అరెస్టు

>> ప్రస్తావించారు. క్రియా సంస్థలో తాను షేర్ హోల్డర్ మారితే నలుగురు తాత్కాలిక డైరెక్టర్లతో భేరసారాలు నడిపించేందుకు అవకాశం ఉంటుందని చంద్రశేఖర్... వేణుమాధవ్‌కు చెప్పాడు. ఇందుకు అంగీకరించిన వేణుమాధవ్ మొత్తం రూ.40కోట్ల విలువ చేసే 4లక్షల షేర్లను చంద్రశేఖర్ పేరిట బదిలీ చేశారు. ఆ తర్వాత చంద్రశేఖర్ ప్లేటు ఫిరాయించి తాత్కాలిక డైరెక్టర్లతోనూ ఇదే తరహాలో ఒప్పందం చేసుకున్నట్లు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో చేసిన ఫిర్యాదులో వేణుమాధవ్ పేర్కొన్నారు. నలుగురు తాత్కాలిక డైరెక్టర్ల వేధింపులు ఎక్కువవడంతో 2018 అక్టోబర్ 3న ఠాణాలో ఫిర్యాదు చేశానని వేణుమాధవ్ తెలిపారు. కొన్ని రోజుల తర్వాత షేర్లు బదలాయించడం లేదని ఆరోపిస్తూ అక్టోబర్‌లో తాత్కాలిక డైరెక్టర్లు కూడా అతనిపై ఫిర్యాదు చేశారు. తొలుత తాను ఇచ్చిన ఫిర్యాదు పట్టించుకోకపోవడంపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేశానన్నారు. ఆ తర్వాత చంద్రశేఖర్, గోపాల్, రాజ్, నవీన్, రవి తదితరులు అప్పటి టాస్క్‌ఫోర్స్ డీసీసీ రాధాకిషన్‌రావు కలిసి బలవంతంగా షేర్లు బదిలీ చేయించుకోవాలని పథకం వేశారని ఆయన ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. 2018 నవంబర్ 22న ఉదయం ఖాజాగూడ దగ్గర టూవీలర్స్‌పై వచ్చిన ముగ్గురు అడ్డగించి తాము టాస్క్‌ఫోర్స్ పోలీసులమని దాడి చూసూ బలవంతంగా టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి తీసుకెళ్లారని, ఎస్సై మల్లిఖార్జున్ వేణుమాధవ్‌ను ఇన్‌స్పెక్టర్ గట్టు మల్లు కార్యాలయంలో ఉంచారని తెలిపారు. దీసీపీ రాధాకిషన్‌రావు వచ్చాక చంద్రశేఖర్ జోక్యం చేసుకుని డీసీపి చెప్పినట్లు విని డీల్ ముగించాలని సూచించాడిన, డీల్‌కు అంగీకరించారని ఇంకా ప్రాణాలతో ఉన్నందుకు అదృష్టవంతుడివంటూ తాత్కాలిక డైరెక్టర్లు బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలా తుపాకులు, కర్రలతో బెదిరిస్తూ షేర్లు బదలాయించే ఒప్పందంపై తనతో బలవంతంగా సంతకం చేయించి వదిలేశారని తెలిపాడు. ఈ విషయంపై మీడియా, కోర్టులు, ఇతరులకు సమాచారంఇస్తే చావుఎదుర్కోవాల్సి వస్తుందని రాధాకిషన్‌రావు బెదిరించాడని, అనంతరంగట్టుమల్లు, ఎస్సై బృందానికిరూ.10లక్షలు ఇచ్చినట్లువేణుమాధవ్ ఫిర్యాదులో పేర్కొన్నాడు.



గురువారం డెహ్రాడూన్‌లో బిజెపి సర్కార్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ మహిళా నేతలు

# సింగరేణిని ఆదుకోండి

>> పాల్గొన్నారు. 2010 సంవత్సరలో నాటి యుపిఏ ప్రభుత్వం హైదరాబాద్, బెంగుళూరు నగరాలకు సమాచార సాంకేతిక పెట్టుబడుల ప్రాంతం(ఐటిఐఆర్) మంజూరు చేసిందని ప్రధానమంత్రికి సిఎం గుర్తు చేశారు. ఐటీ రంగంలో నూతన కంపెనీలు, దెవలపర్లను ప్రోత్సహించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం 3 క్లస్టర్లలో ఆందుకు అవసరమైన భూమిని గుర్తించిందన్నారు. 2014 తర్వాత ఐటిఐఆర్ ముందుకు సాగలేదని, హైదరాబాద్‌కు ఐటిఐఆర్ పునరుద్దరించాలని సిఎంను సిఎం కోరారు.

ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయంగా తీసుకున్న ఇప్పటి వరకు తెలంగాణకు ఐఐఎం మంజూరు కాలేదని ప్రధాని దృష్టికి సిఎం తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో ఐఐఎం మంజూరు చేయాలని, ఇందుకోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో సరిపడా భూమి అందుబాటులో ఉందని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీలో కాకుండా మరెక్కడైనా ఐఐఎం ఏర్పాటు చేస్తామన్నా ప్రత్యామ్నాయంగా భూ కేటాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని సిఎం వివరించారు. రాష్ట్ర పునర్విభజన సమంయలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయాన్ని ప్రధానమంత్రి మోడీకి ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కోచ్ తయారీ కేంద్రానికి బదులు కాజీపేటలో పీరియాడికల్ ఓవరోలింగ్ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు 2023 జులైలో రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాలకు కోచ్ ప్యాక్టరీలు మంజూరు చేసిన రైల్వేశాఖ కాజీపేటలో మాత్రం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ప్రకటించడం సరికాదన్నారు. కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.


ప్రధానమంత్రి అవాస్ యోజన తొలి దశలో తెలంగాణ రాష్ట్రానికి తక్కువ ఇళ్లు మంజూరు అయ్యాయని, నాడు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు పిఎంఎవై మార్గదర్వకాలకు అనుగుణంగా లేకపోవడంతో తక్కువ ఇళ్లు మంజూరు అయ్యాయని ప్రధానికి సిఎం వివరించారు. 2024-25 నుంచి ప్రారంభమవుతున్న పిఎంఎవై పథకంలో 3కోట్ల గృహాలను లక్ష్యంగా ఎంచుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, అందులో తెలంగాణకు 25లక్షల మంజూరు చేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. పిఎంఎవై మర్గాదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల విధివిధానాలను రూపొందించేందుకు సిద్దంగా ఉందని సిఎం వెల్లడించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి(బిఆర్‌జిఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి 2019 వరకు ఐదేళ్లలో తెలంగాణకు రూ.2,250 కోట్లు కేటాయించిందని ప్రధానికి సిఎం తెలిపారు. ఒక్కోఏడాదికి రూ.450 కోట్ల చొప్పున ఈ గ్రాంట్ మంజూరు చేశారని, 2019-20, 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించి బిఆర్‌ఎజిఎఫ్ కింద తెలంగాణకు రావాల్సిన రూ.1800 కోట్లు విడుదల చేయాలని ప్రధానికి సిఎం విజ్ఞప్తి చేశారు. రాజధాని హైదరాబాద్‌లో పెరిగిన ట్రాఫిక్ అవసరాల దృష్ట్యా హైదరాబాద్-కరీంనగర్ రహదారి, హైదరాబాద్-నాగ్‌పూర్ రహదారి(ఎన్‌హెచ్-44)పై ఎలివేటెడ్ కారిడార్లు నిర్మించాలని నిర్ణయించినట్లు ప్రధానికి తెలియజేశారు. ఈ రెండు కారిడార్ల నిర్మాణానికి అడ్డంకి లేకుండా మార్గమధ్యంలో రక్షణ శాఖ పరిధిలో ఉన్నభూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు. ఈ కారిడార్లతో పాటు హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, రవాణా, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర రక్షణ శాఖ పరిధిలో 2450 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ప్రధానమంత్రికి సిఎం తెలియజేశారు.

**రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణం వేగవంతం చేయాలి**

భారత్‌మాల పరియోజన మొదటి దశలో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగం(సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు) జాతీయ రహదారి నిర్మాణానికి అమోదం తెలిపిందని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ రహదారి నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ వ్యయంలో 50శాతం ఖర్చును ఇవ్వడంతో పాటు రహదారి నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని సిఎం తెలియజేశారు. ఈ రహదారులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వీలైనంత తొందరగా చేపట్టాలని కోరారు. హైదరాబాద్ చుట్టూ జాతీయ రహదారుల అభివృద్ధికి అత్యంత ఉపయోగంగా ఉండే ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని(చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు) వెంటనే జాతీయ రహదారిగా గుర్తించి, వెంటనే భారత్ మాల పరియోజనలో దాని నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని ప్రధాన పట్టణాలు, పుణ్యక్షేత్రాలకు పెరిగిన రవాణా అవసరాల దృష్ట్యా 13 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రధానికి సిఎం విజ్ఞప్తి చేశారు.

# ఆరుగురు బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లోకి

>> స్థానాలకుగాను రెండు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో 38 మంది ఎమ్మెల్సీలలో ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఆరుగురు (ఎన్ఎస్‌యుఐ వెంకట్, మహేష్‌కుమార్‌గౌడ్, జీవన్‌రెడ్డి, తీన్మార్ మల్లన్న, దామోదర్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి) ఎమ్మెల్సీలు ఉన్నారు. మరో ఆరుగురు ఎమ్మెల్సీలు బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరడంతో 12 ఎమ్మెల్సీ స్థానాలు కాంగ్రెస్‌వే అవుతాయి. బిఆర్‌ఎస్ నుంచి మరో 7 మంది ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది.



# అపోలో నుంచి అద్వానీ డిశ్చార్జి

**న్యూఢిల్లీ,జులై 4:** బిజెపి కురువృద్ధుడు మాజీ ఉప ప్రధాని ఎల్‌కె అద్వాని ఢిల్లీలోని అపోలో ఆసుపత్రినుంచి డిశ్చార్జ్ అయ్యారు. గురువారం అపోలో ఆసుపత్రి ఒక బులిటెన్‌ను విడుదలచేసింది. ముందురోజు సాయంత్రం అస్వస్థతకు గురయిన ఆయన్ను కుటుంబసభ్యులు హుటాహుటిన ఢిల్లీలోని అపోలో ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ వినీత్‌సూరి పర్యవేక్షణలో ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉండటంతో నేడు డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల వ్యవధిలోనే 96 ఏళ్ల అద్వాని అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరడం ఇది రెండోసారి. గతనెల 26న వృద్ధాప్యం కారణంగా యూరాలజీ సంబంధిత సమస్యతో ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరిన ఆయనకు సర్జరీ నిర్వహించిన విషయం తెలిసిందే. సర్జరీ తర్వాత కోలుకున్న ఆయనను డిశ్చార్జిచేసారు. మళ్లీ అద్వాని అస్వస్థతకు గురవడంతో ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఇదిలా ఉంటే ఈ ఏడాది దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్న అందుకున్నారు అద్వానీ. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈపురస్కారం ప్రధానం చేసారు. ఈ వేడుకకు ఉపరాష్ట్రపతి జగదీప్‌ధనకర్; ప్రధాని నరేంద్రమోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్ షా సహా బిజెపి సీనియర్ నాయకులు హాజరయ్యారు. అయితే అద్వాని ఆరోగ్యం క్షీణించడంతో ఆయన నివాసంలోనే ఈకార్యక్రమం జరిగింది.

## నిర్ణయం అధిష్ఠానానిదే

>> ట్యాంపరింగ్ చేయవచ్చునని సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలింగ్ రోజున రిజర్వులో ఉండే 15శాతం ఈవీఎం యంత్రాలను ట్యాంపరింగ్ చేసే అవకాశం ఉందన్నారు. వాటిని అటు ఇటు మారిస్తే ఎవరికీ తెలిసే అవకాశమే లేదన్నారు. మూసీనది సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్డు పూర్తి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత అంశాలుగా పెట్టుకున్నట్లు చెప్పారు. 55 కిలోమీటర్ల మేర మూసీ నదిపై రోడ్డు, రైల్ల వెళ్లేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో నిరాశ్రయులయ్యే 10వేలమందికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయిస్తామన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసి పాలనలో తనదైన ముద్ర వేస్తానన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-07-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య తె.4.27
ఆరుద్ర తె.4.06
వర్జ్యం మ.12.22-1.59
దు.ము.ఉ.8.24-9.17,
2) మ.12.46-1.39
రాహుకాలం - ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృషభం:** వివాదాలకు, కోప తాపాలకు దూరంగా వుండండి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**మిథునం:** రుణాలు కొంత వరకు తీరుస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త పనులకు శ్రీకారం చుడతారు.

**సింహం :** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. గృహ నిర్మాణ యత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలిగి ప్రశాంతత పొందుతారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** రుణ బాధలు తొలుగుతాయి. పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కుంభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది. ప్రయాణాలు లభిస్తాయి.

**మీనం :** చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. బంధువుల నుండి ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఈ యేడాది అదనపు ఇంజినీరింగ్ సీట్లకు అనుమతి లేదు

## ఫీజురీయింబర్స్‌మెంట్ భారం నేపథ్యంలో ప్రభుత్వ ఆలోచన

## ప్రారంభమైన ఇఎపి సెట్-2024 కౌన్సెలింగ్

## రేపటి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్

## 8 నుంచి వెబ్ ఆప్షన్లు.. ఈ నెల 19న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ యేడాది అదనంగా ఇంజినీరింగ్ సీట్లను పెంచే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం లేనట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు 6 గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఆ 6 హామీలను అమలు చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంటుంది. అధికారంలోకి వచ్చి 6 నెలలు దాటింది. విద్యా సంవత్సరం ప్రారంభమైంది. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను సైతం ప్రవేశ పెట్టలేదు. ఇప్పుడు రాష్ట్రంలో ఇంజినీరింగ్‌లో సీట్లను అదనంగా పెంచితే ఆయా సీట్లకు ఇవ్వాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ భారం ప్రభుత్వంపై పడనుంది. ఇప్పటికే గత రెండు సంవత్సరాల ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు, స్కాలర్‌షిప్ బకాయిలు సుమారు రూ. 6500 కోట్లకి పైగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని ఈ యేడాది ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పుడు అదనంగా ఇంజనీరింగ్ సీట్లను పెంచితే వాటికి రీయింబర్స్‌మెంట్ కోసం విద్యాశాఖలో అదనంగా నిధులను కేటాయించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అదనంగా ఇంజనీరింగ్ సీట్లను మంజూరు చేసే యోచనలో ప్రభుత్వం లేనట్టు తెలుస్తోంది. కాలేజీ యాజమాన్యాలు కోరిన సీట్ల పెంపును వచ్చే ఏడాది చేస్తామని ఇప్పుడే హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. గత యేడాదిలో ఉన్న 86,106 సీట్లే అందుబాటులో ఉండే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

గురువారం నుంచి రాష్ట్రంలో ఇఎపి సెట్-2024 కౌన్సెలింగ్ ప్రారంభమైన నేపథ్యంలో.. రేపటి (శనివారం) నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనున్నారు. ఈ నెల 8 నుంచి విద్యార్థులకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. అయితే రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల గుర్తింపు ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు.

ఈ నెల 8 నుంచి వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించిన నేపథ్యంలో ఆలోపుగా ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకి గుర్తింపును ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల గుర్తింపునకు సంబంధించి తనిఖీలను పూర్తి చేసిన యూనివర్సిటీలు.. అదనపు సీట్ల కోసం కాలేజీలు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో పెండింగ్‌లో పెట్టినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ ప్రతిపాదనను ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు అంగీకరిస్తే రేపు, లేదా ఎల్లుండి వరకు కాలేజీల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు తెలుస్తోంది. ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు అందుకు అంగీకరిస్తే ఈ నెల 6 సాయంత్రం లేదా 7వ తేది మధ్యాహ్నం లోపు గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు తెలుస్తోంది.

**ప్రారంభమైన ఇఎపి సెట్-2024 కౌన్సెలింగ్**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజి నీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్ గురువారం నుంచి ప్రారంభమైంది. గురువారం నుంచే విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 12 వరకు అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 6 నుంచి 13 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపడతారు. ఈ నెల 8 నుంచి 15 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. జులై 19న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు జులై 19 నుంచి 23 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.

## భద్రకాళి శాకంబరి ఉత్సవాలకు రండి

### మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త :** వరంగల్ జిల్లా భద్రకాళి దేవాలయంలో ఈనెల 6 నుండి 21 వరకు నిర్వహించే శాకంబరి ఉత్సవాలకు హాజరు కావాలంటూ మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం అందింది. ఆలయ ఇఒ శేషు భారత, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, అర్చకులు రామయ్య, సూపరింటెండెంట్ విజయ్ గురువారం సెక్రటేరియట్‌లో మంత్రులు కొండా సురేఖ, వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఉత్సవాల పోస్టర్‌ను మంత్రులు ఆవిష్కరించారు.


**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ T.G. లిమిటెడ్**
**ఆపరేషన్ డివిజన్, భువనగిరి**

**టెండరు ప్రకటన నం. 01/2024-25**

యాదాద్రి భువనగిరి సర్కిల్‌లో ఆలేర్ సబ్-డివిజన్ యొక్క రాజపేట (M) సెక్షన్‌లో రఘునాథ్‌పూర్ (V) వద్ద డి.సిద్దులు మరియు ఇతరుల యొక్క ఇళ్ళపై వెళ్తున్న 11KV లైన్ (S.O మీటర్లు) రోడ్ సైడ్ షిఫ్టింగ్‌కు అంచనా కొరకు నం.01/2024-25 ప్రత్యేక వివరణ టెండర్ www.tgsouthern-power.com దయచేసి దర్శించండి. సంప్రదించవలసిన ఫోన్ నం. 9440813518.

సం/-.డివిజనల్ ఇంజనీర్: విద్యుత్, ఆపరేషన్: డివిజన్: భువనగిరి.

DIPR.No.1493-PP/CL/Advt/1/2024-25 తేది: 04.07.2024

**శ్రీ ఖద్గేశ్వర మహాదేవ్ దేవాలయం (లాలాటెంపుల్)**
దేవాదాయ ధర్మాదాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, రాణిగంజ్, లాలాస్ట్రీట్, సికింద్రాబాద్

**అద్దె లీజు కొరకు ప్రకటన**

ఆర్.సి.నెం. SKMT/2024 తేది: 04.07.2024

శ్రీ ఖద్గేశ్వర మహాదేవ్ దేవాలయము, (లాలాటెంపుల్) దేవాదాయ ధర్మాదాయశాఖ, రాణిగంజ్, లాలాస్ట్రీట్, సికింద్రాబాద్‌కు సంబంధించి మహంకాళీ స్ట్రీట్ నందు ఉన్న ప్రెమిసెస్ నెం.4-2-288 & 4-2-288/1లను గోడౌన్‌లకు విడివిడిగా గానీ లేక ఒక్కరికే గాని అద్దెపై లీజుకు ఇచ్చుటకు (ప్రస్తుత స్థితిలో యదావిధంగా తగు భద్రత, శుభ్రత హెచ్చుపాటదారుడు కల్పించుకొనే విధంగా) తేది: 07.08.2024 బుధవారం ఉదయం 11-30 గం.లకు శ్రీయుత సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయశాఖ, సికింద్రాబాద్ కార్యాలయము, తుల్జాభవన్, కాచిగూడ బహిరంగ వేలము జరుపబడును. వేలము పాటలో పాల్గొనదలచువారు ఒక్కొక్కదానికి రూ.25,000/- డిపాజిట్ వేలంపాటకు ఒక గంట ముందు వరకు చెల్లించి బహిరంగ వేలము నందు పాల్గొనగలరు. లీజు కాలపరిమితి.... స్వాధీనపరచుకొన్న తేదీ నుండి 3 సం॥లు వరకు మాత్రమే.

DIPR.No.1495-PP/CL/Advt/1/2024-25 తేది: 04.07.2024 సం/-. కార్యనిర్వహణాధికారి, ఫోన్ నెం. 8008312007.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**Triveni Complex, 1st Floor, Abids, Hyderabad**

**O.A No. 260 of 2020**

**Between:**
**Union Bank of India (E. Andhra Bank)** **... Applicant**
**AND**
**M/s. Masasi Healthcare Pvt. Ltd., and others** **... Defendants**

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1.M/s. Masasi Healthcare Pvt. Ltd.,** Rep. by its Director **Smt. Kollipara-Venkata Sathya Madhuri. W/o: Kollipara Ramakrishna Rao,** Aged 38 Years, R/o: D.No. 1-9-288, New Dilsukhnagar Colony, Hyderabad-500060.
**2. Smt. Kollipara Venkata Sathya Madhuri W/o. Kollipara Ramakrishna Rao** Aged 38 Years, R/o: D. No.1-9-288 New Dilsukhnagar Colony,Hyderabad 500060
**3. Sri Kollipara Ramakrishna Rao S/o. K. Prabhakar Rao,** Aged 42 Years, Occ: Director/Business, R/o. D.No.13-2-43/2, Sainagar Colony, Chaitanyapuri, Hyderabad-500060.
**4. K. Gopala Krishna S/o. K Ramakrishna Rao,** Aged about 40 Years, Occ: Private, R/o. H.No.3-1-5/1, Shivapuri Colony, Road No.1, Saroonagar, Hyderabad-500035. Working at Southindia Shopping Mall as a manager Gold Section, SRK Puram, Saroornagar Hyderabad-500035. **... Defendants**

Please take the summons in the above OA No. 260 of 2020 filed by M/s UNION BANK OF INDIA before the DRT-II, Hyderabad for recovery of **Rs.35,47,475/- (Rupees Thirty Five Lakhs Forty Seven Thousand Four Hundred and Seventy Five Only)** against the defendent. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" Telugu Daily, newspaper and posted the same on **06.08.2024**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of assets other than properties and assets specified by Applicant under serial number 3A of the Original Application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in ordinary course of his business, any of assets over which security interest is created and/or other assets and properties specified by applicant under serial number 3A of the Original Application without the prior approval of the Tribunal.
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with Bank or Financial Institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **06.08.2024 at 10:30 AM** at Debts Recovery Tribunal-II Hyderabad, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of the Tribunal on this day of the **25th day of June, 2024**

// By Order of the Court//
**Asst Registrar**
**Debt Recovery Tribunal-II, Hyderabad.**



**తెలంగాణ ప్రభుత్వం**
**రెవిన్యూ శాఖ**

**ఫారం-సి: నోటిఫికేషన్**

జిల్లా కలెక్టర్ కార్యాలయము, వికారాబాద్

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఫైల్ నంబర్:జి/1228/2024 తేది: 29.06.2024
ఆర్.డి.ఓ.కార్యాలయం ఫైల్ నెంబర్.బి/2062/2024 తేది: 27.06.2024
గజెట్ నంబర్: వికెబి-04 తేది: 29.06.2024

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టము, 2016 (చట్టము నెం.21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 సెక్షన్ 11(1) మరియు 10ఎ మినహాయింపు ననుసరించి (రూల్ 6/12 చూడుము)

ఈ దిగువ నిర్దిష్టపరచిన వికారాబాద్ జిల్లాలోని కోడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామము విస్తీర్ణం 20-00 ఎకరములు ప్రజాప్రయోజనం నిమిత్తం అనగా నూతన వైద్య విద్యా సంస్థ ఈ దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సెక్షన్ 6(2) క్రింద (చట్టం 30/2013)లో పేర్కొనిన ప్రకారం వైద్య మరియు ఆరోగ్య శాఖ సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక అవసరం లేనందున అనుబంధంలో పేర్కొనిన భూములకై నోటీసు జారీ చేయనైనది.

కావున వికారాబాద్ జిల్లాలో కోడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామము విస్తీర్ణం 20-00 ఎకరములు గల భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన వానిని భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

గ్రామము : అప్పాయిపల్లి మండలం : కోడంగల్ జిల్లా : వికారాబాద్

| క్ర. సం. | సర్వే నెం. | భూ స్వభావం | భూ వర్గీకరణ | పట్టాదారు పేరు | అనుభవదారు పేరు | భూసేకరణ క్రింద తీసుకొనబడిన విస్తీర్ణం (ఎకరము-గుంటలలో) | సరిహద్దులు: ఉ | ద | తూ | ప | చెట్లు: రకము | సంఖ్య | కట్టడములు: రకము | పూనాది విస్తీర్ణం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 19/42 | లావుని పట్టా | మెట్ట | దుబ్బ హన్మమ్మ తండ్రి: కాశప్ప | దుబ్బ హన్మమ్మ తండ్రి: కాశప్ప | 1-00 | దుబ్బ పద్మమ్మ యొక్క భూమి | దుబ్బ శాంతమ్మ యొక్క భూమి | నిరంజన్ సింగ్ యొక్క భూమి | మల్లమ్మ వెంకటమ్మ యొక్క భూమి | - | - | - | - |
| | 19/2/1 | లావుని పట్టా | మెట్ట | నర్సిములు తండ్రి: తెలుగు అంజప్ప | నర్సిములు తండ్రి: తెలుగు అంజప్ప | 0-30 | తెలుగు వెంకటమ్మ యొక్క భూమి | మోతీ బాయి యొక్క భూమి | శ్రీజంగం అంజయ్య యొక్క భూమి | దేవి బాయి యొక్క భూమి | - | - | - | - |
| | 19/2/2 | లావుని పట్టా | మెట్ట | వెంకటమ్మ భర్త : తెలుగు హన్మంతు | వెంకటమ్మ భర్త : తెలుగు హన్మంతు | 0-30 | దుబ్బ బుగ్గయ్య యొక్క భూమి | మోతీ బాయి యొక్క భూమి | శ్రీజంగం అంజయ్య యొక్క భూమి | దేవి బాయి యొక్క భూమి | - | - | - | - |
| 2 | 19 | లావుని పట్టా | మెట్ట | - | రాజబాయి భర్త: భుజంగ్‌సింగ్ (రికార్డు యందు నమోదు కాలేదు, కాస్తుమొకా పై గత 25 సం.నుండి ఖబ్జాలోకలదు) | 2-00 | శ్రీజంగం అంజయ్య యొక్క భూమి | గిర్మి మాసప్ప వెంకటప్ప యొక్క భూమి | రుక్మిణీ బాయి యొక్క భూమి | భుజంగ్ సింగ్ యొక్క భూమి | మామిడి చెట్లు, కొబ్బరి చెట్లు, టేకు చెట్లు, వేపచెట్లు, బాదం చెట్లు, తుమ్మ చెట్లు | 30, 6, 20, 5, 2, 2 | బోరు బావి, రేకుల షెడ్ | 1, 1 |
| | 19 | లావుని పట్టా | మెట్ట | - | భుజంగ్‌సింగ్ తండ్రి : పరశురామ్‌సింగ్ (రికార్డు యందు నమోదు కాలేదు, కాస్తుమొకా పై గత 25 సం.నుండి ఖబ్జాలోకలదు) | 2-00 | శ్రీజంగం అంజయ్య యొక్క భూమి | గిర్మి మాసప్ప వెంకటప్ప యొక్క భూమి | రుక్మిణీ బాయి యొక్క భూమి | భుజంగ్ సింగ్ యొక్క భూమి | - | - | - | - |
| 3 | 19/30 | లావుని పట్టా | మెట్ట | గుడిసె వెంకటప్ప తండ్రి : రామప్ప | గుడిసె వెంకటప్ప తండ్రి : రామప్ప | 1-20 | రాజా బాయి యొక్క భూమి | సిద్దపొల్ల చిన్న మల్లప్ప యొక్క భూమి | బోగాయి శాంతప్ప మల్లప్ప యొక్క భూమి | గిర్మి మాసప్ప యొక్క భూమి | - | - | - | - |
| 4 | 19/45 | లావుని పట్టా | మెట్ట | గిర్మి రాలమ్మ భర్త : వెంకటప్ప | గిర్మి రాలమ్మ భర్త : వెంకటప్ప | 1-00 | భుజంగ్ సింగ్ యొక్క భూమి | జోగు మల్లప్ప మనోహర్ సింగ్‌యొక్క భూమి | గిర్మి మాసప్ప యొక్క భూమి | అంజా బాయి యొక్క భూమి | - | - | బోరు బావి | 1 |
| 5 | 19/[illegible] | లావుని పట్టా | మెట్ట | పోలీసు [illegible] | పోలీసు [illegible] | 1-00 | దుబ్బ [illegible] | భుజంగ్ [illegible] | దేవి [illegible] | నాగేందర్ [illegible] | - | - | - | - |
| 6 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | 2-00 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 7 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | 1-35 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 8 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | 2-00 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 9 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | 0-05 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 10 | 19/33 | లావుని పట్టా | మెట్ట | దుబ్బ బుగ్గప్ప తండ్రి : నాగప్ప | దుబ్బ బుగ్గప్ప తండ్రి : నాగప్ప | 2-00 | రహదారి | తెలుగు వెంకటమ్మ నర్సిములు యొక్క భూమి | రహదారి | శ్మశాన వాటిక | చింత, వేప, తుమ్మ, నీలగిరి | 2, 5, 1, 1 | గుడిసె | 1 |
| | 19/47 | లావుని పట్టా | మెట్ట | దుబ్బ బసప్ప తండ్రి : నాగప్ప | దుబ్బ బసప్ప తండ్రి : నాగప్ప | 2-00 | | | | | | | | |
| | పూర్తి విస్తీర్ణం | | | | | ఎ.20-00 గుంటలు | - | - | - | - | - | - | - | - |

ఈ ప్రకటన భూసేకరణ, పునరుపాధి మరియు పునరావాస కల్పనలో పారదర్శకత మరియు నష్టపరిహారం పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21 ఆఫ్ 2017) ద్వారా సవరించబడిన విధంగా భూసేకరణ, పునరుపాధి మరియు పునరావాస కల్పనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహారం పొందే హక్కు చట్టం, 2013 (చట్టము నెం.30/2013)లోని సెక్షన్ 11(1)లోని నిబంధనల క్రింద సంబంధిత వ్యక్తులందరికీ తెలియజేయుటకు జారీ చేయబడినది.

భూమి ప్లాన్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయం, వికారాబాద్/రాజస్వ మండల అధికారి, తాండూర్ డివిజన్, వికారాబాద్ జిల్లాలో ఏ పనిరోజునైనా కార్యాలయ పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును. ఏ భూమిలోకైన ప్రవేశించి, భూమిని సర్వే చేసి, లెవెల్స్ తీసుకునేందుకు, సబ్ సాయిల్‌లోకి త్రవ్వేందుకు లేదా బోరు వేయుటకు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 12లో ఏర్పాటు చేసిన మరియు నిర్దేశించిన ప్రకారం వారి పని తగువిధంగా నిర్వహించేందుకు అవసరమగు అన్ని ఇతర చర్యలు తీసుకునేందుకు రాజస్వ మండల అధికారి, తాండూర్ డివిజన్, వికారాబాద్ జిల్లా మరియు వారి సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వము/కలెక్టర్- కమ్-అప్రాప్రియేట్ గవర్నమెంట్ అధికారం ఇచ్చింది.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలుకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో లేదా ఒక ప్రత్యేక భాగములోగాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్ట్ ఫేజ్ నిర్మాణానికి అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వటగాని తొలగించుటగాని లేదా ఉపయోగించుట చేయవలెను.

చట్టంలోని సెక్షన్ 11(4) క్రింద కలెక్టర్ ఏ ఒక్క ముందస్తు ఆమోదం లేకుండా ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి ఏ వ్యక్తి అట్టి భూమిపైన ఎటువంటి వ్యవహారం అంటే అమ్మకం/కొనుగోలు మొ॥వి చేయరాదు లేదా అట్టి భూమిపై ఎటువంటి ఋణభారాలు కల్పించరాదు.

భూసేకరణకు అభ్యంతరాలు ఏవైనా వుంటే మరియు నష్టపరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ప్రయోజనం గల /ప్రభావానికి గురైన వ్యక్తులందరి నుండి క్లెయిమ్‌ను చట్టంలోని సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 60 (అరవై) రోజులలోగా ప్రయోజనం గల వ్యక్తులు జిల్లా కలెక్టర్‌వారి సమక్షంలో దాఖలు చేయవచ్చును.

సం/- రాజస్వ మండల అధికారి మరియు భూసేకరణ అధికారి, తాండూర్ డివిజన్ | సం/- అదనపు కలెక్టర్ (రెవిన్యూ), వికారాబాద్ జిల్లా | సం/-జిల్లా కలెక్టర్, వికారాబాద్ జిల్లా

DIPR.NO: 98/LA/PP/Advt/Pub/2024-25


## వరద ముప్పు నుంచి విముక్తి కల్పిస్తాం

## యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు

## వీలైనంత త్వరగా 2050 మాస్టర్ ప్లాన్

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

# వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** చారిత్రాత్మక వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వంనప్రత్యేక దృష్టిసారించిందని రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ, వరంగల్ ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులకు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో వరంగల్ మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి సుదీర్ఘంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి, ఐఆర్‌ఆర్ భూసేకరణ, ఓఆర్‌ఆర్ అలైన్‌మెంట్, వరంగల్ మాస్టర్‌ప్లాన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, కుడా మాస్టర్‌ప్లాన్, కాళోజీ కళాక్షేత్రం, జిడబ్లుఎంసి పరిధిలో రిటైనింగ్ వాల్ నిర్మాణం, వరద నివారణ చర్యలు, ఇంకుడు గుంతల నిర్మాణం, కాళోజీ కళాక్షేత్రం పనులు, నర్సంపేట మెడికల్ కళాశాల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో హైదరాబాద్ తరువాత వరంగల్ అతిపెద్ద నగరం అన్నారు. ఈ నగరాన్ని హైదరాబాద్‌కు ధీటుగా అభివృద్ధి చేసేలా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. 2050 వరకు జనాభా పెరుగుదలకు అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ మాస్టర్‌లో ప్లాన్‌లో ఫార్మాసిటీ, ఐటి సర్వీసెస్, మ్యాన్యుఫాక్చరింగ్, ఏకోటూరిజం, లాజిస్టిక్ పార్కు, ఏయిర్‌పోర్టు, ఖమ్మం - వరంగల్ రహదారిలో, కరీంనగర్-వరంగల్ రహదారిలో డంపింగ్ యార్డుల ఏర్పాటు వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా వీలైనంత త్వరవగా చేయాలని ఆదేశించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, భూసేకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. సెప్టెంబరు 9న కాళోజీ జన్మదినం సందర్భంగా కాళోజీ కళాక్షేత్రాన్ని సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని పెండింగ్ పనులు పూర్తిచేయాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో గతంలో కంటే వసతులను మెరుగు పరచాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజాప్రతినిధులు కడియం కావ్య, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, దొంతిమాధవరెడ్డి, నాగరాజు, బండ ప్రకాష్, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, భస్వరాజుసారయ్య, వరంగల్ మేయర్ గుండుసుధారాణి, మున్సిపల్ శాఖ కార్యదర్శిదానకిషోర్, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తూ, రహదారులు భవనాల శాఖ కార్యదర్శి హరిచందర్ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ నగర అభివృద్ధిపై గురువారం సచివాలయంలో వరంగల్ మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో సమావేశం నిర్వహిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

# 22వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ!

## 17వేలు ఎస్‌జిటిలు కాగా.. 5వేలు ఎస్‌ఎలు

## డీఎస్‌సీ-2024లో 11,062 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

## మరో 11 వేలు పోస్టుల భర్తీ చేయాల్సి ఉంటుంది

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సుమారు 22వేలకి పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిలో 17వేలకిపైగా సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులు ఉండగా.. మరో 5 వేలకిపైగా స్కూల్ అసిస్టెంట్ (ఎస్‌ఏ) పోస్టులు ఉన్నాయి. ఇవి కాకుండా డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేసే ఎంఈవో, డైట్ లెక్చరర్ తదితర పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. మొత్తంగా 22వేలకి పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో మంజూరైన సుమారు 1.20 లక్షల ఉపాధ్యాయ పోస్టుల్లో 22వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్టుగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లో 17,072 పోస్టులు ఎస్‌జీటీ పోస్టులు ఉన్నాయి. ఇవి కాకుండా 30 శాతం డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేసే స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మరో 5 వేల వరకు ఉన్నాయి. గత జూన్ నెల 8 నుంచి నెలాఖరు వరకు నిర్వహించిన పదోన్నతుల్లో భాగంగా 18,942 మంది ఉపాధ్యాయులకి పదోన్నతులు వచ్చాయి. వాటిలో సుమారు 17,072 మంది ఎస్‌జీటీలు ఎస్‌ఏలుగా పదోన్నతులు పొందారు. ఆ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. మరో 1870 మంది ఎస్‌ఏల నుంచి గెజిటెడ్ హెడ్మాష్టర్స్ (జీహెచ్‌ఎం)గా పదోన్నతులు పొందారు. 1870 ఎస్‌ఏ పోస్టులతోపాటు మరో 3వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తంగా 22వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని 11,062 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం డీఎస్‌సీ-2024ను జారీ చేసింది. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ముగియగా.. వారికి ఈ నెల 18 నుంచి పరీక్షలను నిర్వహించనున్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22వేల ఉపాధ్యాయ పోస్టుల్లో 11వేల పోస్టుల భర్తీకి డీఎస్‌సీ నోటిఫికేషన్ వెలువడగా.. మరో 11 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని నిరుద్యోగులు మిగిలి ఉన్న 11వేల ఉపాధ్యాయ పోస్టులను కూడా కలిపి మొత్తం 22వేల ఉపాధ్యాయ పోస్టులకి మెగా డీఎస్‌సీని నిర్వహించాలని అటు నిరుద్యోగులు, ఇటు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం ఇప్పటికే డీఎస్‌సీ-2024కి సంబంధించి గత ప్రభుత్వం ప్రకటించి 6వేల ఉపాధ్యాయ పోస్టులకి అదనంగా మరో 5వేల పోస్టులను కలిపి 11,062 పోస్టులకి డీఎస్‌సీ-2024ని జారీ చేసింది. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియను ముగించిన పాఠశాల విద్య శాఖ అధికారులు డీఎస్‌సీ రాత పరీక్షల తేదిలను కూడా నప్రకటించింది. ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్టు షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయిందనే వాదనలు అధికారుల నుంచి వెలువడుతున్నాయి.

# నేడు నల్లమలలో మంత్రి జూపల్లి పర్యటన

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై అధ్యయనం

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త :** నల్లమల అటవీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎకో, టెంపుల్, రివర్ టూరిజం సమూహాల అభివృద్ధి వసతుల కల్పనపై కసరత్తు ప్రారంభించింది. నల్లమలను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దడంలో భాగంగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలోని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల బృందం శుక్ర, శనివారాలలో నల్లమలలో పర్యటించనుంది. రెండు రోజుల స్టడీ టూర్‌లో భాగంగా పర్యాటక అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయనున్నారు. మంత్రి జూపల్లి పర్యటనలో భాగంగా మన్ననూర్‌లోని ఈఈసి, ప్లాస్టిక్ రీసైక్లింగ్ సెంటర్, బయోల్యాబ్, వ్యూ పాయింట్, కదలై వనం సందర్శిస్తారు. అలాగే, బ్రైహ్మపూర్ ఆలయం, మల్లెల తీర్థం జలపాతం, వజ్రాల మడుగు, అక్టోపస్ వ్యూ పాయింట్ సందర్శన ఉంటుంది. అలాగే, శనివారం అక్కమాంబ బిలం, రివర్ బోటింగ్, మద్దిమడుగు ఆంజనేయస్వామి దర్శనం, గీసుగండి రివర్ పాయింట్, గున్నంపేట, రాయల గండి అంతర్‌గంగా సందర్శన మన్ననూర్ జంగిల్ రిసార్ట్, ప్రతాపరుద్రుని కోటను సందర్శించనున్నారు.

**ఉమ్మడి పాలమూరు సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష**

ఉమ్మడి పాలమూరు సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులు, పనుల పురోగతి, భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపు, తదితర అంశాలపై మంత్రి దామోదర రాజ నర్సింహాతో కలసి మంత్రి జూపల్లి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

# నగరంలో భారీగా విద్యార్థి సంఘాల ర్యాలీ

## భారత్ బంద్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

## విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్




**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** నీట్ పరీక్షపై జరిగిన పేపర్ లీకేజీ కుంభకోణంపై భారత్ బంద్‌ను ప్రకటిస్తూ గురువారం ప్రతిపక్షాలన్నీ పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఎన్‌ఎస్‌యుఐ, ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్, పిడి ఎస్‌యు, విజేయస్, ఏఐపిఎస్‌యు, పివైసీ, డివైఎఫ్‌ఐ, ఏఐవైఎఫ్, పివైఎల్, వైజెయస్ తదితర విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం జరిగిన బంద్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పాల్గొన్నారు. బర్కత్ పురా ప్రాంతం నుంచి నారాయణ గూడా కూడలి వరకూ ర్యాలీ నిర్వహించారు. నీట్ పరీక్షను రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలనీ, విద్యార్థులం దరికీ న్యాయం చేయాలని కోరారు. ఉన్నత విద్యకు పరీక్షలు నిర్వహించాల్సిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) అధికారులే లీకేజిలకు కారణమంటూ మండిపడ్డారు. పేపర్ లీకేజిలకు కారణమైన ఎన్‌టీఏని రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటాన్ని ఆపమని చెప్పారు.


भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वी मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुडगाँव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

**భారత ప్రభుత్వం**
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (C-PACE)
IICA బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ P-6,7,8, సెక్టార్-5, IMT మనేసార్, గుర్‌గావ్, హర్యానా-122050
ఇ-మెయిల్: roc.cpace@mca.gov.in

**ఫారం నం. STK-6**
**బహిరంగ ప్రకటన**

(2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 248 యొక్క ఉప సెక్షన్ (4) మరియు ఉప సెక్షన్ (2)కు అనుసరించి మరియు కంపెనీల యొక్క నిబంధన 7 (కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి కంపెనీల యొక్క పేర్లు తొలగింపు) నిబంధనలు, 2016)

బహిరంగ ప్రకటన: ROC/C-PACE/STK-2/248(2)/2024-25/366 తేది :- 19.06.2024

**రిఫరెన్స్ :**

1) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 క్రింద తెలంగాణ రాష్ట్రంలోని కంపెనీలు (22) యొక్క పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం విషయంలో. వాటికి సంబంధించి:

| క్ర.సం. | పని ఐటమ్ | CIN | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AA7529243 | U62090TS2024FTC182391 | టరన్ ఎరౌండ్ ట్రీ బిజినెస్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AA8263922 | U47912TS2023PTC173885 | X హెల్త్ (బ్రాండ్స్) ప్రైవేట్ లిమిటెడ్ |
| 3 | AA8045594 | U72900TG2022PTC162607 | స్టఫాన్ APPS గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 4 | AA8379183 | U24110TG2021PTC156568 | LPPL ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 5 | AA8290553 | U74999TG2017PTC116779 | వరల్డ్ థ్రిల్ ఇన్ఫర్మేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 6 | AA8193032 | U72200TG2015PTC101335 | డెల్టాబేస్ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 7 | AA8140645 | U72200TG2014PTC094060 | ఆడియో విడియో టెక్నాలజీ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 8 | AA8241885 | U92412TG2012PTC079887 | VRDA ఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 9 | AA8252495 | U70102TG2011PTC072275 | VRDA బ్లూమింగ్ రియాల్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 10 | AA8249548 | U01122TG1997PLC027239 | REGMA ఫుడ్ లిమిటెడ్ |
| 11 | AA8249795 | U74102TS2023PTC177579 | స్టూడియో DWAR డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 12 | AA8332907 | U65110TS2023PTC172035 | వజ్రా IMF ప్రైవేట్ లిమిటెడ్ |
| 13 | AA6831328 | U67100TG2022FTC165976 | మనీకర్మ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 14 | AA7701225 | U85190TG2022PTC165582 | పాంథియన్ హెల్త్‌కేర్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 15 | AA8059856 | U45201TG2021PTC153556 | మెట్రోపాలిటన్ స్టార్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 16 | AA8271117 | U45309TG2021PTC148798 | వేదింద్రా హోమ్ ఫర్ యు ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 17 | AA8319402 | U45309TG2020PTC145287 | MAECER ప్రైవేట్ లిమిటెడ్ |
| 18 | AA8110218 | U92490TG2019PTC136056 | RH స్పోర్ట్స్ మేనేజిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 19 | AA8155406 | U74999TG2017PTC115658 | ఎనెర్‌సోర్స్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 20 | AA8367698 | U74120TG2012PTC078539 | మెడిగ్రిటీ ఇన్నొవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 21 | AA8132986 | U74999TG2007PTC055459 | వినాయక అప్పరెల్ ఇండస్ట్రీస్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ |
| 22 | AA7981490 | U29150TG2010PTC071050 | గ్లోబల్ మెషీనరీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |

2) పైన పేర్కొనబడిన కంపెనీల నుండి కంపెనీల యొక్క రిజిస్ట్రార్‌కు కంపెనీల చట్టం 2013 యొక్క 248(2) సెక్షన్ క్రింద కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి వారి పేరు(లు) తొలగించడానికి దరఖాస్తులు అందాయని ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది. వారి కంపెనీ ఇన్‌కార్పొరేషన్ తర్వాత ఒక సంవత్సరంలోపుగా వ్యాపారం ప్రారంభించడంలో విఫలమైన కారణం కానీ లేదా ముందు వెనువెంట వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల కాలానికి ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం కారణం కానీ, మరియు అటువంటి కాలంలో నిద్రాణమైన కంపెనీ స్థితి పొందడానికి కారణంగా కానీ కంపెనీల చట్టం 2013 యొక్క 455 సెక్షన్ క్రింద ఎటువంటి దరఖాస్తు(లు) పెట్టకపోవడం కారణంగా కానీ లేదా కంపనీ(లు) నిద్రాణ కంపెనీ/చందాదారులుగా నిద్రాణ స్థితి పొంది మెమొరాండంకు కంపెనీ ఇన్‌కార్పొరేషన్ సమయంలో చెల్లించవలసిన చందా చెల్లించకపోవడం వలన కారణంగా కానీ మరియు దాని ప్రభావం కలిగించే డిక్లరేషన్ ఇన్‌కార్పొరేషన్ నుండి ఒక వంద మరియు ఎనభై రోజులలోపుగా ఫైల్ చేయకపోవడం వలన కానీ సెక్షన్ 10A/యొక్క సబ్ సెక్షన్ (1) క్రింద ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం వలన గానీ, సెక్షన్ 12 యొక్క సబ్ సెక్షన్ (9) క్రింద భౌతికంగా తనిఖీ తెలిపిన ప్రకారం ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ చేయకపోవడం వలన కానీ, వారికి దాని/వారి కంపెనీలుగా రిజిస్ట్రేషన్ కొనసాగింపునకు ఒక కోర్కేలేదని మరియు తొలగింపు/కొట్టివేయడానికి అర్థించారని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

3) ఆ ప్రకారం, కంపెనీల యొక్క రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లు, కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించుట లేదా కొట్టివేయడం ప్రతిపాదిస్తున్నారు.

4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం ప్రతిపాదనపై ఏ వ్యక్తికైనా అభ్యంతరం ఉంటే అతడు లేదా ఆమె అభ్యంతరాన్ని ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ముప్పై రోజులలోగా పైన పేర్కొనబడిన కార్యాలయం చిరునామాకు పంపవచ్చును.

హరిహర సాహూ
రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్

CBC 07123/11/0200/2425

వార్త

స్వార్థం కోసం జీవించే వ్యక్తి, తన మరణం ద్వారా ప్రపంచానికి లాభాన్ని చేకూరుస్తాడు.

-టెర్టుల్లియన్

# మంచం పట్టిన గిరిజనం!

గిరిజన సంక్షేమం,అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నామని, యేటా దేశవ్యాప్తంగా వేలాది కోట్లు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి.వైద్య సదుపాయాల మాట అటుంచి కడుపు నిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులకు కంటి చూపు మందగించి క్రమేణా అంధులుగా మారుతున్నారనే వార్తలు చూసి ఆవేదన చెందని ప్రజాస్వామ్యవాదులు ఉండరు. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వేలాది మంది బాలలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్, విటమిన్ ఎ లోపంతో అంధులుగా మారుతున్నారనే సమాచారం ఆందోళన కలిగిస్తున్నది. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు కుటుంబ పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం ప్రకృతితోపాటు తోటిమానవుడు చేస్తున్న దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది రూపాయల నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడం లేదనేది పాలక పెద్దలకు తెలియందికాదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా వారికోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలు (ఐటిడిఎ)లు ఏర్పాటు చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ వేలాది గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఎర్రబస్సు ఎక్కనివారే కాదు కనీసం ఈనాటి వరకు చూడనివారు ఎందరో ఉన్నారు. గిరిజన అభ్యుదయం, సంక్షేమం అంటూ వేదికలెక్కి ఎన్నిఉపన్యాసాలిచ్చినా, ఓట్లకోసం పాకులాడుతున్నారే తప్ప వాస్తవంగా గిరిజనులకు కనీస సదుపాయం కల్పించడంలో చిత్తశుద్ధి చూపలేకపోతున్నారు. మిగిలిన వాటి మాట ఎలాఉన్నా వైద్యం విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని చెప్పొచ్చు. ఎండాకాలం పోయి వర్షాకాలం ఆరంభమయ్యే సమయంలో పాతనీరు, కొత్తనీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల మలేరియా, డెంగ్యూ, వంటి వ్యాధులు విజృంభించడం వందలాది మంది అసువులు బాయడం యేటా సర్వసాధారణమైంది. అంతేకాదు ఎప్పటికప్పుడు రకరకాల కొత్త జబ్బులు కూడా గిరిజన గ్రామాలపై దాడి చేస్తున్నాయి. మొన్న ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా రక్కసి కూడా గిరిజన ప్రాంతాల్లో తన ప్రతాపాన్ని చూపింది. ఈ యేడాది కూడా రకరకాల విషజ్వరాలతో గిరిజన ప్రాంతాలు విలవిల్లాడుతున్నాయి. గిరిజనులు ఎన్ని ఇక్కట్లుపడుతున్నా రాజకీయాల అవసరాల కోసమే తపన పడుతున్నారు తప్ప త్రికరణశుద్ధిగా వారి అభ్యున్నతికి ప్రయత్నాలు చేయడం లేదనేది అందరికీ తెలిసిందే. ప్రతిపక్షంలోఉన్న నాయకులు గిరిజన ప్రాంతాలకు వెళ్లి వారిని కలుసుకొని పరామర్శించడం, అలాగే అధికారంలో ఉన్నవారు అంతగా పట్టించుకోవడం పరిపాటిగా మారిపోయింది. గతంలో గిరిజన ప్రాంతాల్లో ప్రజ్వరిల్లిన విషజ్వరాలకు బలైన గిరిపుత్రుల గురించి మీడియా ఎన్నోసార్లు ఎలుగెత్తిచాటాయి. అవన్నీ అభూత కల్పనలేనని మీడియాపైనే ఆనాటి పాలకులు విమర్శలు గుప్పించారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్ననేతలు చేసిన హడావుడి అంతాఇంతా కాదు. తాము అధికారంలోకి వచ్చి గిరిజన ప్రాంతాల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామని హామీలిచ్చారు. అధికారంలోకి రాగానే పాతనేతలు పాత పాటలే పాడుతున్నారు. ఇతర విషయాలు ఎలా వున్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలు నిర్లక్ష్యం చేయడం ఏ మాత్రం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయంలోప్రత్యేక శ్రద్ధ వహించి కనీసం వారికి కేటాయించిన నిధులువారికే అందేలా చూడడంలో కూడా పాలకులు విఫలమవుతున్నారు. గతంలో గిరిజనులకు కేటాయించిన నిధులు గిరిజనేతరులకు తరలిస్తున్నారనే ఆరోపణలు రావడం, అందులో కొంతమేరకు నిజం ఉండడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1970లో సాంఘిక సంక్షేమశాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీమ్‌రావ్‌ను తొలి సంక్షేమ శాఖ మంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలనపడి ఉన్న హేమండార్ఫ్ నివేదికలోని సిఫార్సులను అమలు చేసేందుకు నడుం బిగించారు. అందులో భాగంగానే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలు ఏర్పాటు చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటిడిఏల ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించడం ప్రారంభించారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను పెద్దఎత్తున నియమించారు. కానీ వారిని అక్కడికి పంపడంలో నేటికీ అంతగా సఫలీకృతంకాలేకపోతున్నారు.దీనికితోడు సరఫరా అవుతున్న మందుల్లో అధికశాతం నాసిరకం ఉండడంతో రోగాలు తగ్గక నమ్మకం సన్నగిల్లి గిరిజనులు నాటువైద్యంవైపు మొగ్గుచూపుతున్నారు. ఇప్పటికీ పసర్లతో వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకోవడమే కాదు కొన్నిసార్లు ప్రాణాలకు కూడా ముప్పు తెచ్చుకుంటున్నారు. దేశవ్యాప్తంగా కూడా పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. 2011 లెక్కల ప్రకారం దేశంలో పదకొండు కోట్ల మంది గిరిజనులున్నారు.గిరిజన ప్రాంతాల్లో మలేరియా నియంత్రణ, పోషకాహారలోపం, శిశుమరణాలు, మానసిక ఆరోగ్యసమస్యలు, కుటుంబ నియంత్రణ వ్యసనాలు, ఆరోగ్యంపై అవగాహన పెంపు వంటివాటిపై అభయబంగ్ కమిటీ చేసిన సిఫారసులను అమలుకు ఇప్పటికైనా పాలకులు దృష్టిపెట్టాలి.

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు, అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.



ఫిలిప్ మాసింగర్

## ప్రజావాక్కు



### విషాదానికి బాధ్యులెవరు?

**యూపిలో** జరిగిన తొక్కిసలాటలో 120మందికిపైగా అమాయక ప్రజలు మృతి చెందడం విచారకరం. దీనికి బాధ్యత ఎవరిది?అటువంటి సభలకు అనుమతి ఇచ్చింది ఎవరు? ఆ సదరు బాబా జరిగిన ఘోరానికి బాధ్యత వహిస్తారా?పోయిన ప్రాణాలను తిరిగిఇవ్వగలరా? ప్రజల విశ్వాసాలపై నమ్మకాలపై ఉన్న ప్రేమ వారి ప్రాణాలపై లేదా? వారికి కనీస సదుపాయాలు లేకుండా ఇష్టానుసారంగా, వేలాదిమంది భక్తులను ఎలా రప్పించారు. ఇకనైనాఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలి. ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాలి. సభలకు తగిన వసతులు కల్పించి ఆపై ప్రవచనాలు చెప్పాలి. ఇటువంటి దురదృష్ట సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### మత్స్యరాశులకు ముప్పు

**సముద్రవ్యర్థాలు** మత్స్యరాశులకు ముప్పుగా పరిణమిస్తున్నాయి. చేపల వేటకు సముద్రంలోకి వెళ్లే మత్స్యకారులు, బోటు ఆపరేటర్లు తమ వెంట తీసుకెళ్లే ప్లాస్టిక్ వ్యర్థాలు, తెగిన వలలను సముద్రజలాల్లోనే పడేస్తున్నారు. నీటిపై తేలియాడేపాలిథిన్ సంచులు,ప్లాస్టిక్ సీసాలు,వలలు ముక్కలు సముద్ర జీవులకు శాపంగా మారుతున్నాయి. తెగిన వలల్లో చిక్కుకొని తాబేళ్లు,పీతలు, చేపలువంటి జీవరాశులు మృత్యువాతపడుతున్నాయి. సముద్ర వ్యర్థాల కారణంగా మత్స్య సంపద ఐదుశాతం మేర తగ్గే అవకాశం ఉంది. సముద్ర తీర ప్రాంతానికి కొట్టుక పర్యాటకులు సముద్ర కాలుష్య నివారణకు బాధ్యతగా వ్యవహరించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆగిపోయిన పింఛన్ల మాటేమిటి?

**ఆంధ్రప్రదేశ్‌లో** ఏడువేల పింఛను ఇవ్వడం అపూర్వం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున చేయలేదు. ప్రభుత్వంఅర్హులైన అందరికీ పింఛన్‌అందిస్తోంది. బాగానే ఉంది. మరి పింఛన్ అర్హత ఉండి గతంలో కొన్ని నెలల పాటు తీసుకోకపోయిన వారిపింఛన్ ఆగిపోయింది. అటువంటి వారికి ఏ నిబంధన లేకుండా పునరుద్ధరించాలి. చాలామంది అనారోగ్యంతో, లేకపోతే ఊర్లో ఉండకపోవడంతో వారి పింఛన్లు బ్లాక్ అయ్యాయి. పింఛన్ ఐడి ఉన్న వాళ్లను అర్హులుగా చేయాలి.

-కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి

### కొత్త చట్టాలతో న్యాయం జరిగేనా?

**కొత్త చట్టాలతో** న్యాయం జరిగేనా అనేది మంచి అనుమానం రేకెత్తించింది. బ్రిటిష్‌కాలం నాటిచట్టాలు మార్చి స్వదేశీ చట్టాలతో కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక మార్పు తెచ్చింది. ఇవి ఎంతవరకు ప్రజలకు న్యాయం చేస్తాయో ముందు ముందు తెలుస్తుంది. కానీ వైద్య వృత్తిలో ఉన్న వైద్యులకు మాత్రం ఆ చట్టంమెడమీద కత్తిలాగ ఉంది. సమాజంలో జరిగే నేర హత్యలకు, డాక్టర్ చికిత్ససమయంలో జరిగిన మరణాలకు ఎలాంటి బేధం ఈ కొత్త చట్టంలో లేదు. అది కూడా హత్యలాగ చట్టం చూస్తుంది. కానీ శిక్ష వేరు. ఏ వైద్యుడు అయినా రోగి రోగాన్ని నయం చేయడానికి ప్రయత్నించి ప్రాణం నిలబెడతాడు. ఈ సేవలోఎంతప్రయత్నం చేసినప్పటికీ అనుకోకుండా వివిధ కారణాలవల్ల మరణం సంభవిస్తే అది హత్య ఎలావుతుంది?ఒకవేళ ఏదైనా నిర్లక్ష్యం ఫిర్యాదు ఉంటే ఒక నిపుణుల కమిటీ ఏర్పరచి వారి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవచ్చు. కానీ హత్యగా పరిగణించవద్దు. కానీ ఈ విషయం కొత్త చట్టంలో లేదు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరివీధి, నల్గొండ

### ధరలు తగ్గించాలి

**నిత్యావసర** సరుకుల ధరలు పెరగడంతో ప్రజలు తీవ్రంగా అవస్థలు పడుతున్నారు.ఒకపక్క ఇంటిఅద్దెలు,మరోపక్క పిల్లల చదువులు, ఇంకోపక్క అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు.ఇక గ్రామాల్లో ఉపాధి లేక నగరాలకు వలసొచ్చిన వేతనజీవులు అధికధరలతో పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. గతంలో రేషన్ దుకాణాల్లో కొన్నిసరుకులు అందచేసే వారు కాగా,గత కొన్ని నెలలుగా కేవలం బియ్యంమాత్రమే ఇస్తున్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిత్యావసర సరుకుల ధరలను తగ్గించేందుకు కృషి చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అవగాహన కల్పించాలి

**మనిషి** ఎవరైనా జీవిత కాలంలో కలిగితే ధనం లేక సేవను దానంచేయగలరు.లేదామరణాంతరం దేహంలోఏదైనా భాగం, లేదా పూర్తి దేహం దానం చేయడం ఒక అపూర్వ త్యాగం. ప్రమాదాల్లో అవయవాలు దెబ్బతిన్నవారికి వేరొకరి అవయవం ద్వారా జీవించడం వైద్యుల ప్రతిభ, దానంచేసిన వ్యక్తి గొప్పతనం.సరైన సమయంలో దొరక్క ఎన్నో ప్రాణాలు పోతున్నాయి. రోగి బంధువులకు అవగాహన కల్పించడం, అవసరాన్ని ప్రజల్లో చైతన్యం కలిగించడం సామాజిక బాధ్యత.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ముఖ్యమంత్రుల సమావేశం శుభసూచకమే

***భద్రాచలం టీన్ గార్బేజ్ వేయడానికి కూడా స్థలం లేని విధంగా ఆ చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న మండలాలు తీసుకున్నారని అందువల్ల ఆ సమస్య ఈ ముఖ్యమంత్రుల సమావేశంలో పరిష్కరింపబడాలని వారి బిఆర్ఎస్ పార్టీ తరపున కోరారు. ఎప్పుడో పదేళ్ల కిందట కేంద్రం పరిష్కరించిన సమస్య (ఏడు మండలాలు కలపడం పోలవరం ప్రాజెక్టుతో ముడిపడి ఉంది) ఇప్పుడు ఏ విధంగా తిరగదోడటం జరుగుతుందో అంతుచిక్కటం లేదు. ఏది ఏమైనప్పటికిని ఇరు పక్షాల ముఖ్యమంత్రులు చర్చలద్వారా అప్పులు, ఆస్తుల పంపకాలతోబాటు జలాల పంపిణీని ఒక కొలిక్కితెస్తే రెండు రాష్ట్రాలకు మంచి జరిగినట్లవుతుంది. ఏ విధంగా ఇద్దరు నాయకులు ఈ విషయంలో ముందడుగు వేస్తారో వేచి చూడక తప్పదు.***



రావులపాటి సీతారాంరావు

చాలా రోజుల తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జులై 6వ తారీఖున కలవడానికి నిర్ణయించుకోవడం తెలుగు ప్రజలకు మంచి పరిణామంగా భావించక తప్పదు. రెండు తెలుగు రాష్ట్రాలు భౌతికంగా విడిపోయినా మానసికంగా తెలుగువారు కలిసి ఉన్నట్లే లెక్క. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజకీయంగా ఒకప్పుడు బాగా కలిసివున్న వారే! ఆంధ్రప్రదేశ్ విభజనకు ముందు వారిద్దరిదీ గురుశిష్య సంబంధం అని చాలా మంది ప్రస్తావిస్తున్నా, రాజకీయంగా తెలుగుదేశం పార్టీ నుంచి రేవంత్‌రెడ్డి విడిపోయిన తర్వాత తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని తెలంగాణలో సంపాదించుకున్నారు. చంద్రబాబుకు దీటుగా ముఖ్యమంత్రి స్థానంలోకి తెలంగాణలో ఎదిగిన రేవంత్‌రెడ్డి నిర్దిష్టమైన ప్రణాళికతో ముఖ్యమంత్రిని కావాలనే ఏకైక లక్ష్యంతో అలుపెరుగని వీరుడిగా ఆ స్థానాన్ని దక్కించుకోగలిగారు. ఇప్పుడిప్పుడే ఢక్కామొక్కీలను చవిచూస్తున్న యువ నాయకుడు ఎందరో పెద్ద పెద్ద నాయకులకు పుట్టినిల్లు అయిన కాంగ్రెస్‌లో ప్రవేశించి అతి తక్కువ సమయంలోనే గుర్తింపు తెచ్చుకొని, సీనియర్ నాయకులు అసూయపడే విధంగా ముఖ్యమంత్రి స్థానాన్ని పొందటం అద్భుతం అని చెప్పుకోకతప్పదు. ముఖ్యమంత్రిగా పట్టువిడుపులతో పాటు వినయం, స్నేహం, రాజకీయ చతురత అవసరమోస్తే వెరపులేని తెంపరితనం ప్రదర్శిస్తున్న రేవంత్‌రెడ్డి తెలంగాణా కాంగ్రెస్‌లో ప్రస్తుతం ఎదురులేని నాయకుడిగానే స్థానం సంపాదించుకున్న మాట వాస్తవం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిది సుదీర్ఘ రాజకీయ జీవితం. ఎన్నో ఎత్తుపల్లాలు, ఒడిదుడుకులు జయాపజయాలు, విజయాలతోపాటు అవమానాలు ఎదుర్కొన్న అసాధారణ రాజకీయ నాయకుడు చంద్రబాబు. రాజకీయంగా 'ఫినిష్' అనుకున్నప్పుడే 'ఫినిక్స్'లా అందరూ ఆశ్చర్యపడే రీతిలో లేవగలిగే నిజమైన రాజకీయ దురంధరుడు! చంద్రబాబు తెలంగాణలో రేవంత్‌రెడ్డి ఉన్నప్పుడే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి కావటం శుభపరిణామంగా తెలుగువారి అభ్యున్నతిని కోరేవారు భావిస్తున్నారు. జులై ఆరున వారిద్దరూ కలిసినప్పుడు చర్చకు వచ్చే విషయాలు చాలా ఉన్నాయి. చాలా సంవత్సరాలు అంటే విడిపోయిన తర్వాత పదేళ్ల నుంచి కొరుకుడు పడని, పరిష్కరించబడని సమస్యలుగానే ఉన్నాయి.మొదటిది ఆస్తులు-అప్పుల పంపకం.విడిపోయినప్పుడు కుటుంబ సభ్యుల మధ్య వచ్చే సమస్యలాంటిదే రాష్ట్రాలు విడిపోయినప్పుడు ఈ సమస్య వచ్చి పడింది. షెడ్యూల్ తొమ్మిది, పదిలో సంస్థల పంపకం ముఖ్య సమస్యగా మారింది. షెడ్యూల్ తొమ్మిది కింద 91, షెడ్యూల్ పది కింద 142 సంస్థలను పంచుకోవాలి. (ఎ.పి రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం) ఇవికాక 12 మరికొన్ని సంస్థ



లు ఈ యాక్ట్‌లో పేర్కొనబడనవి కూడా ఉన్నాయి పంపకాలకు సుమారు 1.42 లక్షల కోట్లు విలువైన సంస్థలుగా ఎపి ప్రభుత్వం విలువకట్టింది. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇది కేవలం 'నోషనల్ విలువ మాత్రమే' అసలైన విలువ తక్కువని చెబుతున్నది. ఈ సందర్భంగా వేసిన షీలాబేడీ కమిటీ 91 సంస్థలలో 89 సంస్థల పంపకాల విషయంలో కొన్ని ప్రతిపాదనలు సమర్పించింది. కానీ వాటి విషయంలో రెండు రాష్ట్రాలూ ఒక నిర్ణయానికి రాలేకపోయినాయి. ఎపి ప్రభుత్వం ఆమె సూచనలను తు.చ తప్పకుండా ఒప్పుకోవాలని చెబుతుంటే రీఆర్గనైజేషన్ యాక్ట్‌కు విరుద్ధంగా ఆ సూచనలు ఉన్నాయని అందుకు ఒప్పుకోము అని తెలంగాణా ప్రభుత్వం చెబుతున్నది. పవర్ బకాయిల విషయంలో కూడా రెండు ప్రభుత్వాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. ఎవరు ఎంత చెల్లించాలన్న విషయంలో మల్లగుల్లాలు పడుతూనే ఉన్నాయి. కేంద్రహోంమంత్రిత్వ శాఖ ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం 6,740 కోట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించింది. కృష్ణా, గోదావరి నదుల జలాలను పంచుకోవటంలో కొంత భేదాభిప్రాయాలున్నా, ఇరుపక్షాలు కొన్ని విషయాల్లో ఈ సందర్భంగా ఒడంబడికలు తమంతట తామే చేసుకున్నాయి. ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ బైఫర్కేషన్ విషయంలో కేంద్ర హోం మినిస్ట్రీ సమస్యను పరిష్కరించగలిగింది. 12.5 లక్షల ఉద్యోగస్తులను పంచుకోవడం, కమల్‌నాథన్ కమిటీ సూచనల మేరకు జరిగింది. కొద్దిమంది ఉద్యోగస్తుల పంపకం మాత్రమే మిగిలి ఉంది. ఇద్దరు ముఖ్యమంత్రుల మీటింగ్ మంచి వాతావరణంలో జరిగే అవకాశం ఉన్నప్పటికినీ, వారు కలవబోయే ముందు పూర్వ తెలంగాణ మంత్రి హరీష్‌రావు ఒక ప్రధాన విషయాన్ని వారి ముందుఉంచారు. ఏడు మండలాలు, లోయర్ సీలేరు, విభజన చేసినప్పుడు కలిపినవి తిరిగి రేవంత్‌రెడ్డి వెనక్కి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. ఏడు మండలాలు (తెలంగాణకు చెందినవి) 460 ఎమ్‌డబ్ల్యు లోయర్ సీలేరు హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు మే 29, 2014లో ఆర్డినెన్సు ద్వారా ఎపిలో కలపటం జరిగింది. అప్పట్లోనే సియం ఎలక్ట్ చంద్రశేఖర్‌రావు గట్టిగా ఈ చర్యను వ్యతిరేకించారని, తెలంగాణకు నష్టం జరిగే రీతిలో ఆర్డినెన్సు తేవటం వల్ల మే30 నాడే తెలంగాణ బంద్‌కు పిలుపు ఇచ్చి తమ వ్యతిరేకతను వెల్లడించారని హరీష్‌రావు పత్రికలవారికి చెప్పటం జరిగింది. ఎన్‌డియే కూటమిలో టిడిపి భాగస్వామి కాబట్టి ఎపి ముఖ్యమంత్రి ఆవిధంగా కేంద్రాన్ని ఒప్పించి తెలంగాణకు మేలు చేకూర్చాలని కూడా ఆయనమీడియా సమక్షంలో కోరారు. భద్రాచలం టీన్ గార్బేజ్ వేయడానికి కూడా స్థలం లేని విధంగా ఆ చుట్టుపక్కల గ్రామాలు ఉన్న మండలాలు తీసుకున్నారని అందువల్ల ఆ సమస్య ఈ ముఖ్యమంత్రుల సమావేశంలో పరిష్కరింపబడాలని వారి బిఆర్ఎస్ పార్టీ తరపున కోరారు. ఎప్పుడో పదేళ్ల కిందట కేంద్రం పరిష్కరించిన సమస్య (ఏడు మండలాలు కలపడం పోలవరం ప్రాజెక్టుతో ముడిపడి ఉంది) ఇప్పుడు ఏ విధంగా తిరగదోడటం జరుగుతుందో అంతుచిక్కటం లేదు. ఏది ఏమైనప్పటికిని ఇరు పక్షాల ముఖ్యమంత్రులు చర్చలద్వారా అప్పులు, ఆస్తుల పంపకాలతోబాటు జలాల పంపిణీని ఒక కొలిక్కి తెస్తే రెండు రాష్ట్రాలకు మంచి జరిగినట్లవుతుంది. ఏ విధంగా ఇద్దరు నాయకులు ఈ విషయంలో ముందడుగు వేస్తారో వేచి చూడక తప్పదు. ●

# సూడాన్‌లో కరవుకు బాధ్యులెవరు?

డి.జె.మోహనరావు

తినడానికి తిండి దొరకక చెట్ల ఆకులను తింటున్న మనుషులు. సూడాన్ దేశంలో ప్రస్తుతం వాస్తవ పరిస్థితికి నిదర్శనం. దీనికి కారణం ఇద్దరు వ్యక్తుల మధ్య ఆధిపత్యపోరు. వీరిలో ఒకరు సూడానీస్ మిలటరీ అధిపతి జనరల్ అబ్దెల్‌ఫత్తా బుర్హాన్ కాగా, మరొకరు ర్యాపిడ్‌సపోర్ట్ ఫోర్స్‌కు అధిపతిగా ఉన్న మహ్మద్ హమ్దాన్ దగాల. ఈ ఆధిపత్యపోరు ఏప్రిల్ 2023లో పెద్దఎత్తున సంఘర్షణగా మారి సూడాన్ పౌరులు తీవ్ర కరవు కోరల్లో చిక్కడానికి కారణమయింది. ఈ సంఘర్షణలో కనీసం 15,500 మంది మరణించారని అంతర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. గత పధ్నాలుగు నెలల నుండి జరుగుతున్న విధ్వంసకర సంఘర్షణ, పెరుగుతున్న ప్రజల స్థానభ్రంశం, నిధులలో అంతరాయంతోపాటు మానవతా సహాయం అందుబాటుపై వీరి తీవ్రమైన ఆంక్షలు మూలంగా సూడాన్‌లోని పంట ఉత్పత్తి ప్రాంతాలైన డార్ఫర్, కోర్డోఫాన్,ఖార్టూమ్, అల్జజీరా ప్రాంతాలలో అత్యంత ఘోరమైన కరవు తాండవిస్తుంది. వ్యాపార మార్కెట్లు, మానవతా సహాయ గిడ్డంగులను దోపిడీ చేయడం ఆహార కొరతకు మరింత దోహదం చేసింది. సంఘర్షణ మూలంగా సూడాన్లో ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్య రికార్డుస్థాయిలో పెరిగింది. ఊహాతీతమైన నిష్పత్తిలో ఆకలి సంక్షోభం ఉంది. సూడాన్ తీవ్రస్థాయిలో ఆహార అభద్రతను ఎదుర్కొంటోంది. ప్రతిరోజు లక్షలాది నప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాది ప్రజలకు తగినంత ఆహారం అందుబాటులో లేదు. వ్యవసాయోత్పత్తిపై ప్రభావం చూపుతోంది. వేలాది మంది రైతులు మరణిస్తున్నారు. ఆహార వ్యవస్థలు దిగజారాయి. ఆహార మార్కెట్లు ఖాళీగా ఉంటున్నాయి. అధిక ఆహార ధరలు, తక్కువ కొనుగోలుశక్తి మానవతా అవసరాలను పెంచుతున్నాయి. పంటలు పండించగల ప్రజల సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఇంధన ధర పెరుగుతోంది. దక్షిణ సూడాన్‌లో అవసరాలుఎక్కువగా ఉన్నాయి.ప్రజల ఆదాయాలపై ప్రభావంచూపింది. సూడాన్ 'బ్రెడ్ బాస్కెట్', అల్‌జాజిరా రాష్ట్రానికి సంఘర్షణ విస్తరించడం వలన ఐదులక్షల మందికిపైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. గత సంవత్సరంలో చాద్‌కు వచ్చిన ఆరు లక్షలతో కలుపుకొని చాలా మంది ప్రజలు సూడాన్ నుండి పొరుగు దేశాలకు పారిపోయారు. ఇప్పుడు సూడాన్ పొరుగు దేశాలు పెరుగుతున్న శరణార్థుల సంక్షోభం, సరిహద్దుల్లో సంఘర్షణల ప్రమాదం రెండింటినీ ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచంలో ఏయే దేశాలలో మానవతా సంక్షోభాలు ఎక్కువగా ఎదుర్కొనే అవకాశాల్ని విశ్లేషించే అంతర్జాతీయ రెస్క్యూ కమిటీ ఎమర్జెన్సీ వాచ్ లిస్టులో సూడాన్ మొదటి స్థానంలో ఉంది.సూడాన్లో పెరుగుతున్న సంఘర్షణ, సామూహిక స్థానభ్రంశం, ఆర్థిక సంక్షోభం, ఆరోగ్యసంరక్షణ సేవల పతనం కారణంగా సూడాన్ అగ్రస్థానంలో నిలవడానికి కారణాలుగా ఉన్నాయి. సూడాన్ సంఘర్షణకు ముందే దీర్ఘకాలిక రాజకీయ అస్థిరత, ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా 1.58 కోట్ల మందికి మానవతాసహాయం అవసరమైంది. ఈ సంఘర్షణ ఈ పరిస్థితులను మరింత తీవ్రతరం చేసింది. దాదాపు వీరి సంఖ్యసూడాన్ జనాభాలో (2.50 కోట్ల) సగానికిపైగా అవసరంలో ఉన్నారు. ఏప్రిల్ 2023నుండి జరిగిన క్రూరమైన సంఘర్షణ కోట్ల మంది ప్రజలు తమఇళ్లను వదిలిపారిపోయేలా చేసింది. జూన్ 2024 నాటికి స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య దాదాపు 1.2 కోట్లకు చేరుకుంది. సంఘర్షణ చెలరేగడానికి ముందే విపరీతమైన వాతావరణ షాక్‌లు, సామాజిక,రాజకీయ అశాంతి, పేదరికం, ఆకలి, పెరుగుతున్న ఆహార ధరల కారణంగా సూడాన్ ఇప్పటికే మానవతా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ క్లాసిఫికేషన్ గణాంకాల ప్రకారం సూడాన్‌లో 1.64 కోట్ల మంది పిల్లలు తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. వీరిసంఖ్య గత ఆరు నెలల్లో రెట్టింపు అయింది. దాదాపు 75 శాతం మంది పిల్లలు ఇప్పుడు రోజువారీ ఆకలితో అలమటిస్తున్నారు. పిల్లల్లో పోషకాహార లోపం ఎక్కువగా ఉంది. సుమారు 25 శాతం మంది ఎత్తుకు తగిన బరువు లేరు. సేవ్ ది చిల్డ్రన్ అంచనా ప్రకారం ఇది డిసెంబర్‌లో 83.36 లక్షల నుండి 1.635 కోట్ల మంది పిల్లలకు పెరిగింది. తగినంత ఆహారం లేకపోవడం పోషకాహార లోపానికి దారితీస్తుంది. ఇది పిల్లల ఆరోగ్యం అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రభావాలను చూపించడమే కాకుండా కొన్ని పరిస్థితుల్లో చావుకు కూడా కారణం కావచ్చు.సూడాన్ దేశవ్యాప్తంగా గ్రేటర్ డార్ఫర్, సౌత్ నార్త్ కోర్డోఫాన్, బ్లూనైల్, అల్జాజీరా, ఖార్టూమ్‌లతోసహా పది ప్రాంతాలలో 7.55 లక్షల ప్రజలు ఐదవ దశ విపత్తు పరిస్థితుల్లో ఉన్నారని ఐపిసి చెప్తుంది. ఈ పధ్నాలుగు ప్రాంతాలలో నివాసితులు, యుద్ధబాధితులు, శరణార్థులను కరవు ప్రమాదం బెదిరిస్తుంది. వీరిలో 3.55 లక్షల మంది పిల్లలు ఉంటారని సేవ్ ది చిల్డ్రన్ అంచనా వేసింది. సూడాన్లో కరవు నివారణకు అంతర్జాతీయ సమాజం మానవతా దృక్పథంతో ఆహార ధాన్యాలు, నిత్యావసరాలు, పిల్లలకు కావలసిన పాల ప్యాకెట్లు, పోషకాహార పదార్థాలు అందచేయాలి. ●

# విద్యార్థుల్లో లోపిస్తున్న అభ్యసన సామర్థ్యాలు



వాసిలి సురేష్

ఇటీవల కేంద్ర విద్యాశాఖ నిర్వహించిన 'న్యాస్' సర్వేలోని వివరాలను వెల్లడించింది.ఈసర్వే ద్వారా దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యార్థుల్లో ప్రమాణాలు లేవని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రాథమిక విద్యలో ప్రగతి లోపించినట్లు తెలుస్తోంది. విద్యార్థులు ఐదో తరగతికి వచ్చినా సరిగ్గా చదవలేని, రాయలేని స్థితిలో ఉన్నారని వెల్లడయింది. గణితంలోఅయితే విద్యార్థులు మరీ వెనుకబడిపోతున్నారని కూడా తెలుస్తోంది. రెండేళ్ల కిందట ఏర్పరుచుకున్న లక్ష్యాల సాధనలో ఎటువంటి మార్పు కన్పించలేదు. విద్యార్థుల విద్యాప్రమాణాలు లోపించడానికి దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరతే అని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యలో విద్యార్థుల ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేవని కేంద్ర విద్యాశాఖ పేర్కొంది. అన్ని రాష్ట్రాల్లో ఈ లోపం కనిపిస్తోందని దీన్ని అధిగమించేందుకు కసరత్తు అవసరమని తెలిపింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. 2026నాటికి దశలవారీగా ప్రమాణాలు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చిన రాష్ట్రాలు, ఆ దిశగా అడుగులు వేయలేదని అసంతృప్తి వ్యక్తం చేసింది. కేంద్రం ప్రతీ రెండేళ్లకోసారి నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (న్యాస్)ను నిర్వహించి ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థుల ప్రమాణాలను పరిశీలిస్తుంది. అలా తాజాగా చేపట్టిన సర్వేలో తేలిన అంశాలను వెల్లడించింది. విద్యార్థుల్లో కనీస అభ్యసన స్థాయిలు కూడా ఉండటం లేదు. ప్రతి విద్యార్థికి ఐదో తరగతికి చేరేసరికి చదవడం, రాయడంతోపాటు సబ్జెక్టుల్లో ప్రాథమిక అవగాహన అవసరం.ఇది తేల్చేందుకు కేంద్ర విద్యాశాఖ సర్వేలో 28 అంశాలపై స్వల్పస్థాయి ప్రశ్నలు ఇచ్చింది. విద్యార్థుల్లో 56-68 శాతం మంది 50 శాతం ప్రశ్నలకే సమాధానం ఇచ్చారు. గణితంలో అయితే 70శాతం మంది విద్యార్థులు30 శాతం ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేకపోయారు. 8వ తరగతి విద్యార్థులు కూడా గణితంలో 37 శాతం ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వలేకపోతున్నట్టు సర్వేలో గుర్తించారు. ప్రాంతీయ భాషల్లో రాయడం, చదవడంలోనూ విద్యార్థులు వెనుకబడి ఉన్నారు. ఈ కేటగిరిలో కనీసంసగం ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వగలిగినవారు 53 శాతం మంది మాత్రమే. చాలా రాష్ట్రాల్లో 13.85శాతం మంది 8వ తరగతి వచ్చేసరికి బడి మానేస్తున్నారని దీన్ని కనీసం ఆరుశాతానికి తగ్గించాలని రాష్ట్రాలకు కేంద్రం టార్గెట్ పెట్టింది. రెండేళ్ల క్రితం సర్వే చేసిన సమయంలో కేంద్రం అన్ని రాష్ట్రాల విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించింది. కనీసం 50శాతం, ఆపైన ప్రశ్నలకు సరైన సమాధానం రాసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించింది. ఆ సమయంలో ఆ తర్వాత ఐదేళ్లలో వందశాతం లక్ష్యాన్ని చేరుకుంటామని రాష్ట్రాలు హామీఇచ్చాయి. కానీ ఇప్పటివరకు పెద్దగా మార్పు మొదలైనట్టు కనిపించలేదని కేంద్రం భావిస్తోంది.



ఈ నేపథ్యంలో మరోమారు కొత్త లక్ష్యాలను నిర్దేశించే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు. పిల్లల్లో ప్రమాణాలు పెరగకపోవడానికి పాఠశాలల్లో టీచర్ల కొరతే కారణమని అధికారులు అంటున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో కూడా కరోనా తర్వాత నాణ్యమైన టీచర్లు దొరికే పరిస్థితి లేక సమస్యగా మారిందని విశ్లేషిస్తున్నారు. ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు లోపించడానికి కారణాలు ఏమి ఉండవచ్చు అంటే? గత ప్రభుత్వం కొత్త పాఠ్యపుస్తకాలు, వాటికి అనుగుణంగా ప్రాథమికదశలో వర్క్‌బుక్స్ తీసుకురావడం జరిగింది. దీంతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల్లోని అభ్యాసాలను, వర్క్‌బుక్స్‌లో అభ్యాసాలను చేయించాల్సి వచ్చింది. దీంతో ఉపాధ్యాయుల మీద, విద్యార్థుల మీద భారం అధికమైంది. దీనికితోడు రాష్ట్ర స్థాయి విద్యాశాఖ అధికారులు, స్థానిక జిల్లాస్థాయి, మండల స్థాయి విద్యాశాఖ అధికారులు స్కూళ్లలో తనిఖీలు నిర్వహించి విద్యార్థులు పుస్తకాలు, వర్క్‌బుక్స్, నోటు పుస్తకాలు ఎంతవరకు పూర్తిచేశారో పరిశీలించారు. పూర్తి చేయించని ఉపాధ్యాయులపై సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులు ఇలా ఎన్నోచర్యలు తీసుకున్నారు. కానీ క్షేత్రస్థాయిలో విద్యార్థుల, ఉపాధ్యాయుల పనిఒత్తిడి వైపు నుంచి ఆలోచన చేయలేదు. రాష్ట్రంలో అత్యధికప్రాథమిక పాఠశాలల్లో ఒకరులేదా ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నాయి. ఇటువంటి సందర్భంలో పూర్తిస్థాయిలో పుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్‌లో అభ్యాసాలు చేయించడం సాధ్యం కాని పని అని అందరికీ తెలిసిందే. కానీ క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాల్లోని అంశాలు అర్థమయినా కాకపోయినా యాంత్రికంగా పుస్తకాల, వర్క్‌బుక్స్ అభ్యాసాలను పూర్తి చేసి అధికారుల తనిఖీలనుంచి బయటపడేందుకు శ్రమించాల్సి వచ్చింది. దీంతో విద్యార్థులో నామమాత్రంగా కేవలం పరీక్షలు నిర్వహించి పూర్తిచేశారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి అవసరమైన చర్యలు తీసుకోలేకపోయారు. అంతేకాకుండా పాఠ్యపుస్తకాల్లో తెలుగు, ఇంగ్లీషు రెండు భాషల్లో పాఠాలు ఉండటం అదే విధంగా రెండుభాషల్లో పాఠాలకు చెందిన అభ్యాసాలు పూర్తిచేయాల్సి రావడంతో పిల్లలపై అధికఒత్తిడి ఏర్పడింది. అదే విధంగా మూడవ తరగతి నుంచి విద్యార్థులకు టోఫెల్‌లో శిక్షణ దానికి సంబంధించిన పరీక్షలు, లెర్న్ ఏ వర్డ్ పేరుతో ఇంగ్లీషుపదాలు నేర్పించడం వీటన్నింటి వల్ల ప్రాథమిక దశలో పిరియడ్లు, బోధనా సమయం, పనిదినాలు సరిపోలేదు. రేషనలైజేషన్ పేరుతో ఉపాధ్యాయ పోస్టులు తీసేయడం జరిగింది. కొత్త డిఎస్సీ కానీ, ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయడం జగరకపోవడంతో ఉన్న ఉపాధ్యాయులపై అధికఒత్తిడి ఏర్పడింది. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి తగిన శిక్షణ ఇవ్వడానికి సమయం లేకపోయింది. ఇప్పటికైనా ఉపాధ్యాయులు తాము స్వేచ్ఛగా తమ ఫ్రీస్టైల్‌లో బోధించడానికి, కనసీ అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి స్వేచ్ఛను కలిగించాలి. పనిఒత్తిడి తగ్గించాలి. ఉపాధ్యాయులపై బోధనేతర పనుల ఒత్తిడి తగ్గించాలి. ఉపాధ్యాయులు సిలబస్, పాఠ్యపుస్తకాలతో సంబంధం లేకుండా విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి అవసరమైనఏర్పాట్లు, చర్యలు తీసుకునేలా ప్రభుత్వం చూడాలి. ●

# బీహార్‌లో కుప్పకూలిన మరో వంతెన



## పక్షంరోజుల్లో కూలిపోయిన పది వంతెనలు

**రాంచి, జులై 4:** బీహార్‌లో మరో వంతెన కుప్ప కూలింది. సారన్ జిల్లాలో గురువారం గండకినదిపై నిర్మించిన ఈ బ్రిడ్జి ఒక్కసారిగా కూలిపోయింది. 15 ఏళ్లక్రితం స్థానిక అధికారులు ఈ వంతెనను నిర్మించారు. బనేయపూర్ బ్లాక్‌లో గండకి నదిపై నిర్మించిన ఈ వంతెనతో ఒక్క పక్షంరోజుల్లో పది వంతెనలు బీహార్‌లో కూలిపోయాయి. వరుసవెంబడి ఇలా వంతెనలు కూలిపోవడంపై నిర్మాణంలో ఉన్న నాణ్యతపై సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ముందురోజే సివాన్ జిల్లాలో రెండు వంతెనలు కూలిపోయాయి. మరుసటిరోజే మళ్లీ మరో వంతెన కూలిపోవడం వెనుక నిర్మాణంలో ఉన్న అవినీతే నని స్థానికులు నిరసన వ్యక్తంచేసారు. ఇటీవలికాలంలో ఈ వంతెన సమీపంలోనే పూడిక తీతపనులుచేసినట్లు చెపుతున్నారు. అయితే అదొక్కటే కారణం కాదని కూడా తెలుస్తోంది. ముందురోజే సారన జిల్లాలోనే జనతాబజార్‌ప్రాంతంలో ఒకటి, లాహ్లద్‌పూర్ ప్రాంతంలో మరోటి వంతెనలు కూలిపోయాయి. ఈచిన్న వంతెనలు కూలిపోవడానికి భారీ వర్షాలే కారణం అయి ఉండవచ్చున్న వాదన కూడా అధికారులు, స్థానికులు లేవనెత్తుతున్నారు. సివాన్, సారన్; మధుబని, అరారియా, తూర్పుచంపారన్; కిషన్‌గంజ్ జిల్లాల్లో మొత్తం గడచిన 16 రోజుల్లో పది వంతెనలు కూలిపోయాయి. ఈ సంఘటనలపై డిప్యూటి సిఎం సామ్రాట్‌చౌదరి మాట్లాడుతూ అన్ని పాతవంతెనలను సర్వేచేయాలని ఆదేశించినటు తెలిపారు.

వెంటనే మరమ్మతులు చేయాల్సి నవాటికి చేయాలని కూడా చెప్పామన్నారు. ముఖ్యమంత్రి కూడా సంబంధిత శాఖలను తక్షణమే వాటి నిర్వహణ ప్రణాళికలు అంచేయాలని ఆదేశించారని, వంతెనలతోపాటు కాజ్‌వేలను కూడా చూడాలనిచెప్పారన్నారు. ఈ వంతెనలు కూలిపోవడంపై ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ దర్యాప్తునకు ఆదేశించారని నిందితులుగా తేలినవారిపై కఠిన చర్యలు తప్పవని సామ్రాట్ చౌదరి చెప్పారు. గతనెల 18వ తేదీనుంచి చూస్తే 12 వంతెనలు కూలిపోయాయయని ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌తోపాటు సమాచారం తెలిసినా కూడా ప్రధానిమోడీ మౌనంగా ఉన్నారని సుపరిపాలన, అవినీతి రహిత పాలన ఎంతవరకూ వచ్చిందని, రాష్ట్రప్రభుత్వంలోని ప్రతిశాఖలోను అవినీతి ఏస్థాయిలో జరుగుతుందో ఈ వంతెనలు స్పష్టంచేస్తున్నాయని ఆర్జేడి నేత తేజస్వియాదవ్ అన్నారు. రోడ్లు భవనాలశాఖ ఇందుకు సంబంధించి నిర్వహణ ప్రణాళికను సిద్ధంచేసిందని, గ్రామీణ రోడ్ల నిర్మాణశాఖ వెంటనే ఈ ప్రణాళికలు అమలు చేయాలని ఆయన డిమాండ్‌చేసారు.



'మిస్ టీన్ ఇంటర్నేషనల్'లో పాల్గొంటున్న యువతులు గురువారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను సందర్శించిన దృశ్యం



## టీమిండియాను తీసుకువచ్చిన ఎయిరిండియా విమానంపై వివాదం

**న్యూఢిల్లీ,జులై 4:** టి20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియాను భారత్ తీసుకువచ్చిన ఎయిరిండియా విమానంపై ఇపుడు వివాదం చెలరేగుతోంది. భీకర తుఫాను కారణంగా బార్బడోస్‌లో చిక్కుకున్న టీమిండియాను ఎయిరిండియా ప్రత్యేక విమానాన్ని పంపించి బిసిసిఐ వారందరినీ స్వదేశానికి తెచినచంది. ఇపుడు ఈవిమానం వివాదంగా మారింది. ఈ సర్వీసు కేవలంప్రయాణీకులకోసం కేటాయించినదని దాన్ని రద్దుచేసి బార్బడోస్‌కు పంపించినట్లు పలు వార్తలు వచ్చాయి. దీనితోప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తేలింది. అయితే విమానయాన నియంత్రణ సంస్థ డిజిసిఎ పరిగణనలోనికి తీసుకుని నివేదిక ఇవ్వాలని ఎయిర్‌ఇండియాకు ఆదేశాలు జారీచేసింది. దీనిపై ఎయిరిండియా అధికారి స్పందించారు. బార్బడోస్‌కు విమానం పంపడం వల్లప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసి ముందుగానే వారికి తెలిపామన్నారు. అయినాకూడా కొందరు నెవార్క్‌కు వచ్చారని, వారిని న్యూయార్క్‌కు బస్సు లో తీసుకెళ్లామన్నారు. అక్కడినుంచి మరో విమానంలో ఢిల్లీకి చేరేలా ఏర్పాట్లు చేసామన్నారు.



## పవిత్రాగౌడను నా భర్త పెళ్లి చేసుకోలేదు

### పోలీసులకు దర్శన్ భార్యలేఖ!

**బెంగళూరు, జులై 4 :** పవిత్ర గౌడను తన భర్త దర్శన్ పెళ్లి చేసుకోలేదని నటుడి భార్య వెల్లడించారు. ఈ మేరకు బెంగళూరు పోలీసు కమిషనర్‌కు ఆమె లేఖ రాసారు. తన అభిమాని రేణుకాస్వామి హత్యకేసులో అరెస్టయిన కన్నడ నటుడు దర్శన్, అతడి స్నేహితురాలు పవిత్ర గౌడ ప్రస్తుతం పోలీసు కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, విచారణ క్రమంలో పోలీసులు వీరిద్దరిని దంపతులుగా పేర్కొనడం దర్శన్ భార్య విజయలక్ష్మి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమె నటుడి భార్య కాదంటూ పోలీసు కమిషనర్ బి. దయానందకు తాజగా లేఖరాశారు. 'ఇటీవల మీడియా సమావేశంలో పవిత్ర.. దర్శన్ భార్య అంటూ మీరు తప్పుగా ప్రకటన చేశారు. ఆ తర్వాత కర్ణాటక హోంమంత్రి కడా ఇదే మాటఅన్నారు.. విజయలక్ష్మి వివాహమైనప్పటికీ కొంతకాలంగా కన్నడ నటి పవిత్రతో సన్నిహితంగా ఉంటున్నాడు. ఈ క్రమంలోనే తమ బంధానికి పదేళ్ల అంటూ ఇటీవల నటి ఓ వీడియో పోస్ట్ చేసింది. దీంతో వీరి వ్యవహారం తెరపైకి వచ్చింది. ఈ సంబంధం వల్ల విజయలక్ష్మికి అన్యాయం జరుగుతుందని బాధపడిన దర్శన్ అభిమాని రేణుకాస్వామి .. పవిత్ర అశ్లీల సందేశాలు, అసభ్యహెచ్చరికలు చేశాడని పోలీసులు గుర్తించారు. అదే అతడి హత్యకు దారి తీసిందని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ కేసులు వీరిద్దరితోపాటు మరో 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం వీరంతా కస్టడీలో ఉన్నారు. రేణుకాస్వామి హత్య కేసులో అరెస్టయిన కన్నడ నటుడు దర్శన్ , నటి పవిత్రగౌడ సహా పలువురు నిందితలకు జ్యూడీషియల్ కస్టడీ పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. జ్యూడిషియల్ కస్టడీని పొడిగిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది.

# ఆచూకీ లేని బోలేబాబా



## కమిటీ ప్రధాన సేవకుడు, మరో ఆరుగురు అరెస్టు

### ఆచూకీ చెప్పినవారికి లక్ష రూపాయలు రివార్డు

**హత్రాస్(యుపి),జులై 4:** హత్రాస్ తొక్కిసలాట కేసులోపోలీసులు దర్యాప్తు ముమ్మరంచేసారు. సంఘటనకు ప్రధాన బాధ్యుడుగా చెవుతున్న బోలేబాబా ఇప్పటికీ పరారీలోనే ఉన్నారు. ఇప్పటివరకూ నిర్వహణ కమిటీతో సంబంధాలున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టుచేసారు. ప్రధాన నిర్వాహకుడిని పట్టుకునేందుకు లక్ష రూపాయలు రివార్డునుప్రకటించామని ఆలిగఢ్ ఐజి శలభ్‌మాథుర్ తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్టుచేసేందుకు ఎస్ఒజి బృందాలను నియమించామన్నారు. అలాగే సంఘటనా స్థలంలో లభించినాధారాల మేరకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. బాబా పాదధూళి తీసుకుంటే కష్టాలు తొలగిపోతాయని అరెస్టు అయిన వ్యక్తులు తెలిపినట్లు ఐజి చెప్పారు. అరెస్టు అయిన వ్యక్తులంతా సేవలకు పనిచేస్తున్నట్లు తెలిపారని, కమిటీకి అధ్యక్షుడు,సభ్యులు ఉన్నారన్నారు. అవసరమైతే బాబాను కూడా ప్రశ్నిస్తామని చెప్పారు.ఇప్పటివరకూ 121 మంది మృతిచెందారని మృతుల ఆచూకీ గుర్తించినట్లు తెలిపారు. పోస్టుమార్టం ప్రక్రియసైతం పూర్తయిందన్నారు. ఈ ఘటనపై పలు సెక్షన్లకింద కేసునమోదుచేసినట్లు తెలిపారు.

ప్రధాన నిందితుడు మధుకర్‌ను పట్టుకునేందుకు లక్ష రివార్డుప్రకటించామని, త్వరలోనే నాన్ బెయిలబుల్ వారంట్ జారీచేయబోతున్నట్లు చెప్పారు. ఈఘటనలో కుట్రజరిగిందా అన్న కోణంలో కూడా దర్యాప్తుచేస్తామన్నారు. ప్రజలు ఒకేసారి గుంపుగారాగా నిర్వాహకులు అడ్డుకున్నారని, ఆ తర్వాత ఒకేసారి బయటకు రావడంతో ప్రమాదం జరిగిందన్నారు. మహిళలు పిల్లలు ఒకరిపై ఒకరు పడిపోయారన్నారు. భోలేబాబా నేరచరిత్రకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నామని ఐ.జి వెల్లడించారు. అయితే సత్సంగ్‌కు ఆయనపేరుతో అనుమతి తీసుకోలేదని స్పష్టంచేసారు. అయితే భోలేబాబాపేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చామని, ఆయన ఆచూకీ తెలియలేదని, ఆయన్నుకూడా ప్రశ్నించాలని, సూరజ్‌పాల్ అలియాస్ బోలేబాబాను విచారిస్తామని అన్నారు.

సేవాదార్ వేద్‌ప్రకాశ్ మధుకర్ పేరిట అనుమతి తీసుకున్నారని, నిర్వాహక కమిటీ అనుమతి ఉన్ననేపథ్యంలో కమిటీ ప్యానెల్ సభ్యులు అరెస్టుచేసామని ఆలిగఢ్ ఐజి వెల్లడించారు. బోలేబాబా ఆచూకీ తెలిపినవారికి లక్ష రూపాయలు రివార్డుప్రకటించారు. గతంలో లైంగిక వేధింపుల కేసు కూడా నమోదయింది. ఈ వ్యవహారంలో దోషిగాతేలిన ఆయన కొన్నాళ్లు జైలుశిక్షకూడా అనుభవించారు. బయటకు వచ్చాక బాబా అవతారం ఎత్తారు.

# దేవభూమిని వణికిస్తున్న వర్షాలు



## 100 రహదారుల మూసివేత!

**డెహ్రాడూన్, జులై 7 :** ఉత్తరాఖండ్‌లో కురిసిన భారీ వర్షాలకు అక్కడి నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అలకానంద నది ఉప్పొంగడంతో రుద్ర ప్రయాగ వద్ద ఒడ్డున ఏర్పాటు చేసిన 10 అడుగుల శివుడి విగ్రహం నీట మునిగింది. దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదరకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. చంపావత్, అల్మోరా, పిథోర్‌గఢ్, ఉధమ్ సింగ్‌నగర్‌తోపాటు కుమార్ తదితర ప్రాంతాల్లో మరో వారం రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ముందని ఉత్తరాఖండ్ వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. డెహ్రాడూన్, తేహ్రి, హరిద్వార్ తదితర నదీ పరివాహక ప్రాంతాల్లో ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గంగా, అలకనంద, భాగీరథీ, శారద, మందాకిని, కోసి నదుల్లోనీరు భారీగా ప్రవహిస్తోంది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నదులను అనుకొని ఉన్న దాదాపు 100 రహదారులను అధికారులు మూసివేశారు.

గత 24 గంటల్లో అల్మోరాలోని చౌకుతియా ప్రాంతంలో 72.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. లోహఘట్‌లో 59 మి.మీ, చంపావత్‌లో 45మి.మీ, కాశీపూర్‌లో 42 మి.మీ. హల్ద్వానీలో 31మి.మీ వర్షపాతం నమోదైంది. అలకనంద నది ఉప్పొంగడంతో రుద్ర ప్రయాగ్ వద్ద నది ఒడ్డున ఏర్పాటు చేసని 10 అడుగుల శివుడి విగ్రహం నీట మునిగింది. ఈ నేప థ్యంలో అక్కడి వాతావరణ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు అప్రమత్త మయ్యారు.

నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున నదీ తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నైనీతాల్, పౌడీ జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. ఎలాంటి విపత్తు తలెత్తినా ఎదుర్కొనేందుకు సిద్ధంగాఉండాలని అధికారులను జిల్లా మెజి స్ట్రేట్స్ ఆదేశించారు. గంగా, సరయూ నదులు ప్రమాదకర స్థాయికి కొంచెం దిగువన ప్రవహిస్తుండగా.. అలకానంద, మందాకిని భాగీరథీ నదులు ఇప్పటికే ఆ స్థాయిని దాటేశాయి. మరో వైపు గోమని,కాళీ,గౌరీ,శారద నదులు ప్రవాహం కూడా భారీగా పెరుగుతోంది. పలుచోట్ల కొండ చరియలు విరిగిపడటంతో బద్రీనాథ్, యమునోత్రి, ధర్చులా, తవాఘాట్ జాతీయ రహదారులపై రాకపోకలు నిలిచిపోయాయి.

# సందేహం లేదు.. నేనే అధ్యక్ష అభ్యర్థిని



## అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**వాషింగ్టన్, జులై 4:** డెమోక్రాటిక్ పార్టీ తరపున రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేది తానేనని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పష్టం చేశారు. పోటీ నుంచి వైదొలగాలని తనపై ఎలాంటి ఒత్తిడి లేదని తెలిపారు. గతవారం రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్‌తో జరిగిన సంవాదంలో బైడెన్ తడబడిన విషయం తెలిసిందే. దీన్ని బైడెన్ సైతం స్వయంగా అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఆయన గెలుపుపై స్వపక్షంలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆయనను తప్పించాలని కొన్నివర్గాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. వీటికి బదులుగానే బైడెన్ తాజాగా స్పందించారు.

'జీవితంలో నేను చాలాసార్లు కింద పడ్డాను. పైకి లేచి పోరాడాను. ఎన్నిసార్లు పడిపోయావన్నది కాదు.. ఎంత వేగంగా కోలుకున్నావనేదే ముఖ్యమని మా నాన్న చెబుతుండేవారు. అమెరికా సైతం వెనకబడిన ప్రతిసారీ బలంగా పుంజుకొని తానేంటో నిరూపించుకుంది. నేనూ అదే చేయబోతున్నాను. 2020లోలాగే ట్రంప్‌ను ఇప్పుడు కమలాహ్యారిస్ కలిసి నేను ఓడించబోతున్నాను. అది అంత సులభం కాదు. దానికి మీ మద్దతు కావాలి' అని బైడెన్ రాసుకొచ్చారు.

**ఆయన సేవలు మరవొద్దు : వైట్‌హౌస్**

అధ్యక్ష భవనం శ్వేతసౌధం ఇదే తరహా ప్రకటన చేసింది. బైడెన్ పోటీ నుంచి తప్పుకోవడం లేదని స్పష్టం చేసింది. ఆయన ప్రస్తుతం తన రాజకీ జీవితంలోనే అత్యంత గడ్డుకాలం ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ట్రంప్‌తో సంవాదంలో తడబాటుపై ఆయన ఇప్పటికే స్పష్టతనిచ్చారని అధికార ప్రతినిధి కరీన్ జీన్-పియర్ గుర్తు చేశారు. ఇలాంటి ఆందోళనలు వ్యక్తమవడం సహజమే అయినప్పటికీ.. గతంలో ఆయన పనితీరును గమనించాలని సూచించారు. నాలుగేళ్లుగా అమెరికాకు చేస్తున్న సేవలను మరవొద్దని తెలిపారు.

మరో నాలుగేళ్లపాటు బైడెన్ సమర్థంగా పని చేయగలరని భావిస్తున్నామని జీన్-పియర్ అన్నారు. ఇప్పుడున్న రాజకీయ నాయకుల్లో ఆయనకున్న పాలనా అనుభవం మరెవరికీ లేదని తెలిపారు. బలమైన ఆర్థికవ్యవస్థ నిర్మాణానికి ఆయన ఇంకా పని చేయాలనుకుంటున్నారని పేర్కొన్నారు. రోజువారీ మీడియా సమావేశంలో బుధవారం ఆమె బెడెన్‌ను సమర్థించేందుకు పలు ప్రయత్నాలు చేశారు. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకునే అవకాశం ఉందా? ఆయన స్థానంలో కమలా హ్యారిస్ బాధ్యతలు స్వీకరిస్తారా? అంటూ ఎదురైన పలు ప్రశ్నలకు ఆమె 'లేదు' అని సమాధానం చెప్పాల్సి వచ్చింది.

# రష్యాపర్యటనకు ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ,జులై 4:** ప్రధాని నరేంద్రమోడీ రష్యా పర్యటన ఖరారయింది. ఈనెల 8నుంచి 10 తేదీలమధ్య ఆయన రష్యాతోపాటు ఆస్ట్రియాలో కూడా అధికారిక పర్యటన చేపట్టనున్నట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. గత ఐదేళ్లలో ప్రధానిమోడీకి రష్యా పర్యటన ఇది తొలిసారికావడం గమనార్హం. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత మాస్కోను సందర్శించడం కూడా ఇదే మొదటిసారి. అదేవిదంగా భారత ప్రధాని ఆస్ట్రియాకు వెళ్లడం గడచిన 41 ఏళ్లలో ఇదేప్రథమం. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు ప్రధానిమోడీ ఈనెల 8,9తేదీల్లో ఆదేశంలో పర్యటిస్తారు. భారత్ రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను నేతలిద్దరూ సమీక్షిస్తారు. ప్రాంతీయ ప్రపంచ అంశాలపైనా చర్చలు జరుపుతారు. అనంతరం ఆస్ట్రియాను సందర్శించనున్నారు. స్థానిక నేతలతో సమావేశం అవుతారు. అక్కడి వ్యాపారప్రముఖులనుద్దేశించి ప్రసంగిస్తారు. మాస్కో వియన్నాల్లోని ప్రవాస భారతీయులతోను సంభాషిస్తారని విదేశాంగశాఖ ప్రకటించింది. 2019లో రష్యాలోజరిగిన ఆర్థిక సదస్సు కు హాజరయ్యారు. వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా ఇప్పటివరకూ రష్యా భారత్‌ల మధ్య 21సార్లు వార్షిక భేటీలు జరిగాయి. చివరిసారిగా 2021 డిసెంబరులో ఢిల్లీ వేదికగా పుతిన్‌ఈచర్చల్లో పాల్గొన్నారు. మూడేళ్ల విరామం అనంతరం 22వ వార్షిక సమావేశం జరిగింది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌పైయుద్ధాన్ని ముగించే అంశాన్ని కూడా పుతిన్‌తోమోడీచర్చించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

# 'వాస్తవాధీన రేఖ'ను గౌరవించాల్సిందే



## చైనాకు స్పష్టంచేసిన జైశంకర్!

**ఆస్తానా (కజకిస్థాన్), జులై 4 :** సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్ చైనాకు స్పష్టం చేశారు. వాస్తవీధీన రేఖను గౌరవించడంతోపాటు సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాల్సిందేనని భారత విదేశాంగ శాఖ చైనాకు స్పష్టం చేసింది. వీటితో పాటు సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపింది. కజకిస్థాన్‌లోని అస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సులో భాగంగా చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భేటీ అయ్యారు. భారత్ – చైనా సరిహద్దులో, ముఖ్యంగా లడక్‌తో పాటు వాస్తవీధీన రేఖ వెంబడి నెలకొన్న వివాదాల పరిష్కార మార్గాలపై ఇరువురు నేతల బృందం చర్చింది. 'ఎల్ఏసీని గౌరవించడం, సరిహద్దులో శాంతి నెలకొల్పడం ఎంతో అవసరం. పరస్పర గౌరవం, పరస్పర మనోభావాలు, పరస్పర ప్రయోజనాలు అనే మూడు అంశాలు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను నిర్దేశిస్తాయి' అని విదేశాంగ మంత్రి జైశంకర్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. వీటిలోపాటు సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలపై వీలైంత త్వరగా పరిష్కరించుకోవాల్సిన అవసరాన్ని చైనాకు నొక్కి చెప్పారు. సైనిక, దౌత్య మార్గాల్లో ఈ ప్రయత్నాలను వేగవంతం చేసేందుకు ఇరువురు మంత్రులు అంగీకరించినట్లు సమాచారం.

## దొంగతనంచేసి క్షమించాలంటూ

# లేఖరాసి వెళ్లిన దొంగ!

**చెన్నై,జులై 4:** తమిళనాడులో ఒక టీచర్ ఇంటిని దోచేసిన దొంగ తనను క్షమించాలని దోచుకున్న వస్తువులను నెలరోజుల్లో తిరిగి ఇచ్చేస్తానంటూ లేఖరాసి మరీవెళ్లాడు. మేగ్నానపురంలోని సాతంకుళం రోడ్డులో ఈ సంఘటన జరిగింది. సెల్వన్ ఆయన భార్య ఇద్దరూ రిటైర్డ్ ఉపాధ్యాయులే. చెన్నైలో ఉంటున్న తన కుమారుడిని చూసేందుకు జూన్ 17న వెళ్లారు. అయితే తాము లేనప్పుడు ఇంటిని నిత్యంశుభ్రం చేసేందుకు సెల్వీ అనే పనిమనిషిని పెట్టుకున్నారు. జూన్ 26న ఇంటిని క్లీన్‌చేసేందుకు వెళ్లిన సెల్వి తలుపులు తెరిచి ఉండటం చూసి నిర్ఘాంతపోయింది. వెంటనే ఆమె ఈ సమాచారం సెల్వన్‌కు ఫోన్‌చేసి చెప్పింది. వెంటనే వచ్చిన ఆయన ఇంట్లో దొంగలుపడినట్లు గుర్తించారు. రూ.60వేల నగదు, 12 గ్రాముల బంగారునగలు వెండిపట్టీలు దోచుకెళ్లినట్లు నిర్ధారించుకున్నారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఇంటిని తనిఖీచేస్తుండగా దొంగ విడిచిపెట్టిన క్షమాపణ లేఖ కనిపించింది. తనను క్షమించాలని దోచుకున్న వస్తువులను నెలరోజుల్లో తిరిగిఇచ్చేస్తానని దొంగ ఆలేఖలో హామీ ఇచ్చాడు. నన్ను క్షమించండి మీ వస్తువులను మీకు నెలరోజుల్లో అప్పజెబుతాను. మా ఇంట్లో ఒకరికి ఆరోగ్యం బాగాలేకపోవడంవల్లనే ఇలా చేసాను అని దొంగ ఆలేఖలో రాసుకొచ్చాడు. కేసునమోదుచేసిన పోలీసులు దర్యాప్తుప్రారంభించారు. గత ఏడాది కేరళలోని పాలక్కాడ్ సమీపంలో ఇలాంటి ఘటనే జరిగింది. మూడేళ్ల చిన్నారినుంచి నెక్లెస్‌చోరీచేసిన దొంగ ఆ తర్వాత దానిని అమ్మడం ద్వారా వచ్చిన ఒమ్మును క్షమాపణ లేఖతోతిరిగి ఇచ్చేసాడు.

# రాజస్థాన్‌లో మంత్రి రాజీనామా



**జైపూర్,జులై 4 :** తాను బాధ్యత వహించిన స్థానాల్లో ఓడిపోవడంతో రాజస్థాన్ మంత్రి కిరోడిలాల్‌మీనా తన పదవికి రాజీనామా చేశారు. బిజెపి నేతన రాజస్థాన్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయన బాధ్యత వహించిన స్థానాల్లో కమలం పార్టీ ఓడిపోవడమే అందుకు కారణం. వివరాల్లోకి వెళితే.. కిరోడి మీనా రాజస్థాన్ ప్రభుత్వంలో కీలక పదవిలో కొనసాగుతున్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు లోక్‌సభ ఎన్నికల్లో దౌసా సహా ఏడు స్థానాలకు మీనా బాధ్యత వహించారు. ఒక వేళ ఎన్నికల్లో ఏ ఒక్క స్థానంలో బిజెపి ఓడిపోయినా తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని ప్రచారం సమయంలో వాగ్దానం చేశారు. అయితే.. అంచనాలకు భిన్నంగా ఫలితాలు వెలువడ్డాయి. రాష్ట్రంలోని 25 స్థానాలు ఉండగా.. 14 ఎంపీ స్థానాలకు మాత్రమే గెలుచుకోగలిగింది. దౌసా సహా ఏడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ విజయ పతాకం ఎగురవేసింది. మిగతా చోట్ల ఇతర పార్టీలు గెలుపొందాయి.

దీంతో చేసిన వాగ్దానం కిరోడి మీనా తన పదవికి రాజీనామా చేశారు. 10 రోజుల క్రితమే రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మకి సమర్పించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాగా, గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాధోపూర్‌నుంచి మీనా గెలుపొందారు. 200 నియోజక వర్గాలకు గాను బీజేపీ 115 స్థానాలను కైవసం చేసుకొంది. కాంగ్రెస్ 66 సీట్లకే పరిమితమైన సంగతి తెలిసిందే. గతంలో రాష్ట్ర కేబినెట్ వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఉద్యానవనం, విపత్తు నిర్వహణ, సహాయ, పౌర రక్షణ శాఖలకు మంత్రిగా కిరోడి వ్యవహరించారు.



దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పుష్పాంజలితో నివాళులర్పిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు

## హైదరాబాద్‌లో దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### వైభవంగా తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి

**హైదరాబాద్ (రవీంద్ర భారతి), జులై 4, ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్ర సాకారమై దశాబ్దం గడిచినా తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో లేకపోవడం బాధాకరమన్న రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి త్వరలో అమరవీరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీవిచ్చారు. గత ప్రభుత్వం ఉద్యమాలను, ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందని మండిపడుతూ తెలంగాణ రాష్ట్రసాధనకు ఆనాటి కొమురయ్య పోరాటమే స్ఫూర్తి ... ఇంధనంగా పని చేసిందని వెంకటరెడ్డి అన్నారు. గురువారం రవీంద్రభారతిలో ప్రభుత్వపరంగా నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి.. విశిష్ట అతిథులు తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేష్, కమిషనర్ బాలమాయాదేవి, చంద్రశేఖర్ తదితరులతో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పుష్పాంజలితో ఘననివాళులర్పించి ప్రసంగించారు. నిజాం నిరంకుశత్వానికి, దేశ్‌ముఖ్‌ల వెట్టికి, ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన వీరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన పాత్ర సామాన్యమైనదని గుర్తుచేశారు. తెలంగాణ చరిత్ర ఉన్నంతకాలం దొడ్డి కొమురయ్య కీర్తి సజీవంగా ఉంటుందన్నారు. డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ పౌరుషం, త్యాగం కొంతమందికే పరిమితమైంది కాదని, బహుజన ఉద్యమాల్లో బహుజనులకు అన్నివర్గాలతో సమానంగా వాటా, హక్కులు, సంక్షేమ అభివృద్ధి ప్రథకాలు, రిజర్వేషన్లు రావాలని పోరాడి అమరుడైన వాడు దొడ్డి కొమురయ్య అన్నారు.

## ముగిసిన దోస్త్-2024 మూడోవిడత దరఖాస్తు గడువు.. రేపు సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024 మూడో విడతలో దరఖాస్తు చేసుకోవడానికి గడువు గురువారంతో ముగిసింది. జూన్ 26 నుంచి మూడో విడతలో దరఖాస్తుకు అవకాశం కల్పించగా.. ఈ నెల 2 వరకు ఉన్న గడువును కాస్త మరో రెండురోజులు పొడిగిస్తూ ఈ నెల 4 వరకు అవకాశం కల్పించారు. మూడో విడతలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి కూడా గడువు కూడా గురువారంతోనే ముగసింది. రేపు(శనివారం) మూడోవిడత సీట్ల కేటాయింపును ప్రకటించనున్నారు. మూడో విడతలో సుమారు 55వేల మంది వరకు వెబ్‌ఆప్షన్లు ఇచ్చినట్టు తెలిసింది. కొత్తగా సుమారు 23వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. దోస్త్ రెండో విడతలో 41,533 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 26 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశం కల్పించారు. మూడోవిడత సీట్ల కేటాయింపు ఈ నెల 6న చేపట్టనున్నారు.



దొడ్డి కొమురయ్యకు నివాళులర్పిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

## బిసిలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలి

### దొడ్డి కొమురయ్య వర్ధంతి సభలో జాజుల డిమాండ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), జులై 4, ప్రభాతవార్త:** బీసీలను అవమానపరుస్తూ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం దోమలగూడలోని బీసీ భవన్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సభ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో తెలంగాణలో బీసీలందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల కరీంనగర్ సర్వసభ్య సమావేశంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన జెడ్‌పీటీసీ గీకు రవీందర్ ముదిరాజ్‌ను తీవ్రంగా అవమా నించి, బజారు రౌడీలా ప్రవర్తించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తక్షణమే క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారం గణేష్‌చారి, బీసీ జనసైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నగేష్‌గౌడ్, బీసీ యువజన సంఘం ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ చేతుల్లో రాష్ట్ర పాలన బందీ

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి ఢిల్లీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు పడరాన్ని పాట్లు పడుతున్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలో ఉండి అధిష్ఠానాన్ని ఎంత ప్రసన్నం చేసుకుందామనుకున్నా కూడా పాలనాపరమైన నిర్ణయాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వేచ్ఛలేదన్నారు.

అప్పటి ఉమ్మడి ఏపిలో, ఇప్పటి తెలంగాణలో ముఖ్యమంత్రులను అవమానించడంలో కాంగ్రెస్ పార్టీకి కొత్తేం కాదు అన్నారు. మూడు నెలల్లోనే సొంత కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డిని ముప్పు తిప్పలు పెట్టి ఆరు నెలలు దాటినా కూడా అడుగు ముందుకు వేయకుండా అడ్డుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానమే అని స్పష్టం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ ఒక రాజ్యాంగేతర శక్తిగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సొంత నిర్ణయాలు అమలు చేయకుండా కాంగ్రెస్ అధిష్ఠానమే విజయవంతం అయిందన్నారు.

ఈనెల 6న జరగబోయే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో విభజన చట్టంలోని హామీల పరిష్కారం కోసం చొరవ తీసుకోవాలన్నారు. రాష్ట్రాన్ని పరిపాలిస్తుంది రేవంత్‌రెడ్డా? లేదంటే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానమా? అంటూ ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించం

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

### సంగారెడ్డి వైద్యాధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి

**సంగారెడ్డి బ్యూరో 4, ప్రభాతవార్త:** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను హెచ్చరించారు. గురువారం సంగారెడ్డి జడ్పీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హజరైన మంత్రి వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సందర్భంగా జరిగిన చర్చలో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు పంపిణీ చేసే మందులు అందుబాటులో ఉన్నప్పటికి ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరగా ఎందుకు ఏర్పడుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో 22 డ్రగ్స్ స్టోర్స్ ఉన్నాయని, అవసరమైన వివిద రకాల మందులు అందుబాటులో ఉన్నప్పటికి సంగారెడ్డిజిల్లాలోని నారాయణఖేడ్, జహీరాబాద్ ప్రభుత్వ ఆసు పత్రులలో ఎందుకు మందులు అందుబాటులో ఉంచడంలేదని ప్రశ్నించారు.

అధికారుల నుండి సరైన సమాధనంరాలేదు. సీజనల్ వ్యాదుల నివారణకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారనే మంత్రి ప్రశ్నకు కూడ అదికారుల నుండి సరైన సమాధానం రాలేదు. సీజినల్ వ్యాదులు వ్యాపించే సమయంలో, మందుల కొరత సృష్టించడం ఎమిటని, కొరత రావడానికి కారణమేమిటని ప్రశ్నించారు. మాకురాలేదని ఊతపదంతో జవాబు ఇచ్చేస్తారని, ఎంఐసిటి నుండి రాలేదు. ఇంకా ఎక్కడినుండో రాలేదని చెప్పడం సరైర సమాదానం కాదని, మందులు అందుబాటులో ఉంచాల్సిన బాద్యత అధికారులదని మంత్రి అన్నారు. అదనపు డ్రగ్స్ ఎక్కడని, సంవద్సరం కంజప్శన్‌ఎంత, నెలవారి ఎంత అని ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లా వైద్యాదికారుల పనితీరుపట్ల మంత్రి దామోదర్ రాజానర్సింహ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

సంగారెడ్డి నియోజకవర్గంలోని నిర్మాణంలో ఉన్న సబ్‌సెంటర్‌ల నిర్మాణాలు పూర్తిచేయాడానికి అవసరమైన ఆదనపు నిధులు మంజూరు చేయాలని సంగరెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు. సమావేశంలో మంత్రి రామోదర్‌రాజనర్సింహ, కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జడ్పీ సిఇఒ జానకిరెడ్డి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# డ్రగ్స్, నాటుసారాపై ఉక్కుపాదం

### ప్రత్యేక దాడుల్లో భారీగా పట్టుబడుతున్న డ్రగ్స్

### ప్రత్యేక బృందాల ఏర్పాటుతో సత్ఫలితాలు : కమలాసన్‌రెడ్డి



**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త :** నగరాల్లో యవత డ్రగ్స్‌తో పెడదారి పట్టకుండా, పల్లెల్లో నాటుసారా వినియోగం, తయారీ, రవాణాపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గట్టి నిఘా పెట్టారు. ఈవెంట్ల ముసుగులో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అక్రమ రవాణా, గంజాయి వినియోగం, అనుమతి లేని లిక్కర్ వినియోగం, నాటుసారా తయారీకి వినియోగించే ముడి సరుకులపై దాడులు చేస్తూ ఎక్కడికక్కడ అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది. అలాగే, కల్తీ కల్లు తయారీకి వినియోగించే పదార్థాలపై దాడులు చేసి కేసులు నమోదుపై సైతం ఆబ్కారీ శాఖ దృష్టి పెట్టింది. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి జిల్లా కేంద్రాలలో డ్రగ్స్ వినియోగ వాసనలు కనిపించినట్లు ఆబ్కారీ శాఖ గుర్తించింది. దీంతో ఈ మధ్య కాలంలో డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగం జరిపిన దాడుల్లో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో ఎక్కడా డ్రగ్స్ అనే మాట వినపడకూడదని సీఎం రేవంత్ రెడ్డి జారీ చేసిన ఆదేశాల మేరకు తెలంగాణ ఆబ్కారీ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు రాష్ట్రవ్యాప్తంగా దాడులు నిర్వహించి ఇప్పటి వరకు 960 గ్రాముల గంజాయి చాక్లెట్లు, 2.26 గ్రాముల ఎండిఎంఎ, 10 ఎల్‌ఎస్‌డి బ్లాట్స్‌ను పట్టుకున్నారు. అలాగే, 579.4 కేజీల గంజాయి, 80 గ్రాముల హాషిష్ ఆయిల్, 1.83 కేజీల గంజాయి చాక్లెట్లు, 1 గ్రాము ఓజీ కుష్, 12.98 గ్రాముల పప్పి హష్కీ, 0.345 గ్రాముల ఓపిఎం, 60.23 గ్రాముల ఎండిఎంఎ, 25 ఎస్‌ఎస్‌డి బ్లాట్స్, 55.3 కేజీల ఆల్ఫ్రాజోలంను పట్టుకున్నారు. ఒకటిన్నర సంవత్సరంలో మొత్తంగా 181 కేసులు నమోదు చేసి 302 మందిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే, నాటుసారీ తయారీ, అమ్మకం, రవాణాపై ఆబ్కారీ శాఖ ఉక్కుపాదం మోపింది. నాటుసారా తయారీతో పాటు ముడి సరుకుల రవాణాపై గట్టి నిఘా పెట్టి దాడులు నిర్వహించారు. ఆరు జిల్లాలలోని 26 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నాటుసారా తయారీ, అమ్మకాలు, రవాణా అధికంగా ఉందని ఆబ్కారీ శాఖ గుర్తించింది. ఇందులో భాగంగా కేవలం గత మూడు నెలల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నాటుసారాను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

**ఎప్పటికప్పుడు ప్రత్యేక బృందాలతో దాడులు : కమలాసన్‌రెడ్డి**

తెలంగాణలో డ్రగ్స్, నాటు సారా, కల్తీ కల్లు, గంజాయిని ఆగస్టు 31 నాటికి పూర్తి స్థాయిలో నిర్మూలిస్తామని ఆబ్కారీ శాఖ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి స్పష్టం చేశారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడంతో పాటు రవాణా, వినియోగంపై గట్టి నిఘా పెట్టామనీ, మంచి ఫలితాల కోసం ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

# ఎఫ్‌సిఐ అధికారుల కొర్రీలతో రైస్ మిల్లర్ల ఇబ్బందులు

### ఎంఐటి టెస్ట్ పేరుతో బియ్యం తిరస్కరణ

### సిఎంఆర్, కస్టోడియన్, చార్జీలు చెల్లించాలి

### మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్‌కుమార్ కాట్రగడ్డ

**ములుగు, జులై 4, ప్రభాతవార్త :** రైస్ మిల్లర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు సతీష్ కుమార్ కాట్రగడ్డ కోరారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం నుండి సిఎంఆర్ ధాన్యం విషయంలో మిల్లర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సంవత్సరం రబీ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యంలో కొంత ధాన్యం తడిసి, రంగు మారిందని అన్నారు. నూతన ప్రభుత్వం తడిసిన, రంగు మారిన ధాన్యంను కొనుగోలు కేంద్రాలు తీసుకోవాలని, మిల్లర్లు కోతలు విధించరాదని అధికారులు మిల్లర్లపై ఒత్తిడి తీసుకువచ్చారని అన్నారు. దీనితో జిల్లాలోని రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతిలో రైతులను ఇబ్బందులకు గురిచేయలేదని, మిల్లులకు వచ్చి ధాన్యం లో తరుగు తీయలేదని పేర్కొన్నారు.

ప్రభుత్వ (సివిల్ సప్లై) నిబంధనల ప్రకారం క్వింటాలు సిఎంఆర్ ధాన్యంను మిల్లింగ్ చేస్తే 67 కిలోల బియ్యం రావాలని, కాని 55 కిలోలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. నాణ్యత లేని ధాన్యం, మిల్లింగ్ లో ఆలస్యం కారణంగా సుమారు 12 కిలోల నూకలు వస్తున్నాయని అన్నారు. 12 కిలోల నూకల స్థానంలో మిల్లర్లు స్వంతంగా ధాన్యం కొనుగోలు 12 కిలోల బియ్యాన్ని కలుపుతున్నారు. ప్రస్తుతం 1064, స్వర్ణ, 1318 రకం వరి వంగడాలను సాగు చేసే విధంగా రైతుల్లో చైతన్యం తీసుకురావడం జరిగిందని సతీష్ కుమార్ కాట్రగడ్డ వివరించారు. రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లో వరినాట్లు సకాలంలో వేయకపోవడంతో పంట చేతికి ఆలస్యంగా వస్తుందని, దీనితో అకాల వర్షాలు వచ్చి రైతులు పంట నష్టపోవడం జరుగుతుందని తెలిపారు. ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వ్యవహరిస్తున్నకారణంగా మిల్లర్లు నష్టాలు చవి చూడాల్సి వస్తుందని ఆవేదన చెందారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రైస్ మిల్లర్ల మనుగడ కష్టమని మరో రెండేళ్లలో మిల్లులు మూత పడుతాయని ఆయన తెలిపారు. రైస్ మిల్లర్లు నష్టపోకుండా ఉండాలంటే ప్రభుత్వం కస్టం మిల్లింగ్ చార్జీలు రా రైస్ అయితే రూ. 100 లు, బాయిల్డ్ రైస్ అయితే రూ. 150 లు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# వచనం, పద్యం ఇనాక్ రచనల్లో సమ్మిళితం

### 'సాహితీ సప్తాహం'లో పలువురు వక్తలు



ప్రసంగిస్తున్న హాస్యావధాని శంకర నారాయణ, చిత్రంలో ఆచార్య కొలకలూరి ఇనాక్, ఉప్పల శ్రీనివాస్‌గుప్త, కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 4, ప్రభాతవార్త:** అక్షరాన్ని మూర్తీభవించిన అక్షర దేవత ఆచార్య కొలకలూరి ఇనాక్ అని హాస్యావధాని శంకరనారాయణ అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహితీ ప్రక్రియలపై వారం రోజుల పాటు జరిగే 'సాహితీ సమాలోచన సప్తాహం' కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన నాల్గవ రోజు ఆచార్య ఇనాక్ నవలా సాహిత్యంపై తిరుపతి జిల్లా సత్యవేడు నుంచి వచ్చిన డాక్టర్ దుగులూరు సురేఖ ప్రసంగించారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన అన్ని రచనల్లో ఒక గుర్రం జాషువా, విశ్వనాథ సత్యనారాయణ కనిపిస్తుంటారని అన్నారు. ఆయన ఏది రాసినా కూడా అందులో జీవితం ఉంటుందని, ఆయన ఎంత ఎత్తుకు ఎదిగినా కూడా ఒదిగే ఉంటారన్నారు. ఆయన రచించిన వచన కవిత్వం, పద్యం అద్భుతంగా రాయగలరన్నారు. కష్టాలను అనుభవించి సాటిబాధితులకు, స్ఫూర్తిగా నిలిచి ఉన్న వ్యక్తి ఆచార్య కొకలూరి ఇనాక్ అని అన్నారు. ఆయన రచించిన 'పులుల బోను-నేను' అనే నవల చదివిన తర్వాత తాను కన్నీళ్ళు పెట్టు కున్నానని, ఆ పుస్త కానికి కచ్చితంగా జ్ఞాన పీఠ పురస్కారం రావా ల్సిన రచన అని, ఎందు కంటే ఆ నవలలో కష్టజీవులు, బాధా జీవుల కన్నీళ్లు ఉన్నాయని, వాట న్నింటిని ప్రతిబింబిం చారన్నారు. ఇంకా ఎన్నో పుస్తకాలు నిరంతరం రాస్తుండాలని ఆకాక్షించారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ ఆచార్య కొలకలూరి ఇనాక్ రచనల ద్వారా అన్ని వర్గాల ప్రజల బాగోగులను అక్షరరూపం చేశారన్నారు. కార్యక్రమంలో కళాపోషకులు వద్దకొండ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నృత్యగురువు వసుమతి బృందం నిర్వహించిన నృత్యప్రదర్శన అందరిని అలరించింది.


## కాంగ్రెస్ గేట్లు తెరిస్తే ఒక్క బిఆర్‌ఎస్ కార్యకర్త మిగలడు

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ గేట్లు పూర్తిగా తెరిస్తే ఒక్క బిఆర్‌ఎస్ కార్యకర్త కూడా మిగలడు అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. గురువారం సిఎల్‌పి మీడియా సెంటర్ వద్ద ఎమ్మెల్యే విజయరమణారావుతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం పోయిన ఆరు నెలల్లోనే బిఆర్‌ఎస్ పార్టీ కనుమరుగు అయిందని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వాన్ని కూలగొడతామని కెసిఆర్ అంటున్నారన్నారు. ఇదేవిధంగా మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కెసిఆర్ రాజరిక, గడీల పాలన చేయడంతోనే ఎన్నికల్లో ఓడిపోయారన్నారు. ఫాంహౌజ్‌లో కూర్చుని ప్రజలను రెచ్చగొట్టే మాటాలు మాట్లాడవద్దన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలుచేసింది ముందుగా కెసిఆర్ అని ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. రెండు నెలల్లో ప్రభుత్వం కూలిపోతుందని అంటున్నాడని, అదేమన్న ఫాంహౌజా అంటూ ప్రశ్నించారు. దమ్ముంటే ప్రభుత్వాన్ని టచ్ చేసి చూడాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డిపై అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారు.

## వినియోగదారుల అవసరాలు తీర్చేందుకు జీవన్ సమర్థ్ ప్రాజెక్టు ప్రారంభించిన ఎల్‌ఐసి

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త :** జీవన్ సమర్థ్ అనే ఏజెన్సీ పరివర్తన ప్రాజెక్టును ఎల్‌ఐసీ చేపట్టింది. రోజు రోజుకూ పెరుగుతున్న వినియోగదారుల అవసరాలను తీర్చేందుకు జీవన్ సమర్థ్ ప్రాజెక్టును గురువారం ప్రారంభించింది.



ఎల్‌ఐసీ యొక్క ప్రస్తుత ఏజెన్సీ ఫ్రేమ్ వర్క్‌ను ఎండ్ టు ఎండ్ ప్రాతి వ దిక న సమీ క్షించడం ద్వారా పరివర్తన ప్రా జెకును చేప ట్టడానికి ఎటి కెర్నీతో భాగస్వామ్యం కలిగి ఉంది.

ఈ సందర్భంగా సంస్థ ఇసిఒ సిద్ధార్థ మొహంతి మాట్లాడుతూ జీవన్ సమర్థ్ ప్రాజెక్టు ద్వారా లక్షలాది మంది భారతీయ కుటుంబాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అఉగుణంగా ఈ ప్రాజెక్టును తెచ్చినట్లు చెప్పారు. దీర్ఘకాలిక పొదుపు, రక్షణ, ఆరోగ్య బీమా, పెన్షన్ తదితర పరిష్కారాలు అందించాలనే లక్ష్యాన్ని కలిగి ఉన్నట్లు వివరించారు. దేశంలో వేగంగా మారుతున్న పరిశ్రమ, ఇన్సూరెన్స్ రంగం యొక్క రెగ్యులేటరీ ల్యాండ్ స్కేప్ నేపథ్యంలో గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీస్‌లను నెలకొల్పడానికి ఉద్దేశించిన కార్యాలయాల స్థాయిలో ఏజెన్సీ కార్యకలాపాలను పునరుద్ధరించడం కూడా కలిగి ఉందన్నారు. ఏజెంట్లకు మరిన్ని అదనపు నైపుణ్యాలను అందించేందుకు దారితీస్తుందని, ఇది ఖాతాదారుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడంలో సహాయ పడుతుందని తెలిపారు.

## మంత్రి తుమ్మలచే వ్యవసాయ డైరెక్టర్ కార్యాలయం తనిఖీ

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖ డైరక్టర్ కార్యాలయంలో ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనిఖీ చేశారు. ఈ క్రమంలో పలువురు ఉద్యోగులు సమయానికి రాకపోవడాన్ని గమనించారు. దీంతో ఉద్యోగుల సమ యపాలన పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక నుండి ఉద్యోగులు సమయా నికి రాకపోయినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే కార్యా లయంలో ఉద్యోగుల హాజురుపై నివేదిక ఇవ్వా లని సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు.

## విభజన సమస్యలను పరిష్కరించాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని లేఖ

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న విభజన సమస్యలను రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో పరిష్కరించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమా వేశాన్ని స్వాగతిస్తున్నామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. రెండు రాష్ట్రాల సీఎం సమావేశంలో అపరిష్కృతంగా ఉన్న విభజన సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు చూడాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తమ్మినేని వీరభద్రం గురువారం లేఖ రాశారు.

విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో విలీనమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పరిసర గ్రామాలైన పురుషోత్తపట్నం, గుండాలి, పిచ్చుకలపాడు, ఎటపాక, కన్నాయిగూడెం గ్రామాలు భద్రాచలంలో కలిసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇరు రాష్ట్రాల ఉద్యోగుల సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఆ లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

## కేంద్రమంత్రి గడ్కరీతో బండి సంజయ్ భేటీ

### కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని రోడ్ల విస్తరణపై చర్చ

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** కేంద్ర రహదారులు, రవాణశాఖ మంత్రి నితిన్ గడ్కరితో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ భేటీ అయ్యారు. గురువారం ఉదయం నితిన్ గడ్కరితో భేటీ అయిన బండి సంజయ్ కుమార్ తెలంగాణలోని జాతీయ రహదారుల విస్తరణతో పాటు కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో పురోగతిలో ఉన్నన జాతీయ రహదారుల నిర్మాణ పనులు, కొత్త రహదారుల నిర్మాణ ప్రతిపాదనల అమలు అవకాశాలపై గడ్కరితో చర్చించారు. ప్రధానంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని మండలాల్లో రహదారుల విస్తరణకు సంబంధించిన కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి కింద నిధులను విడుదల చేయాలని ఈ సందర్భంగా బండి సంజయ్ కోరారు.

## రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోంది

### బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరంకుశ పాలన కొన సాగుతుందని బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ అన్నారు. బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలలో బిజెపి యువమోర్చా కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం దుర్మార్గం అన్నారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ హిందుత్వానికి వ్యతిరేకంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు లాఠీచార్జి చేశారన్నారు. రాహుల్ గాంధీకి హిందుత్వం అంటే హింస, ద్వేషం, అసత్యం అని మాట్లాడుతూ ప్రపంచంలోని హిందువులను అవమానపరిచా డారన్నారు. ఈ సందర్భంగా బిజెవైఎం ఆధ్వర్యంలో శాంతియుతంగా నిర్వహిస్తున్న సందర్భంగా పోలీసులు లాఠీచార్జి చేయడం సిగ్గుచేటు అన్నారు.

## కృష్ణా నీటి సమస్య పరిష్కరించాలి

### మాజీమంత్రి డికె సమరసింహారెడ్డి

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** కృష్ణా బేసిన్ నీటి సమస్యను పరిష్క రించకుండా పెన్నా బేసిన్ నీటిని తీసుకువెళ్తామనడం సరైందని కాదని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డికె సమరసింహారెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇరు రాష్ట్రాల ముఖ్య మంత్రుల భేటీలో సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారం అవుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ మనకే ఉండాలి. ఏపి వాళ్లే అక్కడ కొత్త బిల్డింగ్ కట్టుకోవాలి అన్నారు. నీటి విషయంలో కొంత శాతం కృష్ణా బేసిన తెలంగాణకు చెందుతుంది. గోదావరి నీటి పంపకం విషయంలో రెండు రాష్ట్రాల మధ్య ఎలాంటి వివాదాలు లేవు అన్నారు. కానీ కృష్ణా నీటి పంపకం విషయంలో చాలా వివాదాలు ఉన్నాయన్నారు. ఈ సమస్యలు ఇద్దరు సిఎంలు కలిపి పరిష్కరించు కుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు.



గురువారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి అమిత్‌షాకు జ్ఞాపికను అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి

# తెలంగాణకు మరో 29 మంది ఐపిఎస్‌లను ఇవ్వండి

## నిఘా విభాగాలకు నిధులు పెంచాలి

## రాష్ట్రంలో సిఆర్‌పిఎఫ్, జెటిఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

## కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో సిఎం రేవంత్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై4:** రాష్ట్ర స్థాయి అత్యున్నత నిఘావిభాగాలైన తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో(టీజీ న్యాబ్), తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టిజి సిఎస్‌బీ) ఆధునీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రిని ఆయన నివాసంలో సిఎం రేవంత్‌రెడ్డి గురువారం కలిశారు. సుమారు గంట పాటు కొనసాగిన భేటీలో వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి సిఎం తీసుకెళ్లారు. భేటీలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. డ్రగ్స్,సైబర్ నేరాల నియంత్రణతో పాటు అరికట్టడానికి కావాల్సిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల కొనుగోలు కోసం టీజీ న్యాబ్‌కు రూ.88 కోట్లు,టీజీ సీఎస్‌బీకి రూ.90 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి అమిత్‌షాను సిఎం కోరారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఐపిఎస్ క్యాడర్ సమీక్ష చేయడం తప్పనిసరని, తెలంగాణకు సంబంధించి 2016లో మొదటిసారి సమీక్ష నిర్వహించారని, నాటి నుంచి సమీక్ష చేయనందున వెంటనే సమీక్ష చేయాలని కేంద్రమంత్రిని కోరారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు 61 ఐపిఎస్ పోస్టులు కేటాయించారని, కొత్త రాష్ట్ర అవసరాలకు ఐపిఎస్‌లు సరిపోనందున, తెలంగాణకు అదనంగా మరో 29 ఐపిఎస్ పోస్టులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్‌గఢ్,మహారాష్ట్ర లో వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో సెక్యూరిటీ ఫోర్స్ క్యాంపులు ఏర్పాటు చేసిన విషయాన్ని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో కూడా ఇదే విధమైన క్యాంపులను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందన్నారు.

వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాలుగా గతంలో ఉండి తొలగించిన మూడు జిల్లాలను ఎస్ఆర్ఇ కింద (భద్రతాపరమైన వ్యయం, చెల్లింపులు) తిరిగి కొనసాగించాలని కోరారు.

సరిహద్దు రాష్ట్రాలతో విశాలమైన సరిహద్దు ఉండటంతో తెలంగాణ భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర హోం శాఖ మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణచి వేసేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి గ్రామం,ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామ పరిధిలో సిఆర్‌పిఎఫ్ జెటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. తెలంగాణ చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల కొండల్లో ఉన్న అనుకూలతను ఆసరాగా చేసుకొని సిపిఐ మావోయిస్టు కమిటీ ఒక ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసి తమ ప్రాబల్య విస్తరణకు ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మావోయిస్టు ప్రత్యేక దళం కదలికల నియంత్రణతో పాటు నిర్మూలనకు జెటీఎఫ్ క్యాంపులు ఉపయోగ పడతాయని తెలిపారు.ఎస్పీవోలక చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్‌లో ఉందని, ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలని కోరారు. మావోయిస్టుల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఎస్పీవోల్లో మాజీ సైనికులు,మాజీ పోలీసులను మాత్రమే చేర్చుకోవాలనే నిబంధన సమాచారం చేరవేతకు ఇబ్బందిగా ఉందన్నారు. 1065 మందిన ఎస్పీవోల్లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మాజీ సైనికులు,మాజీ పోలీసులు అందుబాటులో లేరని కేంద్ర మంత్రి దృష్టికి సిఎం తీసుకెళ్లారు.

**పునర్విభజన చట్టం..**

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్,తెలంగాణ పునర్విభజన సమస్యల పరిష్కారానికి సహకరించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. షెడ్యూల్ 9లోని (చట్టంలోని 53,68,71 సెక్షన్ల ప్రకారం) ప్రభుత్వ భవనాలు,కార్పొరేషన్ల పంపిణీ,షెడ్యూల్ పరిధిలోని సంస్థల వివాదం(చట్టంలోని 75 సెక్షన్ ప్రకారం)సామరస్య పూర్వకంగా పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పునర్విభజన చట్టంలో ఎక్కడా ప్రస్తావించని ఆస్తులు,సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకుంటున్నందున అందులో తెలంగాణకు న్యాయం జరిగేలా చొరవ చూపాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను సిఎం రేవంత్‌రెడ్డి కోరారు.



# రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన కె.కేశవరావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 4:** తెలంగాణ సీనియర్ రాజకీయ నాయకుడు కె.కేశవరావు తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. గురువారంనాడు పార్లమెంట్‌లో రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్‌కు రాజీనామా లేఖను సమర్పించారు. కేశవరావు బుధవారంనాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ,తదితరులు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొన్నేళ్ల తర్వాత తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చారు. 2013లో కాంగ్రెస్ పార్టీని వీడిన ఆయన.... తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

**కేశవరావు రాజ్యసభకు రాజీనామా చేయడాన్ని స్వాగతిస్తున్నాం: కెటిఆర్**

తమ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కె.కేశవరావు తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడాన్ని స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రమారావు అన్నారు. అయితే బిఆర్ఎస్ టిక్కెట్‌పై పోటీ చేసి కాంగ్రెస్‌లో చేరిన పలువురు ఎమ్మెల్యేల సంగతి ఏమిటీ? అని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ టిక్కెట్‌పై గెలిచిన దాదాపు అర డజను మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారన్నారు. కేకే రాజనీమా చేయడం స్వాగతించదగ్గదేనని, మరి ఎమ్మెల్యేల సంగతి ఏమిటని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని నిలబెడదామని రాహుల్‌గాంధీ చెబుతున్నారని... కానీ ఇలా రాజ్యాంగాన్ని నిలబెడతారా? అని నిలదీశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఫిరాయింపులకు అవకాశం లేకుండా పదో షెడ్యూల్‌ను సవరిస్తామని కాంగ్రెస్,రాహుల్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మరి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించకుండా మీరు దేశానికి ఏం సందేశం ఇస్తున్నట్లు? ఈ దేశం మిమ్మల్ని ఎలా విశ్వసిస్తుంది? అని ప్రశ్నించారు. మీరు చెప్పినట్లుగా ఇది 'న్యాయ పత్రం' ఎలా అవుతుందో చెప్పాలన్నారు.

# 10న తెలంగాణకు ఎఐసిసి నిజనిర్ధారణ కమిటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 4:** లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడానికి కారణాలను విశ్లేషించేందుకు ఎఐసిసి నియమించిన త్రిసభ్య కమిటీ ఈ నెల 10న రాష్ట్రా నికి రానున్నది. సీనియర్ నాయకుడు పేజీ కురియన్ నేతృత్వంలో రకీబుల్ హుస్సేన్, పర్గత్‌సింగ్ సభ్యులుగా ఉన్న ఈ కమిటీ పిసిసి నేతలతోపాటు నియోజకవర్గస్థాయి నాయ కులు, కేడర్‌తోనూ సంప్రదింపులు జరపను న్నారు. మిషన్ 15 ఎందుకు నెరవేరలేదో 8 మంది గెలుపునకే కాంగ్రెస్ ఎందుకు పరిమితమైందో నిజనార్ధణ కమిటీ విశ్లేషించనున్నది.

# ప్రభుత్వ స్కూళ్లలో కనీస సౌకర్యాలు లేవు

## రక్షిత మంచినీరు కూడా లేదు.. మధ్యాహ్న భోజనంలో పురుగులొస్తున్నాయి

## పిల్లల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలేమిటి?.. 4 వారాల్లో వివరణ ఇవ్వండి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఎన్‌హెచ్‌ఆర్‌సి లేఖ

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవని.. కనీసం పాఠశాలల్లో స్కావెంజర్లు కూడా లేరని.. తాగడానికి రక్షిత మంచినీరు లేదని.. ఇటువంటి పరిస్థితుల్లో పాఠశాలకు వచ్చే విద్యార్థులతోపాటు.. అధ్యాపకులు కూడా అనారోగ్యం బారినపడే ప్రమాదం ఉందని.. తమకు ఫిర్యాదు అందిందని.. అసలు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులపై నివేదికను ఇవ్వాలని జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది. 4 వారాల్లో వివరాలను అందించాలని ఆదేశించింది.

రాష్ట్రంలో విద్యార్థులకి సరిపడా తరగతి గదులు లేవని, స్కూల్స్‌లో ఉన్న మరుగుదొడ్లు సక్రమంగా పనిచేయడం లేదని, బళ్లల్లో రక్షిత మంచినీరు కూడా లేదని విద్యార్థులు తమకు ఫిర్యాదు చేసినట్టు ఎన్‌హెచ్‌ఆర్‌సీ పేర్కొంది. మధ్యాహ్నం విద్యార్థులకి అందిస్తున్న భోజనం కూడా శుభ్రంగా ఉండటం లేదని.. అన్నంలో పురుగులు వస్తున్నాయని పిర్యాదులో పేర్కొన్నారని.. పాఠశాలల్లో సురక్షితమైన ఆట స్థలాలు కూడా లేవని ఫిర్యాదు చేసినట్టు లేఖలో పేర్కొన్నారు. పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించుకోవడానికి బడ్జెట్‌ను కూడా కేటాయించలేదని పేర్కొన్నారు.

ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థులు మానసిక ప్రశాంతతో విద్యను ఎలా చదువగలరని.. వారు ప్రశ్నించారు. పైన పేర్కొన్న సమస్యలపై 4 వారాల్లో పూర్తి నివేదికను ఇవ్వాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. నివేదికను ఇవ్వకపోతే స్వయంగా హాజరు కావల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

# గురువెక్కడో మేమూ అక్కడే

## ఆయన వెళ్లిన స్కూల్‌లోనే చేరిన 133 మంది విద్యార్థులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 4:** ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కొందరు బదిలీపై వెళ్లిపోతుంటే విద్యార్థులు భావోద్వేగానికి గురవుతారు. వారిని చుట్టిముటిన కన్నీరుమున్నీరుగా విలపిస్తారు. అయితే,బదిలీపై వెళ్లిన ఓ ఉపాధ్యాయుడితో పాటే పదుల సంఖ్యలో విద్యార్థులు పాఠశాల మారిన అరుదైన ఘటన మంచిర్యాల జిల్లాలో చోటు చేసుకుంది. జన్నారం మండలం పొనకల్ ప్రాథమిక పాఠాలలో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా జాజాల శ్రీనివాస్ 2012 జులై 13న చేరారు. అప్పుడు అక్కడ ఐదు తరగతులకు ఇద్దరు ఉపాధ్యాయులు,32 మంది విద్యార్థులు ఉండేవారు. అయన పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడుతూ... ఆటపాటలతో పాఠాలు బోధించడం,ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో విద్యార్థుల సంఖ్య క్రమంగా 250కి చేరింది. ఆయన ఈనెల 1వ తేదీన ఇదే మండలంలో మూడు కి.మీ. దూరంలోని అక్కపెల్లిగూడ పాఠశాలకు బదలీ అయ్యారు. ఈ పరిణామాన్ని విద్యార్థులు తట్టుకోలేక పోయారు. తమకెంతో ఇష్టమైన మాస్టారున్న పాఠశాలలోనే చేరతామంటూ పిల్లలు గొడవ చేయడంతో 2,3 తేదీల్లో ఏకంటా 133 మందిని వారి తల్లిదండ్రులు అక్కపెల్లిగూడ బడిలో చేర్పించారు. దాంతో జూన్ 30న కేవలం 21 మంది విద్యార్థులున్న అక్కపెల్లిగూడ పాఠశాల ఇప్పుడు 154 మందితో కళకళలాడుతోంది. ఈ పాఠశాలలో జాజుల శ్రీనివాస్‌తో పాటు మరో ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారు.

# నకిలీ ఔషధాలు గుట్టలు గుట్టలు

>> ఎప్టోయిన్ టాబ్లెట్, వాసొగ్రెయిన్ టాబ్లెట్స్ ముడిసరుకుతో పాటు వాటి తయారు కోసం ఉత్పత్తి పరికరాలను ప్రైవేట్ రవాణా ద్వారా దూలపల్లికి దిగుమతి చేసుకున్నారు. పథకం ప్రకారం గత ఆరు నెలల కాలవ్యవధిగా టాబ్లెట్స్ కోడింగ్‌తో పాటు నకిలీ ఔషదాలను తయారు చేసి తిరిగి ఢిల్లీలోని నిహాల్‌కు తరలిస్తున్నారు.

విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు..

దూలపల్లిలో కొనసాగుతున్న నకిలీ ఔషద తయారీ కేంద్రంపై విశ్వసనీయంగ అందిన సమాచారం మేరకు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, డ్రగ్ కంట్రోల్ జనరల్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ ఆదేశాల మేరకు ఎస్‌ఓటీ, మేడ్చల్ పోలీసులతో పాటు డ్రగ్ కంట్రోలర్ విభాగం అధికారులు మూకుమ్మడిగా దాడి చేపట్టి సోదాలు జరిపారు. ఈ దాడిలో పూర్తిగా నకిలీ ఔషదాలు తయారుకు ఉపయోగిస్తున్న ముడిసరుకుతో పాటు మిషనరీని స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కాగా స్వాధీనం చేసుకున్న ఔషదాలను ల్యాబ్‌కు తరలించి వాటిలో ఎంత మేరకు ఔషద సామార్థ్యం ఉందనే దానిపై పరిశీలనకు పంపి రూ.25లక్షల విలువ చేసే ముడిసరుకు, రూ.25లక్షల విలువ చేసే పరికరాలను సీజ్ చేసి ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించగా ప్రధాన సూత్రదారి నిహాల్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఎస్‌ఓటీ డీసీపీ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ శ్రవణ్ కుమార్, అడిషనల్ డీసీపీ నర్సింహ్మారెడ్డి, పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు, సీఐ విజయ్‌వర్ధన్, ఎస్ఐ ధర్మేశ్, ఎస్‌ఓటీ సీఐ శ్యాంసుందర్, డ్రగ్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ హేమలతలు ఉన్నారు.

# టి.టిడిపి బలోపేతానికి చంద్రబాబు టానిక్!

>> టిడిపిలో పనిచేసి క్రీయాశీల రాజకీ యాలకు దూరంగా ఉంటున్న నేతలను ముం దుగా యాక్టీవ్ అవుతారనే టాక్ నడుస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లాల వారీగా పాత నేతలకు సంబంధించిన జాబితాను ట్రస్ట్ భవన్ వర్గాలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం.

**టిటిడిపి నేతలకు నామినేడ్ పోస్టులు**

తెలంగాణ టిడిపి నేతలకు ఏపీలో నామినేటెడ్ పోస్టులు కేటాయించే అవకాశం ఉంది. ముఖ్యంగా టిటిడి బోర్డు మెంబర్లుగా అవకాశం కల్పించవచ్చని సమాచారం. అరవింద్ కుమార్ గౌడ్‌కు ఏపిలో ఏదైనా నామినేటెడ్ పోస్టు లభించవచ్చునని అంటున్నారు. జగన్ ప్రభు త్వంలో చాలా పోస్టులు తెలంగాణ వారికి లభిం చాయి. ప్రస్తుతం కూడా టిటిడిపి నాయకులకు ఏమైనా నామినేటెడ్ పోస్టులు, సలహాదారు లాంటి పదవులు దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది.

# భళా! టి 20 టీమ్

>> తమ అభిమాన క్రికెటర్లను చూడగలిగారు. అంతేకాకుండా తమతమ ఫోన్లలో ఈచిత్రాలు విడియోలను బంధించుకున్నారు. అక్కడినుంచి వాంఖడే స్టేడియంకు చేరుకున్న రోహిత్‌సేనకు స్టేడియం నిర్వాహకులు, బిసిసిఐ పాలకవర్గం ఘనస్వాగతం పలికింది. జట్టులోని కెప్టెన్ వైస్‌కెప్టెన్లతోపాటు ప్రతి ఒక్కరినీ బిసిసిఐ సన్మానించింది. అంతేకాకుండా టి20-2024 ప్రపంచకప్‌ను సాధించినందుకుగాను బిసిసిఐ ప్రకటించిన రూ.125 కోట్ల నజరానాను కూడా క్రికెటర్లకు వాంఖడే స్టేడియంలోనే అందించింది. ఈ సందర్భంగా టీమ్ కెప్టెన్ రోహిత్‌శర్మ మాట్లాడుతూ ఈ విజయం ఒక్క క్రికెట్‌టీమ్‌ది కాదని, మొత్తం 140 కోట్ల భారత ప్రజలదని కప్పును పైకి ఎత్తిచూపిస్తూ పేర్కొన్నారు. కెప్టెన్ రోహిత్‌శర్మ, రాహుల్‌ద్రవిడ్, పేసర్‌బుమ్రాలు ట్రోఫీ విజయంలో కీలకమైన హార్ధిక్ పాండ్యాను అభినందించారు. తర్వాత బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జైషా, ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్లాలు ముందుగాప్రకటించిన 125 కోట్ల ప్రైజ్‌మనీ చెక్‌ను టీమిండియా క్రికెటర్లకు అందించారు.



# బ్రిటన్‌లో కొనసాగుతున్న పోలింగ్

**లండన్, జులై 4:** బ్రిటన్‌లో సార్వత్రిక సమరం మొదలైంది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం ఉదయం 7 గంటలకు పార్లమెంట్ ఎన్నికలకు ఓటింగ్ ప్రారంభమైంది. కొత్త ప్రధానిని ఎన్నుకునేందుకు పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. తొలి గంటలోనే ప్రధాని రిషి సునాక్, ఆయన సతీమణి అక్షతా మూర్తి ఓటు వేశారు. ఈ ఎన్నికల్లో అధికార కన్జర్వేటివ్ పార్టీ, కెయిర్ స్టార్మర్ ఆధ్వర్యంలోని లేబర్ పార్టీ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఇంగ్లాండ్‌తోపాటు స్కాట్‌లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్‌లోని మొత్తం 650 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరుగుతోంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 326 సీట్ల మెజారిటీ రావాలి. ప్రధాన పార్టీలతోపాటు లిబరల్ డెమొక్రాట్స్, గ్రీన్ పార్టీ, స్కాటిష్ నేషనల్ పార్టీ, ఎస్‌డిఎల్‌పి, డెమొక్రాటిక్ యూనియనిస్ట్ తదితర ప్రాంతీయ పార్టీల అభ్యర్థులు కూడా పోటీలో ఉన్నారు. యుకె వ్యాప్తంగా దాదాపు 40వేల పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్‌లో 4.6 కోట్ల మంది తమ ఓటుహక్కును వినియోగించు కోనున్నారు. ఇప్పటికే చాలామంది పోస్టల్ బ్యాలెట్‌లో ఓటేశారు. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 10 గంటలకు ఓటింగ్ ముగుస్తుంది. ఆ వెంటనే ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను ప్రకటిస్తారు. పోలింగ్ ముగిసిన కాసేపటికే కౌంటింగ్ చేపట్టనున్నారు. యుకె కాలమానం ప్రకారం గురువారం అర్ధ రాత్రి కంటే ముందే (భారత్‌లో శుక్రవారం తెల్లవారుజామున) తొలి ఫలితం వెలువడనుంది.

# మియాపూర్ అత్యాచారయత్నంపై మహిళా కమిషన్ కన్నెర్ర

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** భాగ్యనగరంలో తీవ్రకలకలం రేపిన మియాపూర్ అత్యాచారయత్నంపై జాతీయ మహిళా కమీషన్ మండిపడింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తూ పారదర్శకంగా విచారణ జరిపి మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర డీజీపీ రవిగుప్తాకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మహిళా కమీషన్ లేఖ రాసింది. బాధితురాలికి మెరుగైన వైద్య పరీక్షలను ఉచితంగా అందించాలని లేఖలో పేర్కొంది. నిందితులకు శిక్ష పడేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపింది. రియలెస్టేట్ కంపెనీలో పనిచేస్తున్న యువతిపై అదే కంపెనీ ఉద్యోగులు జనార్ధన్, సంగారెడ్డి అత్యాచారానికి పాల్పడ్డారు. ప్రతి ఆదివారం సైట్ విజిట్ చేసే రియలెస్టేట్ ఉద్యోగులు, ఈ క్రమంలో జూన్ 30 ఆదివారం వెంచర్‌లో సైట్ చూపిస్తామంటూ ఆమెని కారులోని యాదగిరిగుట్టకు తీసుకెళ్లారు. రాత్రి 9:00 కాగా, ముగ్గురూ కారులో హైదరాబాద్‌కు బయలుదేరారు. నిర్మానుష్య ప్రదేశంలో కారు బ్రేక్‌డౌన్ అయినట్లు నటించిన నిందితులు యువతిపై గ్యాంగ్‌రేప్ చేసే ప్రయత్నించగా తప్పించుకున్న ఆమె ఉప్పల్ పోలీసులను ఆశ్రయించగా, జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు, మియాపూర్ స్టేషన్‌కు బదలీ చేసి నిందితులిద్దరినీ అరెస్ట్ చేశారు.

# వ్యవసాయ సహకార సంఘాల బలోపేతం

## అవార్డుల ప్రదానంలో మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను (పిఎసిఎస్) బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో సహఖార సంఘాలు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. నేషనల్ కోపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌సిడిసి) నేతృత్వంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన సహకార సంఘాలకు హైదరాబాద్‌లో గురువారం అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. కాల్వ శ్రీరాంపూర్, రాయికల్, మహదేవ్‌పూర్, అప్పన్నపేట్ సహకార సంఘాలకు అవార్డులను అంద చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న అవసరాలకు అనుగుణంగా సహకార సంఘాల కార్యకలాపాల్లో మార్పు రావాల్సి ఉందన్నారు. రాజకీయాలకు తావు లేకుండా టీమ్ స్ఫూర్తితో తమ వంతు సహకారాన్ని అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ రుణంలో సహకార రంగం వాటా 20 శాతంగాను, ఎరువుల పంపిణీలో 60 శాతం వాటాగా ఉన్నాయని చెప్పారు. సహకార రంగంలో కంప్యూటీకరణ, ఎన్నికలు, సభ్యత్వాన్ని నిర్ధారించడం, పరిపాలన, నాయత్వ నైపుణ్యం, పారదర్శకత, జవాబుదారీ తనం వంటి విధానాలను తమ ప్రభుత్వం అవలంబిస్తోందన్నారు. ఐదేళ్లలో సహకార సంఘాల సంఖ్యను పెంచుతామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విత్తనాలు, సేంద్రీయ ఎరువుల ఉత్పత్తి, మార్కెటింగ్, సర్టిఫికేషన్ వంటి కార్యకలాపాలను సహకార సంఘాల్లో చేపడతామని వెల్లడించారు.

# సూర్య ఘర్‌కు తెలుగు రాష్ట్రాలు దూరం

## సౌర విద్యుత్‌కు టిజి, ఎపి డిస్కంల బ్రేక్

## అన్నీ సజావుగా ఉన్నా దరఖాస్తుల తిరస్కరణ

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త :** ఉచిత విద్యుత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకానికి తెలుగు రాష్ట్రాల్లో విద్యుత్ పంపిణీ సంస్థలు తూట్లు పెడుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో గృహాలకు సబ్సిడీలపై సోలర్ యూనిట్లను ఏర్పాటు చేస్తే తమకు వచ్చే కరెలంటు బిల్లుల ఆదాయం పోతుందనే ప్రధాన ఉద్దేశ్యంతో సూర్య ఘర్ యోజన పథకాన్ని అమలు చేసేందుకు విద్యుత్ అధికారులు ఇష్టపడడం లేదు. వచ్చిన దరఖాస్తులను ఏదో ఒక లోపం చూపి వాటిని తిరస్కరిస్తున్నారు. వాటిపై సమాచారం కోసం ప్రయత్నిస్తున్నా పట్టించుకునే దిక్కు లేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరైనా ఆసకిన కలిగిన లబ్ధిదారులు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వారిని రెండు రాష్ట్రాల డిస్కంలకు చెందిన అధికారులు ముప్పు తిప్పలు పెడుతున్నారు. సాంకేతిక లెక్కలు తెలియని కొందరు లబ్ధిదారులు ఉన్న లోడు కంటే ఎక్కువ సమర్థ్యానికి దరఖాస్తు చేసుకుంటే వాటిని సరిచేసుకునే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా పక్కనపడేస్తున్నారు. ఇలా అన్ని డిస్కంల పరిధిలో జరుగుతున్నా ఎక్కువగా ఎపిఇపిడిసిఎల్, టిజి ఎన్‌ఎస్పీడీసీఎల్ పరిధిలో అంతంత మాత్రంగా వచ్చిన దరఖాస్తులను మరుగున పెడుతున్నట్లు తెలుస్తోంది.

ఇటువంటి చిన్న చిన్న సవరణలకు అవకాశం ఉన్నా అందుకు వీలు లేకుండా వెబ్ సైట్లను లాక్ చేస్తున్నారు. దీంతో విసుగెత్తిన పలువురు సామాన్యులకు ఎవరికీ రాదనే ప్రచారం చేస్తుండటంతో చివరకు రెండు రాష్ట్రాల అన్ని డిస్కంల పరిధిలోనూ దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య తగ్గిపోతోంది. ఇతర రాష్ట్రాల్లో కేంద్రం ఇచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలతో పాటు, స్థానిక అధికారులు సహకరిస్తుండటంతో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు ఆసక్తి చూపుతునానరు. తెలుగు రాష్ట్రాల్లో మాత్రం అందుకు విరుద్ధంగా సోలార్ దరఖాస్తుకుంటేనే ఎందుకు చేసుకున్నాంరా బాబూ అనే విధంగా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారు.

కేంద్ర వివరాల ప్రకారం జూన్ నెలాఖరు వరకూ తెలంగాణలో 17,152 దరఖాస్తులు, ఆంధ్రప్రదేశ్ నుండి 29,740 దరఖాస్తులు మాత్రమే వచ్చినట్లు సంబంధిత అధికవర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో చిన్న చిన్న మిస్టేక్‌లతో అన్ని సవ్యంగా ఉన్నా వాటికి చెత్తడబ్బా పాల్జేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాంట్రాక్ట్ కార్మికులకు

## జిఓ ప్రకారం జీతాలు చెల్లించాలి

## డిఎంఇకి ఎఐటియుసి నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త :** ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు జీవో ప్రకారం జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డీఎంఈ డా.వాణికి ఏఐటీయూసి నేతలు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం ఏఐటీయూసీ నేతలు యూసుఫ్, ఎం.నరసింహ, సత్యనారాయణరెడ్డి వినతిపత్రం అందజేశారు. టెండర్‌లో ఎక్కువ డబ్బులు కార్మికుల జీతాలతోనే ముడిపడి ఉన్నందున జీతాల విషయంపై సరైన క్లారిటీ లేకుండా ఒకసారి జీవో నం.60 ప్రకారం అనీ, మరోసారి సర్క్యులర్ ప్రకారం అని ఇలా రెండు విధాలుగా ఉండటం వల్ల ఆ విషయాన్ని కాంట్రాక్టర్‌లు తమకు అనుకూలంగా మార్చుకుని కార్మికులకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు.

# నటనా కౌశలానికి నిలువెత్తు నిదర్శనం గరిమెళ్ల రామమూర్తి

## జయంతి వేడుకల్లో డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 4, ప్రభాతవార్త :** రంగస్థల నిపుణేడు, నటనాకౌశలానికి నిలువెత్తు నిదర్శనం, మారుపేరు గరిమెళ్ళ రామమూర్తి అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి, సంస్థ అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి కొనియాడారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో గురువారం రాత్రి ప్రఖ్యాత రంగస్థల నిపుణుడు గరిమెళ్ళ రామమూర్తి 88వ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు దుగ్గిరాల సోమేశ్వరరావు, బి.ఎం.రెడ్డి, యు.సుబ్బరాయశర్మ, రసరంజని కార్యవర్గ సభ్యులతో కలిసి ముందుగా గరిమెళ్ళ రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రముఖ రంగస్థల, టీవి, సినీనటుడు నిట్టల శరత్‌కుమార్‌ను ఘనంగా సత్కరించి రంగస్థల పురస్కారం ప్రదానంచేసి శుభాభినందనలు మాట్లాడారు. గరిమెళ్ల రామమూర్తి అద్భుత నటనతో అనేక అవార్డులు, రివార్డులు పొందడమే కాకుండా మొదటి, రెండవ ప్రపంచ తెలుగు సమావేశాలు, సాంస్కృతిక కార్యదర్శిగా అనేక నాటకోత్సవాలు, భారత సాంస్కృతిక ఐక్యతా సమితికి కార్యక్రమ ఎగ్జిక్యూటివ్‌గా 24 ఉత్సవాలకు, 10 సంవత్సరాలు రసరంజని నిర్వాహకుడుగా అనేక పౌరాణిక, చారిత్రక, సాంస్కృతిక, సాంఘిక నాటకాలు ప్రదర్శించడంలో బాధ్యత వహించి తెలుగు కళామతల్లికి అశేష సేవలందించారని తెలిపారు. 2005 సంవత్సరం నుండి ప్రతీయేటా రసరంజని రంగస్థల పురస్కారాలు అందిస్తోందని, ఇప్పటివరకు 19మందికి అందించినట్లు, 20వ పురస్కార గ్రహీత నిట్టల శరత్‌కుమార్ అని రమణాచారి వివరించారు. సభకుముందు మైత్రీ కళానిలయం విజయవాడ వారిచే మాడుగుల రామకృష్ణ రచన, టి.వి.పురుషోత్తం దర్శకత్వంలో రూపొందిన బంధం నాటిక ప్రదర్శన అద్భుతంగా జరిగి ఆహుతులను ఎంతగానో ఆకట్టుకొని మంచి సందేశాన్ని అందించింది.



రంగస్థల పురస్కారంతో శరత్‌కుమార్‌ను సత్కరిస్తున్న రమణాచారి, సోమేశ్వరరావు, బిఎం.రెడ్డి తదితరులు

# నంబర్ వన్ ప్లేస్‌లో 'సత్యభామ'

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటించిన 'సత్యభామ' సినిమా ఓటీటీ స్ట్రీమింగ్‌లో హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ సినిమా గత నెల 28వ తేదీ నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కు వచ్చింది. ఇండియా వైడ్ నంబర్ వన్ ప్లేస్‌లో 'సత్యభామ' ట్రెండింగ్ అవుతోంది. ఈ సినిమా అతి తక్కువ సమయంలో 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ కంప్లీట్ చేసుకుంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, ప్రకాష్‌రాజ్, నాగినీడు, హర్షవర్ధన్ తదితరులు కీలక పాత్రలో నటించారు. గత నెల 7వ తేదీన థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చింది సత్యభామ. పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ సత్యభామగా కాజల్ అగర్వాల్ నటన ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఓ హత్యకేసులో ఎమోషనల్ అయిన సత్యభామ ఆ కేసును ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ఎలా సాల్వ్ చేసింది, బాధితురాలికి ఎలా న్యాయం చేసింది అనేది ఈ సినిమాలో హార్ట్ టచింగ్‌గా, ఇంటిలిజెంట్‌గా చూపించారు. సత్యభామలో కాజల్ అగర్వాల్ యాక్షన్ సీక్వెన్సులు హైలెట్ అయ్యాయి. సత్యభామ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు.




# '35-చిన్న కథ కాదు' టీజర్ లాంచ్

రానా దగ్గుబాటి ప్రొడ్లీ ప్రెజెంట్స్ - నివేతా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్, సురేష్ ప్రొడక్షన్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ '35- చిన్న కథ కాదు' హార్ట్ వార్మింగ్ టీజర్ లాంచ్. నివేదాథామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్. '35-చిన్న కథ కాదు. సురేష్ ప్రొడక్షన్స్. ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. టీజర్‌ని విడుదల చేసి మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా కథ నడుస్తుంది. యంగ్ ఏజ్‌లోనే విశ్వదేవ్‌ని పెళ్లాడిన నివేదా థామస్‌కి స్కూల్‌కి వెళ్లే అబ్బాయి ఉంటాడు. తను చదువులో పూర్. పాస్ మార్కులు (35) సాధించడంలో విఫలవడంతో ఫ్యామిలీలో నిరాశకి దారితీసింది. నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ రియలిస్టిక్ పెర్ఫార్మెన్స్ అదరగొట్టారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ, స్కూల్‌లో వున్న 35అనేది నాకు పెద్ద పర్వతంలాంటిది. నందు ఈ కథ చెప్పినప్పుడు నాకు నేను గుర్తుకు వచ్చాను, మా అమ్మ గుర్తుకొచ్చింది. తను ఈ సినిమాలో పార్ట్ కావడం చాలా ఆనందంగా వుంది. ఆగస్ట్ 15న ఈ సినిమా రావడం చాలా ఆనందంగా వుంది. థియేటర్స్‌లో సినిమాచూసి ఎంజాయ్‌చేయండి' అన్నారు. హీరోయిన్ నివేదా థామస్ మాట్లాడుతూ, నా కెరీర్‌లో బెస్ట్ అంతా రామానాయుడు స్టూడియోస్‌లోనే జరిగింది. బ్రోచే సినిమా కూడా ఇక్కడే జరిగింది. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత నాకు మొదట పరిచయమైయింది రానా, యాన ప్రతి సినిమాకి, యాక్టర్, టెక్నిషియన్‌కి అద్భుతంగా సపోర్ట్ చేస్తారు. 35 చిన్న కథ కాదు నా కెరీర్‌లో చాలా స్పెషల్ ఫిల్మ్. ఈ టీజర్‌తో సినిమా వరల్డ్‌ని పరిచయం చేశాం. సినిమాలో పనిచేసిన అందరికీ థ్యాంక్స్. ఇలాంటి మంచి కథలు రావడం చాలా ఆనందంగా వుంది అన్నారు. యాక్టర్ విశ్వదేవ్ మాట్లాడుతూ, ముందుగా రానాకి థాంక్‌యూ. ఆయన సపోర్ట్ ఇలానే వుండాలని కోరుకుంటున్నాను. 35 మనసుని కదిలించే సినిమా. చాలాకాలం గుర్తుండిపోయే సినిమా. నివేదా థామస్ లాంటి యాక్టర్‌తో పనిచేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. సృజన్, సిద్ధార్థ్‌కి థాంక్ యూ అన్నారు. డైరెక్టర్ నందకిషోర్ ఈమాని మాట్లాడుతూ.. 35-చిన్న కథ కాదు లాంగ్ జర్నీ, రానాకి, టీంఅందరికీ థ్యాంక్ యూ ఇది పెద్ద సినిమా. మున్ముందు ఈవెంట్స్‌లో సినిమా గురించి చాలా మాట్లాడదాం. ఈ వెంట్‌కి వచ్చిన అందరికీ థాంక్ యూ అన్నారు. నిర్మాత సృజన్ యరబోలు మాట్లాడుతూ, టీజర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా వుంది. రానా, సురేష్ ప్రొడక్షన్స్ ఈ సినిమా నెక్స్ లెవెల్‌కి తీసుకెళతాయి.



# 'విశ్వంభర' డబ్బింగ్ ప్రారంభం



మెగాస్టార్ చిరంజీవి హైలీ యాంటిసిపేటెడ్ క్రేజీ సోషియో - ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' సంక్రాంతి థియేటర్లలో విడుదల కానుంది. షెడ్యూల్ ప్రకారంసినిమాకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. తాజాగా మేకర్స్ సినిమా డబ్బింగ్ పనులు మొదలు పెట్టారు. ఈ సినిమాలో అత్యున్నత స్థాయి వీఎఫ్‌ఎక్స్ ఉంటుంది. పోస్ట్ ప్రొడక్షన్ ఫార్మాలిటీస్ పూర్తి చేయడానికి తగినంత సమయం పడుతుంది. దాంతో ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఏకకాలంలో జరుగుతున్నాయి. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి, హనుమాన్‌కి గొప్ప భక్తుడిగా కనిపించనున్నారు. యాక్షన్ సీక్వెన్స్‌లు అద్భుతంగా ఉండబోతున్నాయి. బ్లాక్‌బస్టర్ ప్రొడక్షన్ హౌస్ యువి క్రియేషన్స్ నిర్మి స్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. విశ్వంభర సినిమాలో త్రిషకృష్ణన్, ఆషికారంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కునాల్‌కపూర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నా రు. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించగా, ప్రముఖ డీవోపీ చోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్. విశ్వంభర 2025 జనవరి 10న విడుదల కానుంది.

# 'ప్రొడక్షన్ నం.58' బ్లాక్ బస్టర్ పూర్తి

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి వారి కాంబినేషన్లో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రొడక్షన్ నం.58 కోసం హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్లను పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రెండు హిలేరియాన్ హిట్‌ల - ఎఫ్2, ఎఫ్3 తర్వాత ఒక ఇంట్రస్టింగ్ ప్రాజెక్ట్ కోసం మరోసారి చేతులు కలిపారు. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మ కంగా నిర్మించనున్న ఈ చిత్రం హైదరాబాద్ అత్యంత గ్రాండ్‌గా ప్రారంభమైంది. ముహూర్తం షాట్‌కు సురేష్ ప్రొడక్షన్స్ నిర్మాత సురేష్‌బాబు కెమెరా స్విచాన్ చేయగా, గీతా ఆర్ట్స్ నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టారు. దర్శకుడు వంశీ పైడిపల్లి స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందజేశారు. లెజెండరీ డైరెక్టర్ రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ న్యూ మూవీ హీరో, అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, అతని ఎక్స్‌లైంట్ వైఫ్.. ఈ మూడు పాత్రల చుట్టూ ఎక్స్‌ట్రార్డినరీ ట్రైయాంగిల్ క్రైమ్ ఎంటర్ టైనర్. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ ముగ్గురూ ఇప్పటికే రెండు బ్లాక్‌బస్టర్‌లను అందించిన నేపథ్యంలో, వారి కాంబినేషన్‌లో మరో చిత్రం కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రేక్షకులు మునుపెన్నడూ లేని అనుభూతిని అందించడానికి టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమా కోసం పని చేస్తున్నారు. ఇన్-ఫార్మ్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్. ఎఎస్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. ఎస్‌కృష్ణ, జి ఆదినారాయణ సహ రచయితలు. వి వెంకట్ యాక్షన్ డైరెక్టర్. నటీనటులు: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయి కుమార్, నరేష్, వి.టి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజు, ప్రదీప్ కాబ్రా, చిట్టి. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్‌రాజు, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్‌రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఎఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు: సహ రచయితలు: ఎస్.కృష్ణ, జి.ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి. వెంకట్, విఎఫ్ఎక్స్: నరేంద్రలోగిసా, పీఆర్వో: వంశీ - శేఖర్, మార్కెటింగ్: నాని, డిజిటల్‌మీడియా: హ్యాష్‌ట్యాగ్ మీడియా తదితరులు.



శోభితా ధూళిపాళ నయా లుక్



# మెగా సినిమాటోగ్రాఫర్‌కు బర్త్‌డే విషెస్

మెగాస్టార్ చిరంజీవి గారితో మాస్టర్ సినిమా మొదలుకుని ఇప్పటి వరకు విశ్వంభర వరకు అద్భుతమైన ఫోటోగ్రఫీని అందిస్తూ మెగాస్టార్ చిరంజీవి గారిని ఎవరూ చూపించనంత అందంగా గ్లామరస్‌గా చూపిస్తున్న మెగా డైనమిక్ డాషింగ్ సినిమాటోగ్రాఫర్ శ్రీ నాయుడుగారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. చోటా కె నాయుడు గారు ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని మన స్ఫూర్తిగా కోరుకుంటూ ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రియ శిష్యుడు ముజీర్ మాలిక్.



# 'చౌకీదార్' షూటింగ్ షురూ

యాక్టర్ పృథ్వీ అంబర్ అప్ కమింగ్ పాన్ ఇండియా మూవీ 'చౌకీదార్' షూటింగ్ ప్రారంభమైంది. బెంగళూరులోని బండే మహంకాళి ఆలయంలో ముహుర్తపు వేడుక ఘనంగా జరిగింది. నిర్మాత కల్లహళ్లి చంద్రశేఖర్ క్లాప్ కొట్టి వేడుకను ప్రారంభించగా, సాయికుమార్ కెమెరా స్విచాన్ చేశారు. చంద్రశేఖర్ బండియప్ప దర్శకత్వం వహిస్తున్న 'చౌకీదార్' చిత్రంలో 'డైలాగ్‌కింగ్'గా పేరు గాంచిన సాయికుమార్ ప్రధాన పాత్రలో నటించగా, ధన్యారామ్‌కుమార్ ఫిమేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ముహుర్తాన్ని పురస్కరించుకుని చిత్రబృందం చిత్ర విశేషాలను తెలియజేసేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. దర్శకుడు చంద్రశేఖర్ బండియప్ప మాట్లాడుతూ.. 'మల్టీ లాంగ్వేజస్‌లో విడుదలవుతున్న నా ఆరో చిత్రమిది. కల్లహళ్లి చంద్రశేఖర్ ఈ చిత్రానికి నిర్మాత. రథావర విజయం తర్వాత మరో చిత్రానికి దర్శకత్వం వహించాలని నన్ను సంప్రదించారు. పృథ్వీ లవర్‌బాయ్‌గా నటించారు. ఈసారి వేరే కథ చెప్పాలనుకున్నాను. ఆయన అంగీకరించారు. ఆయన ఆ పాత్ర కోసం ఇంటెన్స్‌గా ప్రీపేర్ అవుతున్నారు. మేడమ్, సాయికుమార్ సార్, ధర్మాసార్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. సచిన్ బస్రూర్ సంగీతాన్ని సమకూర్చారు' అన్నారు.

యాక్టర్ పృథ్వీ అంబర్ మాట్లాడుతూ, 'చౌకీదార్ సినిమా మా అమ్మ ఆశీస్సులతో ప్రారంభమైంది. కథ విన్నప్పుడు, ఈ పాత్ర కోసం నేను చాలా కష్టపడాలని నాకు తెలుసు. సిద్ధం కావడానికి సమయం అడిగాను. అక్కడి నుంచి నా జర్నీ స్టార్ట్ చేశాం. ఒక్కరోజులో టీజర్‌ని చిత్రీకరించాం. చాలా ఫన్‌గా అనిపించింది. నటులు ధర్మాసార్, సాయికుమార్ సర్‌లతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వంగా ఉంది. ఈ చిత్రంలో చాలా జీవిత అనుభవాలు వున్నాయి. యూనిక్ ఫ్యామిలీ ఎలిమెంట్స్‌ని బ్లెండ్ చేసిన ఈ చిత్రం చౌకీదార్ టైటిల్ ఎసెన్స్ క్యాప్చర్ చేస్తుంది' అన్నారు. సాయికుమార్ మాట్లాడుతూ, 'నాకు చాలా సంతోషంగా ఉంది. వచ్చే ఏడాది నటుడిగా 50 ఏళ్లు పూర్తవుతాయి. నాన్నకు, అమ్మకు కృతజ్ఞతలు. కన్నడ సినిమాల్లో నటించాలని మా అమ్మ ఎప్పుడూ చెబుతుంటారు. నా కన్నడ ప్రయాణం కూడా 30 ఏళ్లు పూర్తి చేసుకుంది. ప్రస్తుతం పదిహేను సినిమాలు జరుగుతున్నాయి. ప్రతిది సవాల్ కూడుకున్న పాత్రే' చౌకీదార్ కథ ఏమోషనల్ డ్రామా. పృథ్వీ హీరోగా వచ్చిన తుళు సినిమాలో నేను కూడా నటించాను. ఇది చాలా మంచి సబ్జెక్ట్' అన్నారు. నటి ధన్యకుమార్ మాట్లాడుతూ.. 'చౌకీదార్ నటించే అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని అన్నారు. విద్యాశేఖర్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై కల్లహళ్లి చంద్రశేఖర్ నిర్మిస్తున్న చిత్రం 'చౌకీదార్'. నాగేంద్రప్రసాద్, ప్రమోద్ మరవంటే సాహిత్యం అందించిన ఈ చిత్రానికి సచిన్ బస్రూరు సంగీతం అందిస్తున్నారు. 'చౌకీదార్' పలు భాషల్లో రూపొందుతోంది. ఇప్పటి వరకు తన లవర్‌బాయ్ పాత్రలకు పాపులరైన పృథ్వీ అంబర్ ఇప్పుడు ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలతో ప్రేక్షకులను ఆకట్టుకోనున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.



# టాలీవుడ్‌లోకి నిహారిక

కంటెంట్ క్రియేటర్‌గా సోషనల్ మీడియాలో ఫేమస్ అయిన నిహారిక ఎన్ఎం గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మించనున్న సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. ఈ రోజు ఆమె బర్త్‌డే సందర్భంగా విశేస్ అందిస్తూ టాలీవుడ్ లోకి వెల్కమ్ చెబుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. గీతా ఆర్ట్ సంస్థ. చెన్నైలో పుట్టిన నిహారిక బెంగళూరులో పెరిగింది. యూఎస్ కాలిపోర్నియాలోని చాప్‌మాన్ యూనివరిన సటీలో ఎంబీఏ చేసింది. థియేటర్ ఆర్ట్స్ మీద చిన్నప్పటి నుంచే ఆసక్తి ఉన్న నిహారిక తన పదో తరగతిలో యుట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్‌గా కెరీర్ స్టార్ట్ చేసింది. వివిధ అంశాలపై తన అభిప్రాయాలు తెలిపేలా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ సబ్ స్క్రైబర్స్‌ను ఆకట్టుకుంటుంది. క్రమంగా సోషల్ మీడియాలో ఎంటర్‌టైన్‌మెంట్, కామెడీ క్వీన్‌గా పేరు తెచ్చుకుంది. నిహారికకు సోషల్ మీడియాలో 6 మిలియన్ సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. ఇటీవల యూట్యూబ్ ఆధ్వర్యంలో జరిగిన క్రియేటర్స్ ఫర్ ఛేంజ్ కార్యక్రమంలో ఇండియా నుంచి వరుసగా రెండోసారి రిప్రజెంట్ చేసింది. కొన్ని ముఖ్యమైన సామాజికాంశాలపై అవేర్‌నెస్ తెచ్చేలా నిహారిక కంటెంట్ క్రియేట్ చేస్తోంది. తను చదువుకున్న యూఎస్ కాలిఫోర్నియా చామ్‌మాన్ యూనివర్సిటీలో నిహారిక ఎన్ఎం కెరీర్‌లో ఎదిగిన విధానంపై కేస్ స్టడీ చేస్తుండటం విశేషం. టాలీవుడ్‌లో కూడా నిహారిక ఎన్ఎంకు బ్రైట్ ఫ్యూచర్ ఉంటుందని అనుకోవచ్చు.



# 'జీబ్రా' నుంచి సత్యదేవ ఫస్ట్ లుక్

టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ, ఈశ్వర కార్తీక్ దర్శకత్వం వహిస్తున్న మల్టీ స్టారర్‌లో లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. 'జీబ్రా' అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. సత్యదేవ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ విడుదల చేశారు. పోస్టర్‌లో సత్యదేవ్‌ని సూట్‌లో స్టైలిష్ అవతార్‌లో ప్రజెంట్ చేశారు. అయితే తను ఇంటెన్స్ చూపులతో చాలా సీరియస్‌గా కనిపిస్తున్నారు. అతను భుజంపై బ్యాగ్ పట్టుకొని ఫెరోషియస్‌గా నడుస్తూ కనిపించారు. మరో చేతిలో పెన్ను ఉంది. బ్యాక్ గ్రౌండ్‌లో సత్యదేవ్, కరెన్సీ నోట్లను చూపించారు. సినిమాలో సత్యదేవ్ క్యారెక్టర్ ఎంత ఇంటెన్స్‌గా ఉండబోతుందో ఫస్ట్‌లుక్ ద్వారా తెలుస్తోంది. లక్‌ఫేవర్స్ ది బ్రేవ్ అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదిని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్. ఈ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిక్కినాటో హీరోయిన్స్ నటిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు సత్యరాజ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సత్య ఆకల, సునీల్ ముఖ్యతారాగణం. కెజిఎఫ్, సలార్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందించగా, సత్య పొన్మార్ సినిమాటోగ్రాఫర్. ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి సహ నిర్మాత, మీరాఖ్ డైలాగ్స్ రాస్తుండగా, అనిల్ క్రిష్ ఎటిటర్. తారాగణం: సత్యదేవ్, డాలీ ధనంజయ, సత్యరాజ్, ప్రియాభవాని శంకర్, జెన్నిఫర్ పిచ్చినాటో, సత్యఆకల, సునీల్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఈశ్వర్ కార్తీక్, ఎడిషనల్ స్క్రీన్ ప్లే: యువ, నిర్మాతలు: ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం, బ్యానర్లు: పద్మజ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్, సహనిర్మాత: ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి, డీవోపీ: సత్యపొన్మార్, సంగీతం: రవిబస్రూర్, ఎడిటర్: అనిల్ క్రిష్, డైలాగ్స్: మీరాఖ్, స్టంట్స్: సుబ్బు, కాస్ట్యూమ్ డిజైనర్: అశ్విని ముల్పూరి, గంగాధర్ బొమ్మరాజు, పీఆర్వో: వంశీ - శేఖర్.



# వృద్ధాప్యం రానివ్వని ఉల్లికాడలు



వంటకు రుచిని అందించే ఉల్లికాడలు ఆరోగ్యాన్నీ పరిరక్షిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు సహా పలు పోషకాలు మెండుగా ఉండే వీటివల్ల కలిగే మరిన్ని ప్రయోజనాలను తెలుసుకుందాం.

✦ రోజూ వంటల్లో ఈ కాడలను ఉపయోగించడం మంచిది. వీటిలోని విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచి, సీజన్లలో వచ్చే అనారోగ్యాలను దరికి చేరనివ్వవు. అలాగే వీటిలోని యాంటీ ఈ బాక్టీరియల్,యాంటీ వైరల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు గురికాకుండా పరిరక్షిస్తాయి. దగ్గు, జ్వరం ఉన్నప్పుడు ఈ కాడలతో చేసే సూప్ ఉపశమనాన్ని అందిస్తుంది.

✦ మెనోపాజ్ తర్వాత కాల్షియం లోపించడంతో ఎముకలు బలహీనపడతాయి. ఈ సమస్యను అధిగమించాలంటే తరచూ ఉల్లికాడలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వీటిలోని కాల్షియం, కె విటమిన్ ఎముకలను బలంగా ఉంచుతాయి. అలాగే వీటిలోని సి విటమిన్ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించి హృద్రోగాలను దరి చేరనివ్వదు.

✦ ఉల్లికాడల్లోని పీచు జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచుతుంది. దీనివల్ల మలబద్ధక సమస్య ఉండదు. అధికబరువుకు దూరంగా ఉండొచ్చు. అలాగే వీటిలోని ఎ,సి,కె విటమిన్లు, కెరోటినాయిడ్స్ కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుతాయి.

✦ వీటిలోని బయోఫ్లావనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ ప్యాంక్రియాటిక్, పేగు కాన్సర్ వంటివి దరి చేరకుండా చేస్తాయి. అధిక ఈస్ట్రోజన్‌ను తొలగించే సామర్థ్యం ఉల్లికాడల్లో ఉంటుంది. ఇవి రొమ్ము కాన్సర్‌ను నిరోధిస్తాయి.

✦ ఈ కాడల్లోని యాంటీ ఆక్సిడెంట్స్, పొటాషియం చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిలోని అమినోయాసిడ్స్ చర్మకణాల ఉత్పత్తికి దోహదపడతాయి. సాగే గుణాన్ని తేమని అందిస్తాయి. చర్మాన్ని పొడిబారకుండా ఉంచడంతో వృద్ధాప్య లక్షణాలు త్వరగా దరిచేరవు.

✦ వీటిలోని మెగ్నీషియం కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉల్లికాడల సూప్ తీసుకుంటే కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని పొందొచ్చు. అలాగే ఉల్లికాడల్లో పుష్కలంగా ఉండే సల్ఫర్ సమ్మేళనాలు మన శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతాయి. దీనివల్ల మధుమేహ సమస్యకు దూరంగా ఉండొచ్చు. ▢

# 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సు'లో చోటు..

సుమో అనగానే అతి పెద్ద దేహదారుఢ్యం ఉన్న భారీకాయులే గుర్తొస్తారు. చైనా, జపాన్ వంటి దేశాల్లో ఆదరణ ఉన్న ఈ రెజ్లింగ్ క్రీడలో ఎక్కువగా పురుషులే కనిపిస్తారు. ఇలాంటి పురుషాధిపత్యం ఉన్న విదేశీ క్రీడలో రాణించి.. గుర్తింపు సంపాదించుకుంది హేతల్ దావే. భారతదేశంలోనే తొలి, ఏకైక ప్రొఫెషనల్ మహిళా సుమో రెజ్లర్‌గా కీర్తి గడించిన ఆమె. మన దేశంలో గుర్తింపు లేని ఈ క్రీడకు తన విజయాలతో గుర్తింపు తీసుకొచ్చింది. ఆడపిల్లలు ఆటల్లో రాణించడమే అరుదు అనుకొనే ఆ రోజుల్లో..

పురుషాధిపత్యం ఉన్న సుమో రెజ్లింగ్‌లో హేతల్ ఎలా రాణించగలిగింది? ఆమె ప్రయాణం గూర్చి తెలుసుకుందాం !

మవాషీ బెల్ట్.. సుమో రెజ్లింగ్ క్రీడాకారులు నడుముకి ధరించే బెల్టు ఇది. పెరిగి పెద్దయ్యే క్రమంలో తన తండ్రి సుధీర్ దావే పలుమార్లు ఈ బెల్టు ధరించి సుమో రెజ్లింగ్ సాధన చేయడం గమనించింది హేతల్. దీంతో అప్పటివరకు జూడోలో రాణించాలనుకున్న ఆమె. తన మనసు మార్చుకొని సుమో రెజ్లింగ్ వైపు మొగ్గు చూపింది.

**నాన్నే కోచ్ !...** కామర్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన హేతల్.. తన తండ్రి అన్నయ్యను చూసి భవిష్యత్తులో క్రీడాకారిణిగానే స్థిరపడాలని నిర్ణయించుకుంది. అది కూడా సుమో రెజ్లింగ్ వంటి పురుషాధిక్యత ఉన్న క్రీడలో! చిన్న వయసు నుంచి బొద్దుగా ఉండడం కూడా హేతల్‌కు కలిసొచ్చిందని చెప్పచ్చు. అయితే ఈ క్రీడలో తన కూతురికి శిక్షణ ఇప్పించేందుకు హేతల్ తండ్రి. కోచ్ కోసం చాలా వెతికారు. కానీ సుమో రెజ్లింగ్ క్రీడకు మన దేశంలో అప్పుడు అంత ఆదరణ లేకపోవడం.. మహిళల్ని ఇలాంటి ఆటల్లో ప్రోత్సహించక పోవడం వల్ల కోచ్‌లెవరూ ఆమెకు శిక్షణ ఇచ్చేందుకు ముందుకు రాలేదు. దాంతో తన తండ్రే తనకు కోచ్‌గా మారాడంటోంది హేతల్. ముంబయిలోని చిన్న గ్రామం మాది. మా తల్లిదండ్రులిద్దరికీ ఆటలంటే చాలా ఇష్టం! కానీ కొన్ని సామాజిక కట్టుబాట్లు, కుటుంబ బాధ్యతల కారణంగా.. వాళ్లు ఆటల్లో రాణించలేక పోయారు. కానీ నాకు అన్నయ్యకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించి మమ్మల్ని ఈ దిశగా ప్రోత్సహించారు. నాన్నకు సుమో రెజ్లింగ్‌లో ప్రవేశం ఉంది. ఓవైపు ఉద్యోగం చేస్తూనే.. మరోవైపు ఈ క్రీడలో ఔత్సాహికులకు మెలకువలు నేర్పేవారు. నేనూ సుమో రెజ్లింగ్ నేర్చుకుంటానన్నప్పుడు నాన్న చాలా సంతోషించారు. అనుభవజ్ఞుడైన కోచ్ కోసం వెతికారు. ముంబయిలో ఉన్న సుమో రెజ్లింగ్ అసోసియేషన్ వెళ్లాం. కానీ అమ్మాయినన్న కారణంలో ఎవరూ నాకు శిక్షణ ఇవ్వడానికి ముందుకు రాలేదు. అప్పుడు నాన్నే ఉద్యోగం మానేసి.. ఈ క్రీడలో నాకు కోచ్‌గా మారారు. జూడో, సుమో రెజ్లింగ్‌లలో శిక్షణ ఇచ్చారు. అని చెబుతోందీ ఫీమేల్ సుమో.




**స్టేడియంలో సాధన.....** చిన్న వయసు నుంచి బొద్దుగా ఉండే హేతల్. తన తపనను మరింతగా పెంచాయంటోందామె. బొద్దుగా ఉండే వారిని మన సమాజం బలహీనులుగా భావిస్తుంది. కానీ జపాన్‌లో లావును దృఢత్వానికి చిహ్నంగా భావిస్తుంటారు. అందుకే ఇలాంటి భారీకాయుల కోసం సుమో రెజ్లింగ్ క్రీడ తెరమీదకొచ్చింది. ఇది ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకుంది. అందుకే నేనూ అధిక బరువుండే వారు బలహీనులు కాదు. బలవంతులు అని నిరూపించాలనుకున్నా. లావున్నావంటూ అందరూ నన్ను విమర్శిస్తుంటే. దీన్నే నా బలంగా మార్చుకున్నా. నిజానికి ఆ సమయంలో దోహ్యో (సుమో రెజ్లింగ్ సాధన చేసే రింగ్) వంటి కనీస సదుపాయాలేవీ లేకపోవడంతో సాధారణ క్రికెట్ మైదానంలోనే సాధన చేయాల్సి వచ్చేది. అది కూడా పురుష ప్రత్యర్థులతోనే! అంటోన్న హేతల్. సమాజం లోపాలుగా భావించేవే మన ప్రత్యేకతలు అంటూ పలువురిలోనూ స్ఫూర్తి నింపుతోంది.

**200 మ్యాచులు.. పతకాల పంట!** .తన తండ్రి శిక్షణలో సుమో రెజ్లింగ్‌లో ఓనమాలు దిద్దన హేతల్.. సొంతంగా ఈ క్రీడలో మరిన్ని మెలకువలు నేర్చుకుంది. ఈ క్రమంలో సుమో రెజ్లింగ్ వీడియోలు చూస్తూ.. వాటిలోని టెక్నిక్స్‌ని అర్థం చేసుకొని సాధన చేసేది. తన తండ్రి, అన్నయ్యల వద్ద నుంచి నైపుణ్యాలు నేర్చుకోవడంతో పాటు ఒక్కోసారి వారితోనే పోటీపడేది. ఇలా ఈ క్రీడలో ఆరితేరిన హేతల్.. 2008లో ఈస్టోనియాలో జరిగిన 'ప్రపంచ సుమో రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్'లో తొలిసారి పాల్గొని సత్తా చాటింది. ఆపై 'వరల్డ్ గేమ్స్'లోనూ ప్రతిభ కనబరిచిన ఆమె. 2015లో హాంగ్ కాంగ్‌లో నిర్వహించిన 'ఏషియన్ సుమో ఛాంపియన్‌షిప్'లో కాంస్య పతకం అందుకుంది. ఆ మరుసటి ఏడాదే బెంగళూరులో జరిగిన 'జాతీయ సుమో ఛాంపియన్‌షిప్'లో బంగారు పతకం నెగ్గిన ఆమె.. తన కెరీర్‌లో సుమారు 200లకు పైగా జాతీయ, అంతర్జాతీయ మ్యాచుల్లో దేశం తరపు పోటీపడి పతకాల పంట పండించింది. లపు అవార్డు లూందుకుంది. ఇలా సుమో రెజ్లింగ్‌లో రాణిస్తూ.. ఈ క్రీడలో మన దేశాన్ని ప్రపంచపటంలో నిలిపిన హేతల్.. తన అరుదైన ఘనతలతో 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సు'ల్లోనూ చోటు సంపాదించింది. ప్రస్తుతం 'ప్రపంచ సుమో ర్యాంకింగ్స్'లో టాప్-5లో కొనసాగుతోంది హేతల్. ▢



# నాన్న మార్గదర్శకుడిగా..



**తండ్రులు పిల్లల పెంపకంలో చురుగ్గా పాలుపంచుకోవడం వల్ల వివిధ అంశాలలో తెలివితేటలతో వ్యవహరించడం, భావోద్వేగాల నియంత్రణ, విలువలు ఒంట పట్టించుకోవడం.. మొదలైన విషయాల్లో చిన్నతనం నుంచే పిల్లలు మరింత నేర్పరులుగా తయారయ్యే అవకాశం ఉంటుంది నిపుణులు** చెబుతున్నారు. నాన్ననే మార్గదర్శకుడిగా చూస్తారు. వెంటతీసుకెళితే.. చాలామంది చిన్నతనంలో తండ్రి ఎక్కడికి వెళ్తే అక్కడికి తామూ వస్తామంటూ మారాం చేస్తుంటారు. అయితే అలాంటి సందర్భాలలో కొన్ని చోట్లకైనా పిల్లల్ని తీసుకెళ్లడం వల్ల సమాజంలో తమ తండ్రి ఎలా ప్రవర్తిస్తున్నారన్న విషయాన్ని పిల్లలు గ్రహించగలుగుతారు. దాన్నిబట్టి నలుగురిలో ఎలా మాట్లాడాలో, ఎలా ప్రవర్తించాలో వారికి కూడా ఒక అవగాహన వస్తుంది. కాబట్టి పిల్లల్ని సాధ్యమైనంత వరకు తమ వెంట తీసుకెళ్లడం మంచిది. అలాగే వీలైనప్పుడల్లా పిల్లల్ని తండ్రి సంరక్షణలో వదిలేయడం మంచిదే. ఫలితంగా వారి నుంచి కొత్త కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం దొరుకుతుంది.

**పెరిగే అవగాహన..** సాధారణంగా తండ్రితో కూతురికి అనుబంధం కాస్త ఎక్కువగానే ఉంటుంది. అయితే అమ్మాయిలు తండ్రులతో ఎక్కువ క్లోజ్‌గా ఉండడం వల్ల వారు ఎదుర్కొనే భావోద్వేగాలు, ఒత్తిళ్లు.. వంటివి దగ్గర్నుంచి గమనించే అవకాశం ఉంటుంది. దీంతో వారికి ఇలాంటి విషయాలపై అవగాహన పెరుగుతుంది. తద్వారా జీవితంలో ఎప్పుడైనా ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు సులభంగా వాటిని అధిగమించగలుగుతారని దాంతో మానసిక ఆరోగ్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదని నిపుణులు చెబుతున్నారు.

**మార్గదర్శకుడిగా....** తల్లి మాదిగానే తండ్రి పెంపకం వల్ల కూడా పిల్లలకు కష్టసుఖాలు, బరువు-బాధ్యతలు, ప్రేమానుబంధాలు.. మొదలైనవన్నీ చిన్నతనం నుంచి అలవడతాయి. ఎదుగుతున్న కొద్దీ వీటన్నింటిపై పిల్లలకు పూర్తి అవగాహన ఏర్పడే అవకాశం ఉంటుంది. చిన్నప్పట్నుంచీ ఇలాంటి ఎన్నో విషయాలను తండ్రులను చూసి నేర్చుకోవడం వల్ల క్రమంగా తండ్రులే వారికి మార్గ దర్శకులుగా మారే అవకాశం ఉంటుంది. ఫలితంగా కెరీర్‌లో, సమాజంలో మంచి గుర్తింపు సంపాదించుకో గలుగుతారు. తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చ గలుగుతారు. తద్వారా తండ్రికి తగ్గ పిల్లలుగా పేరు సంపాదించుకుంటారు. ▢

# చిటికెలో బిస్కెట్లు ..

బిస్కెట్లలో **బోలెడన్ని రకాలుంటాయి కదూ!** తమ తమ ఇష్టాలను బట్టి నచ్చేవి కొనుక్కుంటారు. అంతే తప్ప బిస్కెట్లు మన తయారు చేసుకోవడం కొంచెం తక్కువ. కానేఈ గోధుమపిండితో చేసే డైజెస్టివ్ బిస్కెట్లు చాలా సులువుగా ఇంట్లోనే చేసుకోవచ్చు. దీని కోసం స్వచ్ఛమైన గోధుమపిండి అరకిలో, పలు, పంచదార, రవ్వ, ఎండు కొబ్బరి ఒక్కోటీ కప్పు చొప్పున, సోంపు ఒకటిన్నర స్పూన్, నెయ్యి 3 టేబుల్ స్పూన్లు



తీసుకోవాలి. ఒక పాత్రలో ఈ పదార్థాలు అన్నిటినీ వేసి బాగా కలపాలి. మెత్తటి ఈ పిండితో కొంచెం మందమైన రొట్టెలు చేయాలి. దాని ఈద గ్లాసు లేదా మూతతో నొక్కి గుండ్రటి ఆకృతులు వచ్చేలా కట్ చేయాలి. వాటి మీద ఫోర్క్‌తో గుచ్చి, రంధ్రాలు చేయాలి అన్నీ పూర్తయ్యాక. కాగుతున్న నూనెలో వేయించుకుంటే సరి. కరకరలాడే బిస్కెట్లు తయారైపోతాయి. ఇవెంతో రుచీ, ఆరోగ్యం కూడా. నిచ్చతే మీరూ చేసి చూడండి. పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టంగా తింటారు. ఇవి చాయ్‌లోకి మరింత బాగుంటాయి. ▢

# శీతలి ప్రాణాయామం



**శీతలి ప్రాణాయామం చేయడం వల్ల వంట్లో వేడి తగ్గుతుంది.** దీంతోపాటు ఒత్తిడి అదుపులో ఉంటుంది. ఆందోళన, భయం వంటి మానసిక రుగ్మతలూ నయమవుతాయి. ఈ ఆసనం ఎలాంటి కష్టం లేకుండా కూర్చుని చేయొచ్చు. ముందుగా నేలపై వజ్రాసనంలో కూర్చోవాలి. కళ్లు మూసుకుని మూడుసార్లు దీర్ఘశ్వాస తీసుకోవాలి. ఇప్పుడు నెమ్మదిగా నాలుకను ఫొటోలో చూపిన విధంగా లోపలి వైపునకు మడిచి ట్యూబ్‌లా రోల్ చేయాలి. బొటన, చూపుడు వేళ్లను కలిపి జ్ఞాన ముద్రలో ఉంచాలి. నాలుకను సున్నాలా మడిచి, దాంతో గాలి లోనికి తీసుకోవాలి. ఆపై నోటిని మూసి, తీసుకున్న గాలిని ముక్కు ద్వారా బయటకి వదలాలి. ఇలా రోజుకి పదిహేను సార్లు చేయాలి. దీనివల్ల రక్తపోటు, శరీర ఉష్ణోగ్రతలు అదుపులో ఉండటంతో పాటు చర్మం హైడ్రేట్ అవుతుంది. ఈ ప్రాణాయామం వల్ల ఒత్తిడి, భయం, ఆందోళనలు తగ్గుతాయి. ఇది చేస్తూ కాఫీ, టీలకు దూరంగా ఉండాలి. సబ్జా నీళ్లు, మజ్జిగ, పుచ్చకాయ, కర్బూజా రసాలను తీసుకోవాలి. జలుబు, ఆస్తమా, దగ్గు, ఉన్నవాళ్లు ఈ ఆసనానికి దూరంగా ఉండాలి. ▢

**చెలి చిట్కా** ప్రతిగింజలను దంచి రెండు చెంచాల పొడిలో 2 గ్లాసుల చొప్పున పాలలో త్రాగితే బాలింతలకు పాలు వృద్ధి చెందును. ▢

# జుట్టు సమస్యలకు కాకర !



**కాకరతో చేసిన వంటకాలు తినాలంటే అబ్బా.. చేదు అనుకోకుండా ఉండలేం. అయితే కాకరకాయ వల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయన్న విషయం తెలిసిందే. కాకర వల్ల కేవలం ఆరోగ్యానికే కాదు..**

మన కురుల అందానికీ ఎంతో మేలు జరుగుతుంది. కాకర రసం తరచూ పట్టించడం వల్ల జుట్టు రాలే సమస్య తగ్గుముఖం పడుతుంది. అలాగే కుదుళ్ల దృఢంగా, కురులు ఒత్తుగా తయారవుతాయి. అలాగే దీనిలో ఉండే కుదుళ్ల దృఢంగా, కురులు ఒత్తుగా తయారవుతాయి. అలాగే దీనిలో ఉండే యాంటీమైక్రోబియల్ గుణాల వల్ల చుండ్రు, తలలో వచ్చే ఇతర ఇన్ఫెక్షన్లు దరి చేరకుండా ఉంటాయి. ఈ ప్రయోజనాలను పొందాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

**జుట్టు రాలే సమస్యకు...** ఈ రోజుల్లోనఎంతోమంది ఎదుర్కొనే సమస్య జుట్టు రాలిపోవడం. ఈ క్రమంలో కాకర రసాన్ని ఉపయోగిస్తే ఈ సమస్య నుంచి బయటపడచ్చు. దీనికోసం అరకప్పుకాకర రసాన్ని తీసుకొని దానిలో చెంచా కొబ్బరి నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు మొత్తానికి పట్టించాలి. మాడుకు కూడా రాసి ఐదు నుంచి పది నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత ముప్ఫై నుంచి నలభై నిమిషాల పాటు ఆరనివ్వాలి. అనంతరం గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ మిశ్రమాన్ని వారంలో రెండుసార్లు అప్లై చేసుకోవడం ద్వారా జుట్టు రాలే సమస్య అదుపులోకి వస్తుంది.

**చివర్లు చిట్లితే...** మన ఉపయోగించే హెయిర్‌కేర్ ఉత్పత్తుల్లోని రసాయనాలు, బయట కాలుష్యం ప్రభావం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం సాధారణ సమస్యగా మారిపోయింది. దీనిపై మనం తలస్నానం చేసే విధానం కూడా ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించడానికి సరిపడినంత కాకరకాయ రసాన్ని తీసుకొని కురులకు పట్టించాలి. 40 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చొప్పున చేస్తే.. మూడు వారాల్లో మంచి ఫలితం కనిపిస్తుంది.



**చుండ్రు తగ్గించడానికి ....** కురుల విషయంలో తగినంత శ్రద్ధ వహించక పోవడం, పోషకాహారం తీసుకోక పోవడం, కాలుష్యం తదితర కారణాల వల్ల చుండ్రు సమస్య ఎదురవుతుంది. దీనికోసం కొద్దిగా జీలకర్ర తీసుకొని మెత్తటి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని కాకర రసంలో కలిపి దాన్ని మాడుకు అప్లై చేసుకోవాలి. కొంతసేపు ఆరనిచ్చి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు నుంచి మూడుసార్లు చేయడం ద్వారా చుండ్రు సమస్య నుంచి విముక్తి కలుగుతుంది.

**తెల్లజుట్టు సమస్యకు...** వివిధ కారణాల వల్ల కొంతమందిలో కుదుళ్ల వద్ద మెలనిన్ ఉత్పత్తి ఆగిపోతుంది. ఫలితంగా చిన్నవయసులోనే జుట్టు తెల్లగా మారిపోతుంది. ఇలాంటి వారు తెల్ల వెంట్రుకలు కనపడకుండా చేయడానికి హెయిర్‌డైని వేసుకుంటూ ఉంటారు. వీటిలోని రసాయనాల వల్ల జుట్టు పాడయ్యే అవకాశం ఉంటుంది. ఇలా జరగకుండా ఉండాలంటే కాకరను ఉపయోగించడం మంచిది. దీనికోసం సరిపడినంత కాకర రసాన్ని తీసుకొని దాన్ని వెంట్రుకల కుదుళ్ల నుంచి చివరి దాకా పట్టించి గంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా కొన్ని రోజులపాటు చేయడం వల్ల తెల్లజుట్టు తగ్గుముఖం పడుతుంది.

**పొడిబారిన జుట్టుకు..** కాకర రసం, పెరుగు అరకప్పు చొప్పున తీసుకోవాలి. వీటికి రెండు చెంచాల నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో కొంత భాగాన్ని మాడుకు పట్టించి కాసేపు మునివేళ్లతో మృదువుగా మర్దన చేయాలి. మిగిలిన భాగాన్ని వెంట్రుకలకు మొత్తం పట్టించి ముప్ఫై నిమిషాల పాటు అరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. ▢

# క్షేత్రదర్శనం ముక్తి మార్గం

ఆధ్యాత్మికం



**జ్ఞానం ఉంటేనే ముక్తి** సాధ్యమవుతుంది. ముక్తి లభించే మార్గంలో జీవితాన్ని సాగించిన వాడే పాత్రుడు. అంటే అర్హుడు. ఈ అర్హత జ్ఞానార్జన సంబంధమైనదే. అందుకే మనం జ్ఞానులు, సాధువులను ఆశ్రయించాలి. మహిమాన్విత తీర్థాలు, క్షేత్రాలను దర్శనం చేసుకుని, ఆత్మపరమాత్మల అవగాహన పెంచుకోవాలి. ధర్మార్థ కామమోక్షాల ఆధారంగా ఈ జ్ఞానార్జన జరగాలి. కానీ తక్కినవాటిని విడిచి.. అర్థ, కామాల వెంట మాత్రమే మనిషి పరుగులు తీస్తున్నాడు. ఇలాంటి నడత మనిషిని జ్ఞానానికి దూరం చేస్తుంది. అందుకు భిన్నంగా భగవత్ సంబంధ జ్ఞానం నమలో సద్బుద్ధిని పెంచి, సన్మార్గంలో నడిపిస్తుంది. భవ బంధాల నుంచి విముక్తి కలిగిస్తుంది. మోక్షాన్ని ప్రసాదిస్తుంది. దీని కోసం ఎన్నెన్నో మార్గాలను పెద్దలు సూచించారు. అలాంటి వాటిలో ఒకటి యాత్రలకు వెళ్లడం. యాత్రలు తీర్థ పరంగా, క్షేత్ర పరంగా ఉన్నాయి. అలాంటి వాటిలో ముందుగా తలచుకోవలసినవి సప్త మోక్ష నగరాలు. ఇవి విలసిల్లింది మోక్షం సిద్ధింప చేసేందుకే. యుగయుగాలుగా ఆ లక్ష్యంతోనే మనవాళ్ల భక్తిశ్రద్ధలతో యాత్రలు చేస్తున్నారు. భారతావనిలో ముక్తి ప్రసాదించేందుకు ఉన్న సప్త నగరాల్లో పరమాత్మ అనేకానేక అవతారాలుగా ఉద్భవించి దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేసిన సందర్భాలు, సంఘటనలు.. అన్నీ మానవాళికి ముక్తి మార్గ ప్రబోధాలే. అయోధ్య, మధుర, గయ, కాశీ, కంచి, అవంతికాపురి, ద్వారక అనే ఏడింటిని మోక్ష నగరాలుగా గరుడ పురాణం పేర్కొంది.

మోక్షం కోరుకునే వారు ఈ నగరాలను సందర్శించాలని పురాణాలూ, ఇతిహాసాలూ సూచిస్తున్నాయి. దర్మబద్ధంగా జీవిస్తూ, పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ, ముక్తి కోసం ప్రయత్నించడమే ధ్యేయంగా చేసుకోవాలనననది దీని వెనుక ఉన్నపరమార్థం. ▢

# ఒకే బోర్డు ఎన్నో పనులు !






కాయగూరలు కట్ చేయాలంటే చాపింగ్ బోర్డుతో పాటు చాకు, స్లైసర్, వాటిని అమర్చుకోవ డానికి వేర్వేరు గిన్నెలు.. ఇవన్నీ అవసరమే! ఈ వస్తువులన్నీ ఒక్కొక్కటి ఒక్కో చోట అమర్చడం వల్ల కొన్నిసార్లు అవి దొరక్కపోవచ్చు. అలాకాకుండా అన్నీ ఒకే చోట అమర్చుకునే అవకాశం ఉంటే.. అదెలా సాధ్యమవుతుంది అనుకుంటున్నారా?

**మల్టీఫంక్షనల్ చాపింగ్ బోర్డుతో..** ఫొటోలో చూపినట్లుగా బాక్స్ మాదిరిగా ఉంటుందీ బోర్డు. పైన కాయగూరలు కట్ చేసుకోవడానికి వీలుగా చాపింగ్ బోర్డులా, బాక్స్ ఓపెన్ చేస్తే.. అందులో చాకులు, వివిధ రకాల స్లైసర్స్ అమర్చునేందుకు ప్రత్యేక అరలుంటాయి. ఇక ఈ బోర్డుకు మధ్య భాగంలో ఉన్న అటాచ్‌మెంట్‌ని తొలగించి..దాని స్థానంలో వివిధ రకాల స్లైసర్స్‌ని అమర్చుకొని.. ఉపయోగించుకోవచ్చు. ఇక బాక్స్ అడుగుబాగంలో జాలీ తరహా ఫోల్డబుల్ బాక్స్ ఒకటి చాపర్‌కు అనుసంధానమై ఉంటుంది. కట్ చేసిన కాయగూరల్ని ఇందులో వేసుకొని శుభ్రం చేసుకోవచ్చు. ఇలా ఒక చాపింగ్ బోర్డుతో ఎన్నో రకాల పనులు చేసుకోవచ్చు. ▢





గురువారం న్యూఢిల్లీలో టి 20 వరల్డ్ కప్‌తో ప్రధాని మోడీని కలిసిన టీమిండియా క్రికెటర్లు

# జింబాబ్వేకు టీమిండియా చెక్

## ఇంత వరకూ 8 మ్యాచ్‌ల్లో 6 గెలుపు

### ఈ సిరీస్ కోసం పట్టుదలతో శుభ్‌మన్ యంగ్ టీం





**ఢిల్లీ:** గతంలో సంచలనాలు సృష్టించిన జింబాబ్వేతో ఫైట్‌కు టీమిండియా యంగ్ టీం సిద్ధమైంది. ఇప్పటికే జింబాబ్వే చేరుకున్న శుభ్‌మన్ నాయకత్వంలోని భారత్ జట్టు ఎలైగానా ఈ సిరీస్‌ను గెలవాలనే పట్టుదలతో ఉంది. ఇందుకు అనుగుణంగా హరారే స్టేడియంలో నేషనల్ క్రికెట్ అకాడమీ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ కోచ్ నేతృత్వంలో టీమిండియా ఆటగాళ్ల ప్రాక్టీస్ సెషన్స్ మొదలుపెట్టారు. ఈ నెల 6 నుండి జింబాబ్వే-ఇండియా మధ్య టీ 20 సిరీస్ ప్రారంభం కానుంది. జింబాబ్వేలోని హరారే స్పోర్ట్స్ క్లబ్ ఈ రెండు జట్ల మధ్య జరిగే మొత్తం 5 టీ 20 ఐ మ్యాచ్‌లకు వేదిక కానుంది. గతంలో జింబాబ్వే చాలా సంచనల విజయాలు సాధించింది. పెద్ద టీమ్‌లకు సైతం గట్టిపోటీ ఇచ్చిన చరిత్ర ఉంది. భారత్, జింబాబ్వే మధ్య ఇంత వరకూ మొత్తం 8 టీ 20లు జరిగితే అందులో 6 మ్యాచ్‌లలో టీమిండియా జట్టు విజయం సాధించింది. 2 మ్యాచ్‌ల్లో జింబాబ్వే గెలిచింది. ఈ మ్యాచ్‌ల్లో కొన్ని ప్రధాన వాటిని పరిగణలోకి తీసుకుంటే 2010లో సురేశ్ రైనా కెప్టెన్సీలో టీమిండియా జింబాబ్వేలో పర్యటించింది. మొదటి టీ 20 సరీస్‌లో రెండు మ్యాచ్‌లు గెలిచి క్లీన్ స్విప్ చేసింది. ఈ టీమ్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఉన్నారు. మొదటి టీ 20లో యూసఫ్ పఠాన్ 37 పరుగులు, రెండో మ్యాచ్‌లో సురేశ్ రైనా 72 పరుగులతో రాణించారు. ఈ మ్యాచ్‌లో జింబాబ్వేపై భారత్ ఈజీగానే గెలుపొందింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను కెప్టెన్ అందుకున్నాడు. అలాగే 2015లో అజింక్య రహానే కెప్టెన్సీలో భారత్ జట్టు జింబాబ్వే పర్యటన చేసింది. 1-1తో జింబాబ్వే సిరీస్‌ను సమమ్ చేసింది. తొలి మ్యాచ్‌లో భారత్ 179 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే ముందుంచగా, ఆ జట్టు 124 పరుగులకే ఆలౌట్ అయింది. అక్షర పటేల్ 3/17తో అదరగొట్టాడు. రెండో మ్యాచ్‌లో జింబాబ్వే నిర్దేశించిన 146 పరుగుల టార్గెట్‌ను టీమిండియా ఛేదించ లేక పరాజయం చెందింది. అప్పటి ఆ జట్టులో కీలక సభ్యుడునిగా ఉన్న సికిందర్ రాజా ఈ 2024 టీ 20 సిరీస్‌లో జింబాబ్వే కెప్టెన్‌గా బరిలోకి దిగుతున్నాడు. 2016లో ఎంఎస్ ధోనీ నాయకత్వంలో భారత్ జింబాబ్వే పర్యటించింది. మూడు టీ 20ల సిరీస్‌ను 2-1 తేడాతో గెలుచుకుంది. మొదటి మ్యాచ్‌లో జింబాబ్వే నిర్దేశించిన 170 పరుగులకు భారత్ 2 పరుగుల దూరంలో నిలిచిపోయింది. రెండో టీ 20లో బరిందర్ శ్రాన్ 4/10 చెలరేగడంతో జింబాబ్వ 9 వికెట్ల నష్టానికి 99 పరుగులకే పరిమితమైంది. ఒక్క వికెట్ కోల్పోకుండా భారత్ 13.1 ఓవర్లలో టార్గెట్ అందుకుంది. మూడో టీ 20లో జింబాబ్వే గట్టి పోటీ ఇచ్చింది. భారత్ నిర్దేశించిన 139 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించింది. చివరికి 135 పరుగులకు పరిమితం కావడంతో భారత్ గెలిచింది. ఇక టీ 20 వరల్డ్ కప్-2022లో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వేపై టీమిండియా 71 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మెల్‌బోర్న్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ మొదట 5 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ 25 బంతుల్లో 61 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. జింబాబ్వే 115 పరుగులకే ఆలౌట్ అయింది. అశ్విన్ 3/22తో అద్భుతాలు నమోదు చేశాడు. ఈ నేపథ్యంలో శుభమన్ గిల్ కెప్టెన్సీలో జింబాబ్వేను ఓడించి టీ 20 సిరీస్‌ను కైవలం చేసుకోవలనే దిశగా భారత్ యంగ్ టీం పట్టుదలతో ఉంది.

## సింగిల్స్, డబుల్స్‌లో సుమిత్‌కు నిరాశే

**ఢిల్లీ:** వింబుల్డన్‌లో సింగిల్స్, డబుల్స్‌లోనూ భారత్ ఆటగాడు సుమిత్ నాగల్ నిరాశపరిచాడు. లండన్ వేదికగా జరుగుతున్న పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన భారత్ ప్లేయర్ సుమిత్ డబుల్స్‌లోనూ అదే కొనసాగించాడు. డబుల్స్ తొలి రౌండ్‌లో నాగల్-లజోవిచ్ ద్వయం 2-6, 2-4తో మార్టిన్-మునర్ జోడీ చేతిలో పరాభవం పాలైంది.

పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో రోహన్ బోపన్న, మాథ్యూ ఎడ్డెన్ జోడీ 7-5, 6-4తో హాస్, అరెండ్స్ ద్వయంపై గెలిచి ముందంజ వేసింది. ఇక ఇటీవలే ముగిసిన ఓపెన్‌లో సత్తా చాటి టైటిల్ నెగ్గిన నయా స్పెయిన్ బుల్ కార్లోస్ అల్కరజ్ గ్రాస్ కోర్టులోనూ జోరు కొనసాగిస్తున్నాడు. వింబుల్డన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కార్లోస్ పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో 7-6 (7/5), 6-2, 6-2తో ఆస్ట్రేలియాకు చెందిన అలెగ్జాండర్‌ను వరుస సెట్లలో ఓడించి మూడో రౌండ్‌కు దూసుకెళ్లాడు. తొలి రౌండ్లో కాస్త ప్రతిఘటించిన వుకిక్ ఆ తర్వాత స్పెయిన్ కుర్రాడి జోరు ముందు నిలబడ లేకపోయాడు. డేనిల్ మెద్వెదెవ్ 6-7 (3/7), 7-6 (7/4), 6-4, 7-5తో ఫ్రాన్స్‌కు చెందిన ముల్లర్‌ను చిత్తు చేశాడు.



## లంక ప్రీమియర్ లీగ్‌లో.. కొలంబోపై 7 పరుగుల తేడాతో మార్వెల్ విజయం

**ఢిల్లీ:** లంక ప్రీమియర్ లీగ్-2024లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో స్ట్రయికర్స్‌పై మార్వెల్స్ 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. లంకలో జరిగిన మ్యాచ్‌లో గాలే మార్వెల్స్, కొలొంబో స్ట్రయికర్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మార్వెల్స్ నిర్ణీత ఓవర్లలో 179 పరుగులకు ఆలౌట్ కాగా, ఛేదనలో స్ట్రయికర్స్ చివరి వరకూ పోరాడి 9 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసి ఓటమి పాలయింది. నిరోషన్ డిక్వెల్లా 18 బంతుల్లో 50 పరుగులు, 6 ఫోర్లు, 3 సిక్సర్లు, ఇసురు ఉడాన 34 బంతుల్లో 52 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్స్‌లు చేసి మెరుపు అర్ధ శతకాలతో రాణించడంతో తొలుత బ్యాటింగ్ చేసిన మార్కెవల్స్ ఓ మోస్తరు స్కోర్ చేసింది. స్ట్రయికర్స్ బౌలర్లలో షాదాబ్ ఖాన్ (4-0-21-4), బిసుర ఫెర్నాండో (4-0-22'3)తో అద్భుతంగా బౌలింగ్ చేశారు. 180 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన స్ట్రయికర్స్ ఉడాన (2/34), తిక్షణ (2/20), అరచ్చిగే (2/21) చెరరేగడంతో లక్ష్యానికి 8 పరుగుల దూరంలో 172 పరుగులతోనే నిలిచిపోయింది.

## న్యూజిలాండ్‌పై ఇంగ్లండ్ సూపర్ విక్టరీ

**ఢిల్లీ:** న్యూజిలాండ్ మహిళా క్రికెట్ జట్టుతో జరిగిన వన్డే సిరీస్‌లో ఇంగ్లండ్ టీమ్ సూపర్ విక్టరీ కొట్టింది. స్వదేశంలో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ మహిళా జట్టు 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. రాత్రి జరిగిన నామ మాత్రపు చివరివన్డేలో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా 42ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 8 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింద. అమేలియా కెర్ 57 పరుగులతో అర్ధ శతకం బాదగా, కెప్టెన్ సోఫీ డివైన్ 43 పరుగులతో రాణించింది. లారెన్ బెల్ 5 వికెట్లతో చెలరేగి న్యూజిలాండ్‌ను దెబ్బకొట్టింది. కేట్ క్రాస్ రెండు వికెట్లు పడగొట్టింది. అనంతరం 212 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్ నాట్ సీవర్ బ్రంట్ 76 పరుగులు, అమీ జోన్స్ 50 పరుగులతో అర్ధ శతకాలు చేసి విజృంభించడంతో 38.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఊదేసింది. ఆఖర్లో అలైన్ క్యాప్సీ 35 పరుగులతో నాటౌట్‌తో మెరుపు ఇన్నింగ్స్ ఆడింది.



## ఇండో పాక్ మధ్య హై ఓల్టేజ్ టోర్నీ


### ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి పిసిబి ప్లాన్

### లాహోర్, కరాచీ, రావల్పిండిలో 15 మ్యాచ్‌లు

**ఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. వచ్చే ఏడాది జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఈ రెండు జట్ల మధ్య 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇండో పాక్ మ్యాచ్‌కు జరిగే ఈ మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్‌లోని లాహోర్, కరాచీ, రావల్పిండిలో జరుగుతాయి. ఈ మేరకు ఈ ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ప్రణాళికను రూపొందించింది. ఇందులో లాహోల్‌లో 7 మ్యాచ్‌లు, కరాచీలో 3 మ్యాచ్‌లు, రావల్పిండిలో 5 మ్యాచ్‌లు నిర్వహించేందుకు ఆ ప్రణాళికలో ప్రతిపాదించింది. ఈ ఇండో పాక్ మ్యాచ్‌లకు పాకిస్థాన్‌లోని లాహోర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఓపెనింగ్‌తో పాటు, రెండు సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లు కరాచీ, రావాల్పిండిలో జరుగుతాయి. ఫైనల్ మాత్రం లాహోర్‌లో నిర్వహించనుంది. కాగా పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిథ్యమిచ్చింది. ఆ తర్వాత 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్‌లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమ్ ఇండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత నుండి ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా ఇరు దేశాల మధ్య సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా ఇండో పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్‌లలో మాత్రవమే తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. టీమ్ ఇండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించడంతో చివరకు హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్‌ను నిర్వహించారు. ఈ పరిస్థితుల్లో వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం వేదికను మార్చడం లేదా గత ఆసియా కప్ మాదిరిగానే హైబ్రిడ్ మోడల్‌ను ఏర్పాటు చేయడంపై ప్రస్తుతం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మధ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే ఛాంపియన్‌షిప్ ట్రోఫీ నిర్వహణపై పిసిబి రూపొందించిన ప్రణాళికపై బిసిసిఐ ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. పాక్ గడ్డపై టీమిండియా అడుగు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా లేదా అనేదానిపై బిసిసిఐ నిర్ణయం ఉంటుందని బోర్డు వర్గాలు చెబుతున్నాయి.

## ధరల పెంపుపై కేంద్రం జోక్యం చేసుకోదు: అధికారి

**ముంబై, జులై 4:** ఇటీవల ప్రముఖ టెలికం కంపెనీలు ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా తమ రీఛార్జ్ ధరలను పెంచిన విషయం విదితమే. పెరిగిన ఈ ధరలు జులై 3 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ధరల పెంపుపై వినియోగదారుల నుంచి వ్యతిరేకత వస్తుంది. ఇప్పటికే క్రమంలో కేంద్రం రీఛార్జ్ ధరల పెరుగుదల విషయంలో జోక్యం చేసుకోవాలని ప్రజలు పేర్కొంటున్న తరుణంలో, మొబైల్ రీఛార్జ్ ధరలను పెంచకుండా జోక్యం చేసుకోకూడదని కేంద్ర ప్రభుత్వం, టెలికం రెగ్యులేటర్ నిర్ణయించుకున్నాయని ఒక అధికారి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా టెలికం టారిఫ్‌లతో పోలిస్తే భారతదేశంలోనే తక్కువగా ఉన్నాయని అన్నారు. అయితే కంపెనీలు ధరలను పెంచడం మాత్రమే కాకుండా దానికి అనుగుణంగా అవి వినియోగదారులకు మెరుగైన నాణ్యత సేవలను అందించాలని, టెలికం రంగంలో





తగినంత పోటీ ఉందని అధికారి తెలిపారు. ఈ వారం మూడు ప్రైవేట్ టెలికం కంపెనీలు మొబైల్ టారిఫ్‌లను 11-25 శాతం పెంచడంతో మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్‌లను ప్రభావితం చేస్తుంది. నెలవారీ, త్రైమాసిక, వార్షిక ప్లాన్‌ల ధరలను పెంచడంతో గృహ ఖర్చులు చాలా వరకు ప్రభావితం అవుతాయి. ధరల పెరుగుదలతో పట్టణ ప్రాంతాల్లో కూరగాయలు, ఇతర నిత్యావసరాల ధరలు అధికంగా ఉన్నాయి. ఇప్పుడు రీఛార్జ్ ధరలు కూడా పెంచడం వల్ల ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ గృహ ఖర్చులు 2024 ఆర్థిక సంవత్సరంలో 2.7శాతం నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 2.8 శాతం పెరుగుతుంది. అదే గ్రామీణ కుటుంబాలకు గృహ ఖర్చు 4.5 శాతం నుంచి 4.7శాతానికి పెరుగుతుంది.


# 8 నెలల గరిష్టానికి నిరుద్యోగ రేటు..





**ముంబై, జులై 4:** ఉపాధి అవకాశాలు లభించక పోవడంతో భారత్‌లో నిరుద్యోగ రేటు పెరిగింది. మేలో 7 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు జూన్‌లో 9.2శాతానికి చేరింది. ఇది 8 నెలల గరిష్టం అని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ(సిఎంఐఇ)' విడుదల చేసిన వినియోగదారుల పిరమిడ్ల గృహసర్వేలో వెల్లడైంది. గతేడాది జూన్‌లో నమోదైన 8.5శాతంతో పోలిస్తే అధికంగా ఉందని వెల్లడించింది. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న వారి సంఖ్య ఆధారంగా సిఎంఐఒ ఈ రేటును అందిస్తుంటుంది. సిఎంఐఇ విడుదల చేసిన నివేదిక ప్రకారం, నిరుద్యోగుల్లో పురుషుల కంటే స్త్రీలే ఎక్కువగా ఉన్నారని పేర్కొంది. గతేడాది జూన్‌లో నిరుద్యోగంతో సతమతమవుతున్న మహిళలు 15.1శాతంగా ఉంటే ఈ యేడాది జూన్ నాటికి 18.5 శాతానికి పెరిగిందని తెలిపింది. అదే సమయంలో పురుషులు 7.7శాతం నుంచి 7.8శాతానికి చేరారని వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగరేటు అధికంగా ఉన్నట్లు గణాంకాలు తెలిపాయి. 2024 మేలో 6.3 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు జూన్ నాటికి 9.3శాతానికి పెరిగింది. గ్రామీణప్రాంతాల్లో నిరుద్యోగంలో కూరుకు పోయిన పురుషుల సంఖ్య మేలో 5.4శాతంగా ఉండగా, జూన్ నాటికి 8.2శాతానికి చేరింది. అదే కాలంలో మహిళల సంఖ్య 12.0శాతం నుంచి 17.1 శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో ఈ నిరుద్యోగం కాస్త తక్కువగానే నమోదైంది. మేలో8.6శాతంగా ఉన్న రేటు జూన్‌లో 8.9 శాతానికి పెరిగింది. కార్మిక భాగస్వామ్య రేటు స్వల్పంగా మెరుగుపడింది. 2024 మేలో 40.8 శాతం ఉండగా, జూన్ నాటికి 41.4 శాతానికి పెరిగింది. గతేడాది జూన్‌లో 39.9 శాతంగా ఉంది.

## ఎమ్‌క్యూర్ ఫార్మా ఐపిఒకు విశేష స్పందన





**ముంబై, జులై 4:** ఎమ్‌క్యూర్ ఫార్మాస్యూటికల్స్ పబ్లిక్ ఇష్యూకు భారీ స్పందన వస్తుంది. రెండవ రోజు బిడ్డింగ్‌కు నాన్-ఇన్‌స్టిట్యూషనల్, రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన వస్తోంది. రూ.1,952.03 కోట్ల పబ్లిక్ ఆఫర్ 2 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఆఫర్‌లో ఉన్న 1.37 కోట్ల షేర్లకు వ్యతిరేకంగా 2.7 కోట్ల షేర్లకు బిడ్‌లు వచ్చాయి. ఫార్మా కంపెనీ ఐపిఒలో ప్రమోటర్లు సతీష్ రామన్‌లాల్ మెహతా, సునీల్ రజనీకాంత్ మెహతా, నమితాతో సహా ప్రస్తుత వాటాదారులు రూ.1,152.03 కోట్ల విలువైన 1.14 కోట్ల షేర్ల విలువ రూ.800 కోట్ల విలువైన షేర్ల తాజా జారీ, ఆఫర్-ఫర్-సేల్ ఉన్నాయి. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు తమ కేటాయించిన కోటాలో 4.47 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్లు రిజర్వ్ చేసిన భాగాన్ని 2 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఎంక్యూర్ ఫార్మా స్యూటికల్స్ ఉద్యోగులు తమ కేటాయించిన కోటా కంటే 3.2 రెట్లు బిడ్లు వేసి, గణనీయమైన ఆసక్తిని కనబరిచారు. అయితే అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల కోసం రిజర్వ్ చేయబడిన భాగం 0.08 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది.

## టీమ్ ఇండియా కోసం ఎయిరిండియా !

**న్యూఢిల్లీ, జులై 4:** టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీమ్‌ఇండియా గురువారం ఉదయం భారత్‌కు చేరుకుంది. భీకర హరికేన్ కారణంగా వారు బార్బడోస్‌లో చిక్కుకున్న విషయంవిదితమే. దీంతో ఎయిరిండియాకు చెందిన ప్రత్యేక విమానాన్ని పంపి బిసిసిఐ వారిని స్వదేశానికి తీసుకొచ్చింది. ఇప్పుడు ఈ విమానానికి సంబంధించిన అంశం కాస్త వివాదంగా మారింది. అది ముందుగా ప్రయాణికుల కోసం కేటాయించిందని, దాన్ని రద్దు చేసి బార్బడోస్‌కు పంపారని బుధవారం వార్తలు వచ్చాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిసింది. దీన్ని విమానయాన నియంత్రణ సంస్థ డిజిసిఎ పరిగణనలోకి తీసుకుంది. దీనిపై నివేదిక ఇవ్వాలని ఎయిరిండియాను ఆదేశించింది. అమెరికాలోని 'నెవార్క్‌నుంచి ఢిల్లీ రావాల్సిన విమానాన్ని టీమ్ ఇండియా కోసం పంపారా?' అని ఆరాతీసింది. దీనిపై ఎయిరిండియాకు చెందిన ఓ అధికారి స్పందించారు. బార్బడోస్‌కు విమానం పంపడం వల్ల ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసి ముందస్తుగానే వారికి తెలియచేసినట్లువివరించారు. అయినప్పటికీ,కొంతమంది నెవార్క్‌కు రాగా, వారిని న్యూయార్క్‌కు బస్సులో తీసుకెళ్లినట్లు చెప్పారు. అక్కడి నుంచి మరో విమానంలో ఢిల్లీకి చేరేలా ఏర్పాట్లు చేశామని వివరించారు.



## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఆరంభంలోనే రికార్డు లాభాలతో ప్రారంభమైన సూచీలు గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో గురువారం స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. అయినప్పటికీ జీవనకాల గరిష్టాల వద్ద వరుసగా నాలుగో రోజూ సూచీలు లాభాల్లో ముగియడం విశేషం. ఇంట్రాడేలో 80,392.64 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్టాలను నమోదు చేసింది. చివరికి సెన్సెక్స్ 62.87 పాయింట్ల లాభంతో 80,049.67 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 15.65 పాయింట్లు పెరిగి 24,302.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.50గా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐసిఐసిఐ బ్యాంకు, టాటామోటార్స్, సన్‌ఫార్మా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టి, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 86.79 డాలర్లు, బంగారం ఔన్సు 2,365 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

## యుఎఇలోనూ యుపిఐ చెల్లింపులు!





**న్యూఢిల్లీ, జులై 4:** దేశంలో డిజిటల్ చెల్లింపులకు కీలకంగా ఉన్న యుపిఐ సేవలను యుఎఇకి విస్తరిస్తున్నట్లు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) తెలిపింది. యుఎఇలో నివసిస్తున్న భారతీయులు, ప్రయాణికులకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడుతాయని ఎన్‌పిసిఐ పేర్కొంది. ఈ సందర్భంగా ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ సిఇఒ రితేష్ శుక్లా మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాలోని డిజిటల్ కామర్స్‌లో సేవలందిస్తున్న 'నెట్‌వర్క్ ఇంటర్నేషనల్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది. కాబట్టి యూఏఈలో యూపీఐ సేవలందించే ప్రక్రియ సులువైంది. యూఏఈలోని భారతీయులు, ప్రయాణికులు, టూరిస్టులు పాయింట్-ఆఫ్-సేల్ (పిఒఎస్) టెర్మినల్స్‌లో క్యూఆర్ కోడ్ ద్వారా యుపిఐ చెల్లింపులు చేసుకోవచ్చు. 2024లో గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ దేశాలకు వెళ్లే భారతీయ పర్యాటకుల సంఖ్య 98 లక్షలుగా ఉంటుందని అంచనా. అందులో యూఏఈ ద్వారానే 52.9 లక్షల మంది రాకపోకలు జరిపే అవకాశం ఉంది. కాబట్టి వినియోగదారులకు ఈ సేవలు ప్రారంభించాం' అని తెలిపారు. ఎన్‌పిసిఐ ఇప్పటికే నేపాల్, శ్రీలంక, మారిషస్, సింగపూర్, ఫ్రాన్స్, భూటాన్‌లలో ఈ యుపిఐ సేవలను ఆమోదించింది.

# వాణిజ్యం

## మలబార్ గోల్డ్ నుంచి ఫ్లిప్‌కార్ట్‌కు చిక్కులు

**ముంబై, జులై 4:** ప్రముఖ దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ చిక్కుల్లో పడింది. ఓ పక్కన సర్వీసు గురించి కస్టమర్లు ఫిర్యాదులు చేస్తున్న తరుణంలో కేసులు కూడా ఎదుర్కొంటోంది. ఇప్పటికే విచారణ జరుగుతున్న కేసులో కీలక తీర్పు వెలువడింది. అందరికీ సురపరితమైన మలబార్ గోల్డ్ ఫ్లిప్‌కార్ట్‌కు గట్టి షాక్ ఇచ్చింది. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్‌పై మలబార్ గోల్డ్ దివాలా చర్యలను ప్రారంభించింది. ఇందులో భాగంగా బెంగళూరులోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ఈ యేడాది ఏప్రిల్‌లో నమోదైన కేసుకు సంబంధించి మే నెలలో మొదటి విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌సిఎల్‌టి బెంగళూరు బెంచ్ ప్రతివాదికి ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్‌కు నోటీసు జారీ చేసింది. 'నోటీసును సిద్ధం చేయమని రిజిస్ట్రీని ఆదేశించాం. సదరు నోటీసును ప్రతివాది కంపెనీకి, ఎండికి స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించ





మని సూచించాం. పిటిషన్‌తో పాటు ఇతర అనుబంధాల కాపీలను కలెక్ట్ చేసుకుని వారికి అందించేందుకు పిటిషనర్‌కు న్యాయవాదిని అనుమతించాం. అదే కాపీలను ఇ-మెయిల్ ద్వారా కూడా అందచేయమని తెలిపాం. వారంలోగా ఇందుకు సంబంధించిన ట్రాకింగ్ రిపోర్టులతో పాటు సర్వీస్ అఫిడవిట్‌ను రిజిస్ట్రీ వద్ద దాఖలు చేయాలని ఆదేశించాం' అని బెంచ్ తెలిపింది. ఈ విషయంలో అభ్యంతరాలు దాఖలు చేయడానికి ప్రతివాదికి 2 వారాల సమయం ఇస్తున్నట్లు బెంచ్ పేర్కొంది. కాపీని సక్రమంగా అందించిన తర్వాత ఏవైనా సమస్యలు ఉంటే రీజాయిండర్ దాఖలు చేయడానికి ఒక వారం గడువు మంజూరు చేసినట్లు చెప్పింది. కాగా మలబార్ గోల్డ్ కేసుపై అభ్యంతరాలను సమర్పించడానికి మరికొంత సమయం కావాలని ఫ్లిప్‌కార్ట్‌తరపు న్యాయవాదికోరారు. దీంతో తదుపరి విచారణ ఆగస్టు 19కి వాయిదా పడింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.